


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




కరీంనగర్ 11-08-2026 మంగళవారం సంపుటి : 14 | సంచిక :234 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 4.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal
Follow us on



# ప్రాజెక్టులు నిండాలి రైతన్నలు వర్ధిల్లాలి



**నాగార్జునసాగర్, ఆగస్టు 10 (వుదయం) :** రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, భూమి సస్యశ్యామలం కావాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 'మహా వరుణయాగం' అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సంపూర్ణమైంది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ వద్ద, పవిత్ర కృష్ణా నదీ తీరాన వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల నడుమ ఈ యాగం ముగిసింది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తమ ధర్మపత్నితో కలసి ఈ ఆధ్యాత్మిక క్రతువులో పాల్గొని, రుత్వికుల మార్గదర్శకత్వంలో పూర్ణాహుతి సమర్పించారు.

**108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, ప్రధాన వేదపండితుల పర్యవేక్షణలో ఈ యాగం సాగింది. మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమగుండాలలో వరుణదేవుని అనుగ్రహం కోసం వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**ప్రకృతి అనుగ్రహం కోసం ప్రార్థన: సీఎం రేవంత్ రెడ్డి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసిందని, అందుకే ప్రకృతి అనుగ్రహం కోసం ఈ మహా యాగం తలపెట్టామని వెల్లడించారు. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, సాంకేతిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే.. మరోవైపు వర్షం, వ్యవసాయంతో మానవ జీవితానికి ఉన్న పవిత్ర అనుబంధాన్ని ప్రతిబింబించే మన సాంప్రదాయాలను గౌరవిస్తూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

> **"కృష్ణా, గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లతో పాటు రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులన్నీ జలకళతో కళకళలాడాలి. భూగర్భ జలాలు పెరిగి, పంటలు పుష్కలంగా పండి రైతన్నల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే మా ఆకాంక్ష." — ఎ. రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి**

**హాజరైన ప్రజాప్రతినిధులు**

దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ పవిత్ర యాగంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి కె. జానారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొలంబియాలో

# భారీ భూకంపం

## రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రత



**బొగోటా:** దక్షిణ అమెరికా దేశమైన కొలంబియాలో భారీ భూకంపం సంభవించి తీవ్ర విషాదాన్ని నింపింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో చోటుచేసుకున్న ఈ ప్రకంపనల ధాటికి ఇప్పటివరకు 20 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. భూమి ఊగిపోవడంతో భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, భవనాల నుంచి బయటకు వచ్చి వీధుల్లోకి పరుగులు తీశారు. కొలంబియా దెబ్బకు పొరుగు దేశమైన ఈక్వెడార్‌లోనూ బలమైన ప్రకంపనలు నమోదు కావడంతో అక్కడ కూడా ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**భూమికి 107 కి.మీ. లోతులో భూకంప కేంద్రం**

కొలంబియా రాజధాని బొగోటాకు పశ్చిమంగా సుమారు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'శాన్ జోస్ డెల్ పాల్మార్' ప్రాంతంలో భూకంప కేంద్రం నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (USGS) స్పష్టం చేసింది. భూమి అంతర్భాగంలో దాదాపు 107 కిలోమీటర్ల లోతున ఈ భూకంపం జనించినట్లు అధికారులు తెలిపారు.

"భూకంపం ధాటికి పలు ప్రాంతాల్లో భవనాలు, నివాస గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడగా.. క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలను వేగవంతం చేశాం."
— నుబియా కార్డోబా, స్థానిక గవర్నర్

# మాస్కోపై ఉక్రెయిన్ భీకర దాడి



**మాస్కో :** రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, భూమి సస్యశ్యామలం కావాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 'మహా వరుణయాగం' అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సంపూర్ణమైంది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ వద్ద, పవిత్ర కృష్ణా నదీ తీరాన వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల నడుమ ఈ యాగం ముగిసింది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తమ ధర్మపత్నితో కలసి ఈ ఆధ్యాత్మిక క్రతువులో పాల్గొని, రుత్వికుల మార్గదర్శకత్వంలో పూర్ణాహుతి సమర్పించారు.

**108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, ప్రధాన వేదపండితుల పర్యవేక్షణలో ఈ యాగం సాగింది. మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమగుండాలలో వరుణదేవుని అనుగ్రహం కోసం వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**ప్రకృతి అనుగ్రహం కోసం ప్రార్థన: సీఎం రేవంత్ రెడ్డి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసిందని, అందుకే ప్రకృతి అనుగ్రహం కోసం ఈ మహా యాగం తలపెట్టామని వెల్లడించారు. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, సాంకేతిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే.. మరోవైపు వర్షం, వ్యవసాయంతో మానవ జీవితానికి ఉన్న పవిత్ర అనుబంధాన్ని ప్రతిబింబించే మన సాంప్రదాయాలను గౌరవిస్తూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు.




# పాలమూరు-రంగారెడ్డికి నిరాశే



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (ఎంఎంస్) :** తెలంగాణలోని ప్రతిష్ఠాత్మక పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 'జాతీయ ప్రాజెక్టు' హోదా ఇచ్చే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా స్పష్టం చేసింది. ఈ పథకానికి సంబంధించి కేంద్ర జల సంఘానికి (సీడబ్ల్యూసీ) వచ్చిన నివేదికలు, డీపీఆర్ (DPR)ను కూడా తిరిగి వెనక్కి పంపినట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్టుతో అంతర్రాష్ట్ర జల వివాద అంశాలు ముడిపడి ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

**సాంకేతిక, ఆర్థిక మదింపు అసాధ్యం**

ఏదైనా ఒక నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలంటే ముందుగా సాంకేతిక పరిశీలన, ఆ తర్వాత గంగా పునరుజ్జీవ సలహా సంఘం ఆధ్వర్యంలో సాంకేతిక, ఆర్థిక మదింపులు జరగాల్సి ఉంటుందని కేంద్రమంత్రి వివరించారు. దీనికోసం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులను లోతుగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు.

> **"పాలమూరురంగారెడ్డి పథకం కృష్ణా నదీ జలాల వినియోగంతో ముడిపడి ఉంది. ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ పరిధిలో ఈ వ్యవహారం నడుస్తుండటంతో పాటు, అంశం న్యాయస్థాన పరిధిలో ఉంది. ఈ పరిస్థితులలో ప్రాజెక్టును సాంకేతికఆర్థిక మదింపునకు స్వీకరించడం ప్రస్తుత దశలో సాధ్యం కాదు." — రాజ్‌భూషణ్ చౌదరి, కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి**

ట్రైబ్యునల్ విధివిధానాలు, న్యాయపరమైన చిక్కులు తొలగనిదే ప్రాజెక్టు సాంకేతిక అంచనాలను స్వీకరించలేమని, అందుకే డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికే వెనక్కి పంపినట్లు కేంద్రం స్పష్టం చేసింది.

# యూపీఐపై అమెరికా ఒత్తిడి ప్రచారం అబద్ధం



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (ఎంఎంస్) :** దేశంలో కమ్యూనిస్టులు పిరికివాళ్లని, వాస్తవాలను వక్రీకరిస్తూ జవాబు చెప్పే సమయానికి సభ నుంచి పారిపోతుంటారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యసభలో ట్యాక్సేషన్, ఇతర చట్టాల (సవరణ) బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా కేరళకు చెందిన సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయబోతున్నారంటూ ప్రతిపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయని మండిపడ్డారు.

**నిజాలు వినే ధైర్యం లేదు..**

అంతకుముందు మాట్లాడిన ఎంపీ బ్రిట్టాస్‌కు కేటాయించిన సమయం ముగియడంతో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఆయన ప్రసంగాన్ని నిలిపివేశారు. దీంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ బ్రిట్టాస్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఆర్థిక మంత్రి తన ప్రసంగం ప్రారంభించే సమయానికి ఆయన సభలో లేకపోవడంతో నిర్మల తీవ్రంగా స్పందించారు.

> **"అవాస్తవాలు ప్రచారం చేయడం, నిజాలను వక్రీకరించడం కమ్యూనిస్టుల నైజం. 'మాట్లాడే హక్కు ఉంది' అని డిమాండ్ చేసే వీరు.. అవతలి పక్షం ఇచ్చే సమాధానాలను వినేందుకు మాత్రం సిద్ధంగా ఉండరు. జవాబు చెప్పే సమయానికి ఇలా సభ వదిలి పారిపోతుంటారు. బ్రిట్టాస్ తీరుతో కమ్యూనిస్టుల పిరికితనం మరోసారి బయటపడింది." — నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి**

**అమెరికా ఒత్తిడి ఉందన్న బ్రిట్టాస్ ఆరోపణలు**

అంతకుముందు ఎంపీ బ్రిట్టాస్ మాట్లాడుతూ.. భారత్‌లో యూపీఐ సేవలపై ఛార్జీలు విధించాలని అమెరికా వాణిజ్య ప్రతినిధుల నుంచి కేంద్రంపై తీవ్ర ఒత్తిడి ఉందని ఆరోపించారు. గతంలో బ్రెజిల్‌పై ఒత్తిడి తెచ్చినట్లే, భారత్‌ను కూడా లొంగదీసుకుంటున్నారని విమర్శించారు. 2023 జీ20 సదస్సులో ప్రధాని మోదీ డిజిటల్ చెల్లింపులను ఉచిత ప్రజాసేవగా అభివర్ణించారని, కానీ ప్రభుత్వం తెచ్చిన తాజా బిల్లు అందుకు విరుద్ధంగా ఉందన్నారు.

**యూపీఐ సేవలు ఉచితమే.. బిల్లుకు ఆమోదం**

ప్రతిపక్షాల ఆరోపణలను ఆర్థిక మంత్రి ఖండిస్తూ.. వినియోగదారులకు యూపీఐ లావాదేవీలు ఎప్పటిలాగే పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని రాజ్యసభ వేదికగా స్పష్టం చేశారు.




# ఇంతే కదా...!




# దిల్లీలో దొంగ కాల్ సెంటర్ల గుట్టురట్టు

- మూడు నకిలీ కాల్ సెంటర్లపై దాడులు
- 21 మంది తెలుగు టెలీకాలర్ల అదుపు

**హైదరాబాద్, ఆగస్టు 10 (ఎంఎంస్) :** దేశ రాజధాని వేదికగా సాగుతున్న భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు విజయవంతంగా ఛేదించారు. దిల్లీలోని శివమార్కెట్ లక్ష్యంగా సాగుతున్న మూడు నకిలీ సైబర్ కాల్ సెంటర్లపై పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి, స్థావరాన్ని మట్టుబెట్టారు. ఈ దాడుల్లో టెలీకాలర్లుగా పనిచేస్తున్న 21 మంది తెలుగు యువతులతో పాటు ఒక బ్యాంక్ ఖాతాదారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ సైబర్ దందాను వెనకుండి నడిపిస్తున్న ప్రధాన నిర్వాహకులు లలిత్‌సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

**లోన్ల పేరిట బురిడీ..**

తెలంగాణకు చెందిన యువతులనే టెలీకాలర్లుగా నియమించుకున్న ఈ ముఠా, గత ఏడాదిన్నరగా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు విచారణలో తేలింది. తాము ప్రముఖ 'బజాజ్ ఫైనాన్స్' ప్రతినిధులమని నమ్మిస్తూ బాధితులకు ఫోన్లు చేసేవారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తామని ఆశచూపి.. ప్రాసెసింగ్ ఫీజు, వెరిఫికేషన్, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, ఇన్సూరెన్స్ పేరిట విడతలవారీగా బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసి బురిడీ కొట్టించేవారు.

**రాష్ట్రవ్యాప్తంగా 22 కేసులు**

ఈ ముఠా బాధితుల నుంచి సేకరించిన డబ్బులను వివిధ ఖాతాల్లోకి మళ్లించేదని పోలీసులు గుర్తించారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ తరహా సైబర్ మోసాలకు సంబంధించి ఈ నిందితులపై ఇప్పటివరకు 22 కేసులు నమోదైనట్లు తేలింది. ఆపరేషన్‌లో భాగంగా ఘటనా స్థలం నుంచి 23 మొబైల్ ఫోన్లు, 2 బ్యాంక్ పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

**తెలంగాణ యువతులే టెలీకాలర్లుగా..**

అదుపులోకి తీసుకున్న టెలీకాలర్లలో అధికులు జగిత్యాల జిల్లా కోరుట్ల, మహబూబ్‌నగర్‌తో పాటు హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ ప్రాంతాలకు చెందిన యువతులు ఉన్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

## దొంగ తనల పట్ల అప్రమతంగా ఉండాలి

■ "కోహీర్ ఎస్ ఐ నరేష్ "

కోహీర్ ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి )



కోహీర్ పోలీస్ స్టేషన్ పరిధిలో,దొంగతనాల నివారణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కోహీర్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. నరేష్ ప్రజలకు పలు కీలక జాగ్రత్తలు మరియు సూచనలు చేశారు. దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, పోలీసులు తెలిపిన భద్రతా నియమాలను తప్పనిసరిగా,పాటించాలని.నరేష్. కోరారు ప్రతి ఒక్కరూ పాటించవలసిన, జాగ్రత్తలు ,రాత్రి పూట బయటకు వెళ్లేముందు ఇల్లు, గేట్లు, తలుపులు మరియు కిటికీలకు బలమైన తాళాలు వేయాలి.రాత్రి వేళ ఇంటి ముందు, పెరట్లో లైట్లు వెలిగించి ఉంచాలి. చీకటి ప్రదేశాల్లో దొంగలు సులభంగా చొరబడే అవకాశం ఉంది.కాబట్టి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇవి దొంగతనాలను నిరోధించడమే కాకుండా, సంఘటనలు జరిగినప్పుడు ఆధారాలు సేకరించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. పరిసరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వాహనాలు కనిపిస్తే వెంటనే పోరుగువారికి తెలియజేయాలి.అలాగే బంగారం, నగదు మరియు ముఖ్యమైన పత్రాలను సురక్షితమైన ప్రదేశాల్లో లేదా లాకర్లలో భద్రపరుచుకోవాలి.ట్రాక్టర్లు, బైకులు మరియు వ్యవసాయ పనిముట్లకు ప్రాపర్ తాళాలు వేసి సురక్షిత ప్రదేశంలో ఉంచాలి.పశువులను ఇంటి దగ్గర లేదా షెడ్లలో మాత్రమే కట్టి ఉంచాలి; రాత్రి వేళల్లో పొలాల్లో ఒంటరిగా వదిలేయకూడదు. గ్రామంలో లేదా కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు లేదా అనుమానాస్పద చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.దొంగలు ప్రధానంగా ఇళ్ల చుట్టూ ఉన్న కాంపౌండ్ గోడలు ఎక్కడడం, బలహీనంగా ఉన్న తలుపులు లేదా కిటికీల తాళాలను పగలగొట్టడం ద్వారా లోపలికి ప్రవేశిస్తారని ఎస్ఐ తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో చీకటిగా ఉండటం, లైట్లు లేకపోవడం మరియు సిసి కెమెరాలు లేని ఒంటరి ప్రదేశాలను దొంగలు ఎక్కువగా ఎంచుకుంటారు , కాబట్టి ఆయా అంశాలపై ప్రజలు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినా లేదా అనుమానాస్పదంగా అనిపించినా వెంటనే 112 అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ పోరుబాట



వటపల్లి, ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి):

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ వట్‌పల్లి మండల కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ హెచ్చరించారు. వట్‌పల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా బైఠాయింపు నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రూ.42 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను నియంత్రించి రైతులు,కూలీలు,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసులు సీఐటీయూ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బాలమణి, స్వప్న, సరళమ్మ, కవిత, నరేందర్ గౌడ్, సంజీవులు, గోపాల్, లక్ష్మణ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలగానే మిగిలిన ఇందిరమ్మ ఇల్లు

■ బిల్లు అందలేదు.. కొత్త ఇల్లూ మంజూరు కాలేదు

అచ్చంపేట, ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి):



"వానొస్తే వలవల.. గాలి వీస్తే గలగల. సొంతంగా సెంటు భూమి లేదు. రెక్కల కష్టంతోనే కుటుంబం గడుస్తోంది" అంటూ నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం బి.కె. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బుడిగమల్ల కలమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం తమకు అందని ద్రాక్షగా మారిందని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ అందుకు సంబంధించిన బిల్లు తమకు అందలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం తిరిగి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నా.. తమ కుటుంబానికి మాత్రం కొత్త ఇల్లు మంజూరు కాలేదని వాపోయారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న గూడు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వర్షం పడితే ఇంట్లోకి నీరు చేరుతోంది. గాలి వీస్తే ఇల్లు ఎప్పుడు కూలుతుందోనని భయంతో రోజులు గడుపుతున్నామన్నారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత తమకు లేదని, ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇంటి సాయంపైనే ఆశలు పెట్టుకున్నామని కలమ్మ, ఆమె భర్త తెలిపారు.

**అధికారులు స్పందించాలి**

తమ కుటుంబ పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉంటే వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలమ్మ విజ్ఞప్తి చేశారు. "మాకు గూడు లేదు.. సొంత భూమి లేదు.. కూలి చేసుకుంటేనే పూట గడుస్తుంది. ప్రభుత్వం మా పరిస్థితిని చూసి ఆదుకోవాలి" అంటూ దంపతులు వేడుకుంటున్నారు.

## గుండెలు పగిలేలా రోదించిన బంధుజనం

■ శోకసముద్రంలో కడసారి వీడ్కోలు!

అయిజ ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి):



అమ్మకడుపు చీటి..కంటిపాపలా పెంచుకున్న తల్లి... నలుగురికి ప్రాణాలు కాపాడాల్సిన చేతులు అర్ధాంతరంగా ఆవేశమై పోయాయి! ఉన్నత లక్ష్యంతో వైద్య విద్య నభ్యసిస్తున్న యువ మెడికో ప్రియాంక అకాల మరణంతో అయిజ పట్టణం శోకసముద్రంలో మునిగిపోయింది. పోస్టుమార్టం అనంతరం పార్థివదేహం స్వస్థలానికి చేరుకోగానే, అంతవరకు ఆశగా ఎదురుచూసిన కుటుంబసభ్యులు ఒక్కసారిగా కన్నీటి చెలమలయ్యారు. గుండె కోతగా మారిన ఆర్తనాదాలు తమ ఇల వేల్పుగా భావించిన కుమార్తె పౌతికకాయాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రోదించిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి గుండెలను పిండేసింది. "నలుగురికి ప్రాణం పోస్తావనుకుంటే.. మమ్మల్ని ఇలా ఒంటరి చేసి వెళ్లావా తల్లి" అంటూ వారు చేసిన ఆర్తనాదాలు ఆకాశాన్నంటుతాయి. బాల్య స్నేహితులు, తోటి వైద్య విద్యార్థులు ప్రియాంకను కడసారి చూసేందుకు కన్నీరుమున్నీరయ్యారు. జనసంద్రమైన పురవీధులు అయిజ చరిత్రలోనే ఎరుగని రీతిలో ప్రియాంక అంతిమయాత్ర సాగింది. ఊరంతా ఒక్కటై, కడసారి చూపు కోసం వీధుల్లోకి తరలిరావడంతో పట్టణమంతా జనసంద్రంగా మారింది. ఇంటింటి పై కప్పులు, వీధుల మూలల నుంచి ప్రజలు శోకసంద్రంలో పాలుపంచుకున్నారు. ఊపిరి బిగబట్టి సాగిన ఈ అంతిమయాత్రలో ప్రతి అడుగునా నిశ్శబ్దం, విషాదం తాండవించింది. ప్రముఖుల నివాళులు - కుటుంబానికి పరామర్శ ప్రియాంక అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సహా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీలకతీతంగా, భావి భారత వైద్యురాలిని ఇలా అర్థాంతరంగా కోల్పోవడం సమాజానికి, ప్రాంతానికి పూడ్చలేని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌కు వరుస షాక్‌లు..బీఆర్ఎస్‌లోకి కీలక నేతల చేరిక

వట్ పల్లి , ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి):

రేగోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. మక్త వెంకటాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కేశబోయిన రమేష్‌తో పాటు సీనియర్ నాయకులు కురుమ సంగయ్య, కొయ్యల మల్లయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నూతనంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందునే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా, విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో, రుణమాఫీ అమలులో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ చేరికలతో మక్త వెంకటాపూర్‌లో బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.




కార్యక్రమంలో మాజీ చైర్మన్ వీరారెడ్డి, రేగోడ్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ భూం రెడ్డి, మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు, మండల సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భీమన అమావాస్యకు భక్తజన ప్రవాహం!

■ పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో 12న మహా పూజలు
■ ఉత్తరాది మఠం పీఠాధిపతుల ప్రత్యేక పూజలు.. రామాయణ ప్రవచనం
■ మూడు పూటలా అన్నప్రసాదం.. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

ధరూర్ ఆగస్టు 10
(వుదయం బ్యూరో)

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భీమన అమావాస్య వేడుకలకు సిద్ధమవుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 18వ శతాబ్దం నాటి పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 12న బుధవారం భీమన (అత్తి) అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. తెల్లవారుజామునే ప్రత్యేక పూజలుఅమావాస్య సందర్భంగా బ్రహ్మ ముహూర్తంలోనే స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించనున్నారు. ఉడిపి పాలిమార్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాధీశ తీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు ఉదయం 6 గంటలకు కృష్ణానది దండోదక స్నానం, సంస్థాన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు తులసి పూజ, అర్చనలు, అనంతరం 10.30 గంటల నుంచి రామాయణ ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక చింతనను కలిగించేలా



ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోమాలు, ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనే అవకాశం కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొనదలచిన భక్తులు 94408 07109, 9959251123, 9449934567, 9440770020 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. భక్తులకు మూడు పూటలా అన్నప్రసాదం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామి వారిని దర్శించుకునే ప్రతి భక్తునికి పెద్ద చింతరే వుల ఆంజనేయస్వామి అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా అన్నప్రసాదం అందించ నున్నారు. అదనంగా అల్పాహారం, తాగునీటి వసతిని కూడా కల్పించను న్నారు. తరలి రానున్న భక్తులుపురాతన చరిత్ర, విశిష్ట ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన పెద్ద చింత రేవుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరుగనున్న భీమన అమావాస్య ప్రత్యేక పూజలకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు కోరారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## లీడ్‌క్యాప్‌కు పునర్వైభవం తీసుకురావాలి!

■ టి.జి.ఎల్.ఐ.పి.సి. (LIDCAP)ను పునరుద్ధరించి.. రూ.12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి
■ డా. ఆరేపల్లి రాజేందర్‌ను తెలంగాణ లీడ్‌క్యాప్ చైర్మన్‌గా నియమించాలి
■ చర్మకారులు, లెదర్ ఆర్టిజన్లు, మాదిగ నిరుద్యోగ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించాలి
■ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు డా. పిల్లోడి లక్ష్మయ్య వినతి

హైదరాబాద్, ఆగస్టు 10
(వుదయం బ్యూరో)

తెలంగాణలో చర్మకారులు, లెదర్ ఆర్టిజన్లు, శిక్షణ పొందిన మాస్టర్ ఆర్టిజన్లు, మాదిగ మరియు మాదిగ ఉపకులాల నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టి.జి.ఎల్.ఐ.పి.సి./లీడ్‌క్యాప్)ను పునరుద్ధరించాలని, సంస్థకు సమర్థవంతమైన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు భారీ బడ్జెట్‌ను కేటాయించాలని ఆల్ ఎన్జీవో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. పిల్లోడి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆయన వినతిని సమర్పించారు. లీడ్‌క్యాప్‌ను పునరుద్ధరించి, సంస్థ కార్యకలాపాలకు వేగం పెంచేందుకు అవసరమైన డైరెక్టర్ల నియామకంతో పాటు రూ.12 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. తెలంగాణలో లెదర్ పరిశ్రమకు విస్తృత అవకాశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ రంగ సంస్థకు అవసరమైన ప్రోత్సాహం, పెట్టుబడులు, మౌలిక వసతులు అందకపోవడంతో చర్మకారులు, ఆర్టిజన్లు, ఈ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

**ఎనిమిదేళ్లుగా లెదర్ పరిశ్రమ కోసం ఉద్యమం**

డా. ఆరేపల్లి రాజేందర్ సుమారు 36 సంవత్సరాల పాటు ఎన్‌టీపీసీలో సీనియర్ అధికారిగా పనిచేసి, 2018లో స్వచ్ఛంద పదవీ విరమణ పొందారని తెలిపారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. లీడ్‌క్యాప్ లెదర్ ఇండస్ట్రీస్‌ను తిరిగి ప్రారంభించాలనే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టడంతో పాటు, పలువురు మంత్రులకు వినతిపత్రాలు సమర్పించారని, లెదర్ కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మాస్టర్ ఆర్టిజన్లతో సమావేశాలు నిర్వహించారని వివరించారు.

**రెండు మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలి**

తెలంగాణలో కనీసం రెండు మెగా లెదర్ పార్కులను వెంటనే ప్రారంభించాలని డా. ఆరేపల్లి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రిని పలుమార్లు కలిసి వినతులు సమర్పించారని పేర్కొన్నారు.



**2024 నవంబర్ 2న కీలక సమీక్ష సమావేశం**

లెదర్ పరిశ్రమ పునరుద్ధరణ అంశంపై 2024 నవంబర్ 2న డా. ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అప్పటి ప్రభుత్వ విప్, ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారని, ఇండస్ట్రియల్ డైరెక్టర్ మన్సూర్ అధ్యక్షతన సమావేశం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన మాస్టర్ ఆర్టిజన్లు, లెదర్ ఆర్టిజన్లు, మాదిగ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

**సామాజిక న్యాయం కోసం అవకాశం కల్పించాలి**

లెదర్ పరిశ్రమ, చర్మకారుల సమస్యలు, ఆర్టిజన్ల అవసరాలు, మాదిగ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డా. ఆరేపల్లి రాజేందర్‌కు పూర్తి అవగాహన ఉందని డా. పిల్లోడి లక్ష్మయ్య పేర్కొన్నారు. "ఎనిమిదేళ్లుగా లీడ్‌క్యాప్ పునరుద్ధరణ కోసం నిరంతరం పోరాడుతున్న డా. ఆరేపల్లి రాజేందర్‌ను తెలంగాణ లీడ్‌క్యాప్ చైర్మన్‌గా నియమిస్తే సామాజిక న్యాయం జరుగుతుంది. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పనిచేసే సమర్థవంతమైన వ్యక్తికి అవకాశం కల్పించినట్లవుతుంది" అని ఆయన అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధితో పాటు రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ఈ వర్గాలను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లీడ్‌క్యాప్‌కు పూర్తి స్థాయి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి, డైరెక్టర్లను నియమించి, సంస్థకు అవసరమైన నిధులను విడుదల చేసి, లెదర్ పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**"ఉపాధి కల్పించే లెదర్ పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలవాలి"**

లెదర్ రంగంలో శిక్షణ పొందిన మాస్టర్ ఆర్టిజన్లు, యువతకు శాశ్వత ఉపాధి కల్పించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డా. పిల్లోడి లక్ష్మయ్య కోరారు. రాష్ట్రంలోని లెదర్ పరిశ్రమకు కొత్త పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వ విధానం ఉండాలని సూచించారు.లీడ్‌క్యాప్‌ను కేవలం ఒక ప్రభుత్వ సంస్థగా కాకుండా చర్మకారులు, ఆర్టిజన్లు, నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంబనకు ప్రధాన వేదికగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

## చిన్ననాటి స్నేహం...కష్టకాలంలో ఆర్థిక భరోసా

నారాయణపేట ఆగస్టు10
(వుదయం ప్రతినిధి)

చిన్ననాటి స్నేహం.. ఒకే తరగతి గదిలో చదువుకున్న అనుబంధం.. కాలం గడిచినా చెదరని ఆత్మీయత.. ఆపద సమయంలో ఆ స్నేహబంధం మరోసారి వెలుగుచూసింది. తమతో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పూర్వ విద్యార్థులంతా ఒక్కటై మానవత్వాన్ని చాటుకున్నారు. నారాయణపేట జిల్లాలోని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన జీడి ప్రకాష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ప్రకాష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు సోమవారం జాజాపూర్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా ప్రకాష్‌తో తమకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు.. కష్టాల్లోనూ తోడుగా నిలవడమేనని పూర్వ విద్యార్థులు తమ చర్య ద్వారా చాటిచెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.

## కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

■ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. దేశ్యానాయక్

అచ్చంపేట, ఆగస్టు 10
(వుదయం ప్రతినిధి):

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు మేలు చేస్తోందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. దేశ్యానాయక్ ఆరోపించారు.దేశవ్యాప్త "జైల్ బరో" పిలుపులో భాగంగా సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సభ నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నడివీధుల గుండా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.



పోలీసులు ప్రజా పోరాటాలు చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 29 పాత చట్టాలను పునరుద్ధరించాలని, కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల విధానం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర చట్టం, రుణ విమోచన, పంట బీమా కల్పించాలని కోరారు. VBG రామ్ జి చట్టాన్ని ఉపసంహరించి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి. రాములు, రైతు సంఘం ఉపాధ్యక్షులు సైదులు, శ్రావణ్ కుమార్, ఆశా వర్కర్లు పద్మ, లక్ష్మి, గ్రామ పంచాయతీ వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, సిపిఎం నాయకులు ఎండి. బాబర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ పదవిపై

■ ఆశావాహుల్లో ఉత్కంఠ

తెలకపల్లి ఆగస్టు 10
( వుదయం ప్రతినిధి)




తెలకపల్లి మండలంలో సింగిల్ విండో చైర్మన్ పదవిని ఆశిస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. సింగిల్ విండోకు చైర్మన్ ను, వైస్ చైర్మన్ డైరెక్టర్ లను నామినేటెడ్ పద్ధతిలో ఎంపిక చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. తెలకపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ముఖ్య నేతలు సింగిల్ విండో చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి కసరత్తును మొదలు పెట్టినట్టు తెలుస్తుంది. తెలకపల్లిలో మండల పరిధిలో మొత్తం 13 సింగిల్ విండో డైరెక్టర్ల స్థానాలు గలవు. అయితే గతంలో ఎన్నికల ప్రక్రియ ఉండడంతో సత్తా గల అభ్యర్థులు డైరెక్టర్లుగా గెలుపొందిన తరువాత ఆ డైరెక్టర్ల నుండి ఒకరిని చైర్మన్ గాను మరొకరిని వైస్ చైర్మన్ గాను ఎన్నుకునే విధానం ఉండేది. అయితే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో సింగిల్ విండో డైరెక్టర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎంపిక చేయడానికి సిద్ధం కావడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. సింగిల్ విండో చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు మద్దతు కూడగట్టుకుని అధినాయకత్వం వద్ద తమ అభ్యర్థిత్వాన్ని తెలియజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియని అనిచ్చిత పరిస్థితి నెలకొంది. దీంతో నామినేటెడ్ పద్ధతి పై సింగల్ విండో చైర్మన్ పదవిని ఆశించే వారి సంఖ్య పెరిగింది. సింగిల్ విండో చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు ఇక అధిష్టానం వద్ద తమ యొక్క అనుకూలతలను, సమర్థతను, అర్హతలను, నిబద్ధతను తెలియజేయడానికి సంసిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇక అధినాయకత్వం ఎవరిని చైర్మన్, వైస్చైర్మన్ గా ఎంపిక చేస్తుందో వేచి చూడాలి.

## మెడికల్ విద్యార్థి ప్రియాంక మృతికి ప్రగాఢ సానుభూతి

■ గట్టు మాజీ సర్పంచ్, అండ్ జిల్లా రెడ్‌క్రాస్ ట్రెజరర్ ధనలక్ష్మి

ఐజ, ఆగస్టు 10 (వుదయం కరస్పాండెంట్):




అయిజ మండలం ఏక్లాస్‌పురం గ్రామానికి చెందిన మెడికో ప్రియాంక రాజమండ్రిలో జరిగిన ఘటనలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని గట్టు మాజీ సర్పంచ్, జిల్లా రెడ్‌క్రాస్ ట్రెజరర్ ధనలక్ష్మి అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని చిన్న వయసులోనే దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రియాంక మృతితో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిం దని పేర్కొంటూ.. కుటుంబ సభ్యులు, బంధువులకు ధనలక్ష్మి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చదువులో రాణిస్తూ వైద్యు రాలిగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న యువతి అకాల మరణం అత్యంత బాధాకరమన్నారు.బాధ్యులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపేక్షించొద్దు ప్రియాంక మృతికి దారితీసిన ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేకుండా చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోవాలని ధనలక్ష్మి డిమాండ్ చేశారు. న్యాయం ఆలస్యం కాకుండా కేసును ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారించి, నిందితులకు చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలి ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ధనలక్ష్మి విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.యువతుల భద్రతకు భరోసా కల్పించేలా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు వేగంగా పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని, తీవ్ర విషాదంలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ధనలక్ష్మి ప్రార్థించారు.

## బాల్యవివాహాల నిర్మూలనలో మత పెద్దల పాత్ర కీలకం

■ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట టౌన్, ఆగస్టు10
(వుదయం ప్రతినిధి):



బాల్య వివాహాల నిర్మూల నలో మతపెద్దల పాత్ర కీలకమని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బాల్య వివాహాల నిరోధక చట్టం-2006ను సమర్థవం తంగా అమలు చేయడంతో పాటు, బాల్య వివాహాల నివారణలో మత పెద్దల పాత్రపై అవగాహన కల్పిం చేందుకు పూజారులు, ఖాజీలు, పాస్టర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సదస్సు ఈ నెల12 న ఉదయం 10.00 గంటలకుస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సింగారం ఎక్స్ రోడ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు, అలాగే బాల్య వివాహాలను అరిక ట్టడంలో మత పెద్దలు పోషించాల్సిన బాధ్యతలు, వారి పాత్రపై ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఈ మత పెద్దలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇంటిపై జాతీయ పతాకం ఆవిష్కరించాలి

■ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్

నారాయణపేట టౌన్, ఆగస్టు10
(వుదయం ప్రతినిధి):



ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన సందర్భంగా సోమవారం నారాయణ పేట లో తన ఇంటిపై కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆ పిలుపుకు కొనసాగింపుగా 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఆగస్టు 9 నుండి 17 ఆగస్టు వరకు దేశవ్యాప్తంగా ప్రతి ఊరిలో ప్రతి ఇంటి పై భారత జాతీయ జెండాను ఎగురవేసి జాతీ య స్ఫూర్తిని పెంపొందించా లని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 10వ తేదీ నుండి 15 ఆగస్టు వరకు ప్రతి ఒక్కరూ ఈ పూర్వ జెండా ప్రతి ఇంటి పై జెండా ఎగరాలని కోరారు. ఇదే స్ఫూర్తితో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు ప్రతి పల్లెలో ప్రతి ఇంటి పైన జెండాను ఎగుర వేయవలసిందిగా భారతీయులం దరినీ కోరారు.ఈ పిలుపును అమలు చేసి దేశద్రోహుల ఆట కట్టివేయాలని ప్రతి ఒక్కరి లో జాతీయ జెండాపై భక్తిని పెంచాలని దేశభక్తిని రగి లించాలని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వా ములు కావాలని రాజకీ యాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ స్వాతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు జాతీయ జెండాలు ఎగుర వేసి మరొకసారి దేశభక్తి చాటుకోవాలని పిలుపునిచ్చారు.



# గ్రేటర్ హైదరాబాద్



## గిన్నిస్ రికార్డ్ సాధించిన జాంగిర్



**వెల్దండ, ఆగస్టు 10 (వు దయం)**

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఎండి జాంగిర్ తైక్వాండో క్రీడారంగంలో ప్రతిభ చాటి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన తైక్వాండో ప్రదర్శనలో ఆయన పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు.ఎండి జాంగిర్ బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్‌గా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రదర్శనలో పాల్గొన్నారు. తైక్వాండో క్రీడారంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి తెలిపారు.ఎంజేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, సుమన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన తైక్వాండో కార్యక్రమంలో ఈ రికార్డు సాధించినట్లు గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి పేర్కొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ఎండి జాంగిర్‌ను ఎండి ఖలీల్ మాస్టర్, కుమార్ మాస్టర్ అభినందించారు. వెల్దండకు చెందిన జాంగిర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## మరకత లింగేశ్వరుడి సేవలో ఎమ్మెల్యే

- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన ప్రభుత్వ విప్
- పుణ్య దంపతులను ఘనంగా ఆహ్వానించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ యాదవ్

**శంకర్‌పల్లి ఆగస్టు 10 (వుదయం)**



శంకర్‌పల్లి మండల కేంద్రంలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన ప్రతిష్టాత్మక మరకత లింగేశ్వరుని ఆలయంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుణ్య దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ అధికారులు, అర్చకులు, చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్‌యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు.పురాతన చరిత్ర కలిగిన మరకత లింగేశ్వరుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపి ఆలయ విశిష్టతను, చారిత్రక ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కుటుంబ సభ్యుల సమేతంగా పురాతన మరకత లింగేశ్వరుని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ఎంతో ఆధ్యాత్మిక ఆనందం కలిగిందన్నారు. మరకత లింగేశ్వరుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజల కుటుంబాల్లో సుఖశాంతులు, ఐకమత్యం, ఆనందం నెలకొనాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మరింత మంచి జరగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. పురాతన ఆలయాలను పరిరక్షిస్తూ వాటి విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఎమ్మెల్యే దంపతులను ఆలయానికి ఆహ్వానించిన చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ మరకత లింగేశ్వరుని దర్శనానికి వచ్చిన బీర్ల ఐలయ్య పుణ్య దంపతులకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. పురాతన మరకత లింగేశ్వరుని ఆలయం ఎంతో విశిష్టత కలిగినదని, ఈ ఆలయానికి మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బీర్ల ఐలయ్య పుణ్య దంపతులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, స్థానికులు ఎమ్మెల్యే దంపతులతో మర్యాదపూర్వకంగా మాట్లాడారు.చందిప్ప గ్రామంలోని మరకత లింగేశ్వరుని ఆలయానికి ఉన్న ప్రాచీన చరిత్రను, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ చాకలి నర్సింలు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, క్యాషియర్ ప్రశాంత్ గౌడ్, చందిప్ప బీసీ సంఘం అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుణ్య దంపతుల మరకత లింగేశ్వరుని దర్శనంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## కస్తూర్బా బడికి దాతల విరాళం



- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత

**చేవెళ్ల,ఆగస్టు10(వుదయం )**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాతలు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ స్వంత డబ్బులతో పాఠశాలలో వంటగది, భవనం ముందు భాగంలో పెయింటింగ్, బోధనా గదిలో గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం కోసం10 ట్యూబ్‌లైట్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, 2 టేబుల్ ఫ్యాన్లు అందజేశారు.తదనంతరం విద్యార్థులు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి దంపతులకు విద్యార్థులు పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి చాక్లెట్లు అందజేశారు.విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు.పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ఖర్చు చేసి వసతులు కల్పించిన గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ లను ఆమె అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో దాతల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరింత మంది దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వడ్ల ఆనంద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం



**నివాళులర్పించిన చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి**

**తొగుట, ఆగస్టు 10, వుదయం:**

తుక్కాపూర్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరమని పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి అన్నారు.2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తుక్కాపూర్ గ్రామం నుండి ఏకగ్రీవంగా లింగాల నర్సవ్వ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. గత రాత్రి అనారోగ్యంతో ఆమె మరణించడం తీవ్రంగా కలచివేసిందన్నారు. సోమవారం తుక్కాపూర్‌లోని స్వగృహంలో లింగాల నర్సవ్వ పార్థివ దేహానికి చైర్మన్ నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లింగాల నర్సవ్వ కుటుంబానికి పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ డైరెక్టర్‌గా తమ పాలకవర్గంలో అందరితో కలుపుగోలుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, సీఈఓ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెక్టార్ కమిటీల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**అక్టోబర్ 9న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేద్దాం - బీఎస్పీ**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 10 (వుదయం బ్యూరో):**



బహుజన్ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, పార్లమెంట్ ఇన్‌చార్జ్ సి.కళ్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు తన గ్రామంలో వెంటనే సెక్టార్ కమిటీలను మరియు బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. తూడుకుర్తి గ్రామ నూతన సెక్టార్ అధ్యక్షులుగా దేవరపాగ రాముడు, ప్రధాన కార్యదర్శిగా నాగపూరి రాజశేఖర్‌ను నియమించారు. గ్రామస్థాయి నుంచే పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేస్తేనే బీఎస్పీని ప్రజల్లో మరింత బలంగా నిలబెట్టవచ్చని పేర్కొన్నారు.అదేవిధంగా అక్టోబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుజన్ సమాజ్ పార్టీ భారీ బహిరంగ సభను చారిత్రాత్మక సభగా నిలుపుదామని పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి, ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

ఈ సమావేశంలో కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆంజనేయులు, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోనాసి భాస్కర్, కార్యదర్శి కాకునూర్ మధు, కోశాధికారి నాగరాజ్, నాయకులు జై భీం శంకర్, హర్ష ముదిరాజ్, జన్ను ఆంజనేయులు, దేవరపాగ రాముడు, వాడాల మొగులాల్, వంగూరి అశోక్, నాగపూరి రాజశేఖర్, బివిఫ్ నాయకులు వెంకటేష్, రమేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విశ్వవిద్యాలయ సమస్యలు పరిష్కరించాలి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ.చిన్నయ్య**

**కల్వకుర్తి, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి):**



మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల అశాస్త్రీయ టైం టేబుల్ ను మార్చి, విద్యాలయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ. చిన్నయ్య డిమాండ్ చేశారు.సోమవారం కల్వకుర్తి మండల అధ్యక్షులు నరసింహతో కలిసి పట్టణంలోని పరిసర ప్రాంతాల గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉన్న టైం టేబుల్ ను శాస్త్రీయంగా మార్చాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, నైట్ డ్యూటీల నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చి కేర్ టేకర్లను నియమించాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలన్నారు. జూనియర్ లెక్చరర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు, అవసరమైన మెటీరియల్ కిట్ అందించాలని, డీఏ బకాయిలు చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నందున సొంత భవనాలు నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించి ప్రశాంత వాతావరణంలో నాణ్యమైన విద్య బోధించేలా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నెహ్రూ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు జంగయ్య, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు




**నిజాంపేట్, ఆగష్టు 10,(వుదయం ప్రతినిధి ),**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఎంసి నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్ వాకలపూడి, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివారెడ్డి, ధనరాజ్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిచే కేక్ కట్ చేయించి, పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, భవిష్యత్ లో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, బొబ్బా శ్రీనివాస్, ప్రదీప్, చంద్ర వెంకటేశ్వర రావు, సందీప్ గౌడ్. రామకృష్ణారెడ్డి, రామ నర్సయ్య, వేముల శ్రీనివాస్, సంఘం నర్సింగ్ రావు, రాజు, అనిల్, జయరాజు, అహ్మద్ భాయ్, మోహన్ కట్టా, రవి, భాష, మహిళా నాయకులు లలిత రెడ్డి, అంజలి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సత్యనారాయణ రెడ్డి

**యాలాల ఆగస్టు 10 వుదయం ప్రతినిధి**




తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సత్యనారాయణ రెడ్డి నియామకమయ్యారు. యాలాల మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి తాండూర్ మార్కెట్ కమిటీ స్థానం లభించింది. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో సత్యనారాయణ రెడ్డికి తాండూరు మార్కెట్ కమిటీలో చోటు దక్కింది. ఈ సందర్భంగా తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా తనకు స్థానం లభించడం సంతోషకరమని తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే మన రెడ్డి కృషితోనే మార్కెట్ కమిటీలో పదవి దక్కిందని తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి, యాలాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమానాస్పద మహిళ మృతదేహం ఆచూకీ లభ్యం

**భూంపల్లికి చెందిన అధికం విజయగా నిర్ధారణ**

**దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు**

**దుబ్బాక, ఆగస్టు 10, వుదయం:**



దుబ్బాక మండలం లచ్చపేట శివారులో ఆదివారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా పోలీసులు మహిళ మృతదేహం ఆచూకీని గుర్తించారు. మృతురాలు సిద్దిపేట జిల్లా అక్బర్‌పేటభూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి అధికం విజయ(45) గా కనుగొన్నారు. శనివారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లిన విజయ రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు భూంపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఆదివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో లభ్యమైన మహిళ మృతదేహాన్ని పోలీసులు బాధిత కుటుంబానికి చూపించారు. కుటుంబ సభ్యులు గుర్తించడంతో మృతదేహం విజయదే అని నిర్ధారణ అయింది. విజయను ఎవరు చంపారు, ఎందుకోసం చంపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి !

**కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై జైల్‌భరో..**

**పెద్దపల్లిలో రాస్తారోకోతో హోరెత్తిన నిరసన**

**పెద్దపల్లి, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి)**




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లిలో జైల్‌భరో కార్యక్రమం ఉధృతంగా సాగింది. పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో కొద్దిసేపు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసు మార్పులు చేస్తూ గతంలో యంత్రాలతో పనులు చేయించుకునే వెసులుబాటు కల్పించడం వల్ల గ్రామీణ పేదలకు అండగా ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి దాని ప్రయోజనాలను తగ్గించడం సరికాదన్నారు.ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారా?విద్యుత్ సంస్కరణల పేరుతో రైతులు, గృహజ్యోతి వినియోగదారులు, ఇతర పేద ప్రజలకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను రద్దు చేసే విధంగా 2025 విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో మార్పుల పేరుతో సామాన్యులపై అదనపు భారం మోపే ప్రయత్నాలను తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలపై భారం మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి మరింత పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు జి.జ్యోతి, సీపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, ఎం.డి.ఖాజా, జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మి, లచ్చయ్య, నాయకులు రాజమల్లు, భారతి, శ్రీనివాస్, నాగయ్య, దొడ్ల రాజబాబు, నరేష్, రమేష్, రామస్వామి, అంబాల లక్ష్మణ్ తదితరులతో పాటు ఐఎఫ్‌టీయూ నాయకులు అశోక్, రాజేశం, తిరుపతి, లింగమూర్తి, బాలకృష్ణ, సృజన్ తదితర కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE IX. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :HYDERABAD**
**OS No.2292 OF 2026**

*Between:*
1)Sri. Gunevani Srinivas Yadav S/o Late Gunevani Venkaiah Yadav, aged about 48 years, Occ: Business, R/o.H.No. 13-1- 1236/ 265, Guffa Nagar, Hyderabad.
2)Sri. Gunevani Kumar Yadav S/o Late Gunevani Venkaiah Yadav, aged about 47 years, occ: Private employee, R/o H.No.13-1-1236/265, Guffa Nagar, Hyderabad.
3)Sri. Gunevani Mahesh Yadav S/o Late Gunevani Venkaiah Yadav, aged about 36 years, occ: Private employee, R/o H.No.13-1-1236/265, Guffa Nagar, Hyderabad.
...PLAINTIFFS
AND
1)The Mandal Revenue Officer/ Tahsildar Asif Nagar Mandal, Hyderabad.
2)All Concerned.
....DEFENDANTS

TO,
ALL THE CONCERNED
Take Notice that the Petitioners herein have filed the above OS for Declaration of legal heir of Deceased Gunevani Venkaiah Yadav and Smt. Jangamma expired, against the MRO and all the concerned. That the above case is posted on: **02.09.2026** for your appearance before the Hon'ble court. If any person or persons have any objection for Declaring legal heir of petitioners, then they may appear in person or through their counsel on the above referred date at 10:30 A.M, before the Hon'ble IX Junior Civil Judge, At Hyderabad, and put forth their objection if any, failing which order will be passed in their absence.

*[BY ORDER OF THE COURT]*
sd/-
M/s. C.SHIV LAL & ASSOCIATES
ADVOCATE
X OFFICE # 14-11-96, MANGALHAT, HYDERABAD-06
Cell No.9848076367.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE RANGA REDDY DIST; AT; L.B. NAGAR.**
**M.V.O.P. No. 160 of 2026**

*Between:*
**Lakkapaka Mallavva and others, ...Petitioners**
**AND**
Mylaram Sathish Goud and others. **...Respondents**

**NOTICE TO: Respondent No.2**
2. Janagama Balakistaiah, S/o. Janagama Venkataiah, Aged about 46 years, Occ: Owner of the crime vehicle, R/o. H. No.2-40, Thukkuguda, Maheshwaram Ranga Reddy Dist
Please take notice that the above-mentioned O.P. has been filed by the petitioner under the provisions of the Motor Vehicles Act seeking compensation against you and other respondents. The said matter is posted to 14.08.2026 for your appearance before this Hon'ble court, you are hereby directed to appear before the Hon'ble court on 14.08.2026 at 10:30 a.m., either in person or through a duly instructed Advocate. Take further notice that, if you fail to appear on the said date and time, the matter shall be proceeded ex parte against you, in accordance with law.

*[BY ORDER OF THE COURT]*
*sd/-*
*P. THIRUPATHI, Advocate*
*H. No. 11-3/64, Plot. No. 62, Elmot Colony, RTC Colony, R.L Nagar, Rampally, Keesara, Medchal-Malkajgiri District–501301,*
*Thirumal2207@gmail.com*
*Mob: 9701413287*

**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD**
**O.S.No. 275 of 2026**

*Between:*
**BHUPATHI HEMALATHA & 2 others ... Plaintiffs**
**AND**
The MRO, Ameerpet and others **... Defendants**

**To**
**ALL CONCERN**
Please take notice that the Plaintiffs have filed the above suit To Declare the Plaintiffs as the Legal Heirs of late Bhupathi Murali Krishna, who died on 06-04-2022 and successors to the suit schedule property mentioned below. The Hon'ble court has directed to order service of summons to Defendant No.2 Hence if any person has any objections, may appear before this Hon'ble Court on **09-09-2026** at 10.30 am either in person or through an Advocate, otherwise the defendant will be set Ex-party and matter will be decided in favour of the Plaintiffs.

**SCHEDULE OF PROPERTY**
All that the House Property Bearing Municipal No. 8-3-191/222 (120/B) (PTIN No. 1100812440), Consisting of Ground & First Floors, admeasuring 327.70 Square Yards or equivalent to 273.96 Square Meters situated at Vengalrao Nagar, Hyderabad, Telangana State., and bounded by:-
NORTH : House No.119/B.
SOUTH : House No.87/B.
EAST : House No.112/B.
WEST : Road.


*[BY THE ORDER OF THE HON'BLE COURT]*
*sd/-*
*ROHITH KUMAR SATTU*
*ADVOCATE*
*B-27, VIGNANPURI COLONY, VIDYANAGAR, HYD-44,*
*Ph.No.9492550099*



> దేశానికి యువతే పెద్ద బలం
>
> హింసకు, విద్వేషాలకు పాల్పడకుండా దేశంలో ప్రేమాభిమానాలతో మార్పు తీసుకొస్తాం. భారత యువతే దేశానికి అతి పెద్ద బలం. మన యువత సామర్థ్యానికి ప్రపంచంలోనే సాటి లేదు. మన దేశంలో 40 కోట్ల మంది యువజనులున్నారు. దేశానికున్న అతి పెద్ద బలం వాళ్లే. అమెరికా, చైనా, రష్యాలను గురించి చాలామంది గొప్పగా చెబుతుంటారు. నిజానికి భారత యువతకు సాటి లేనేలేదు. ఈరోజు దేశంలో విద్యార్హతను తెలియజేసే సర్టిఫికెట్లకు అర్థమే లేకుండా పోయింది. ఎందుకంటే అవి ఉద్యోగాలు పొందడానికి ఉపయోగపడటం లేదు. పాలక వ్యవస్థ యువతను చక్రవ్యూహంలో బంధించింది..యువతను ఇన్‌స్టాగ్రామ్ రీల్లు, వాట్సప్ సందేశాల వ్యసనానికి బందీలను చేస్తున్నారు
>
> - రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

## వే'మన'పద్యం

తామసించి చేయఁదగ దెట్టికార్యంబు
వేగిరింప నదియు విషమెయగునుపచ్చి
కాయదెచ్చి బడవేయ ఫలమౌన ?
విశ్వదాభిరామ! వినురవేమ!




## సంపాదకీయం

# అడవే వారి ఆస్తి

ప్రతి పర్వతం, ప్రతి అడవి, ప్రతి నది, ప్రతి భూమిని పటాలుగా కుదించి నేలను పైళ్ల నంబర్లుగా మార్చేశారు. ఇప్పుడు మన కలల్ని ఎవరి ఒడిలో దాచిపెట్టాలి?/ మనం చెట్లనుంచి నిలబడటం నేర్చుకున్నాము, నదుల నుంచి ప్రవహించడం నేర్చుకున్నాము, భూమితో పెనవేసుకుపోయి మనుషులుగా బతకటమేలాగో నేర్చుకున్నాము. మన భూమి ఇకపై మనది కానప్పుడు ఏమైపోవాలి?"అని ఆవేదనతో ప్రశ్నిస్తాడు ఆదివాసి కవి మనోజ్ ముర్ము (తెలుగు: విద్యాసాగర్). ఎంత వాస్తవిక చిత్రణ. గుండెల్లోంచి వచ్చిన భావ పరంపర అది. వాళ్లగురించి ఎవరం రాస్తున్నాము, ఎవరం వాళ్ల జీవితాలను చూస్తున్నాం! ఈ భూమిపైన, మట్టితో, చెట్టు పుట్టతో, కొండకోనతో, పక్షి పురుగుతో, సమస్త ప్రకృతితో మమేకమై, ప్రకృతిలో భాగంగా బతుకుతున్న మానవ సమూహమే ఆదివాసీలు. ఈ నేల మూలవాసులు. ఇప్పటికీ వాళ్లఅడుగులు అడవిలోనే, పచ్చని ప్రకృతిలోనే, ఫలాలనిచ్చి, పసరులనిచ్చి, ప్రాణాలను నిలబెడుతున్న, కాపాడుతున్న వన సంజీవనిలోనే!వాళ్లు, బతుకునిచ్చిన మట్టిని, చెట్టు పుట్టను, పారే నీటిని ఆరాధిస్తారు, అనుసరిస్తారు. ప్రకృతితో వారికున్న సంబంధంలోంచే సంస్కృతి జనించింది. సంప్రదాయమూ కొనసాగింది. అందులో మనకున్న ముప్పదికోట్ల మంది దేవతలుండరు. మూఢవిశ్వాసాలు నిండిన ఆచారాలుండవు. భ్రమాత్మక ప్రపంచాలుండవు. మతాలుండవు. మనుషుల మధ్య అసమానతలు సృష్టించిన కులాలుండవు.వివక్షతలుండవు. సమస్త నాగరికత సృష్టించిన భయాలు, సంకెలలు, హింస, ఉన్మాదాలు, స్వార్థము, పగ, ద్వేషాలు, బారికేడ్లు, కంచెలు, వంచనలు ఏమీలేని స్వచ్ఛ సమూహ జీవనగానం వాళ్లది. వాళ్లది పురాతన చరిత్ర, ప్రకృతిని అనుసరించిన సంస్కృతి. లయతప్పని పయనం వాళ్లది. వాగు పరుగువంటి నడకతో, పక్షి పలుకువంటి సంభాషణలతో, ఆటలతో కోయిల పాటల స్వరాలతో, అమ్ముల పొది వేట, కొమ్ము బూర కోరస్ పాటలతో ప్రత్యేక మానవ సమూహం వాళ్లది. ఆ సమూహాలకిప్పుడు ప్రమాదం ఏర్పడుతున్నది. కాపాడుకోవాల్సి అవసరం మనపై ఉన్నది. వాళ్ల హక్కులు హరించబడుతున్నాయి. అడవితో వారికి ఉన్న సంబంధాన్ని విరగగొడుతున్న విద్రోహాలు జరుగుతున్న వేళ మనమిప్పుడు ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ విధమైన సమూహాలందరి కోసం ఐక్యరాజ్యసమితి ఆగస్టు తొమ్మిదిని ఆదివాసీ దినోత్సవంగా ప్రపంచ వ్యాపితంగానే జరుపుతున్నది. వారి భాష, సంస్కృతి పరిరక్షణ, హక్కుల రక్షణ మొదలయిన వాటిని ఈ సందర్భంగా చర్చించి చర్యలు తీసుకోవాలని భావించారు. అంటే దాని అర్థం, రక్షణ కోల్పోతున్నదని. ఆదివాసీ తెగల భాషలు కూడా అంతరించిపోతున్నాయి. గిడుగు రామ్మూర్తి పంతులుగారు ఆనాడే ఆదివాసీల భాషల ప్రాధాన్యతను గుర్తించి సవర భాషకు వ్యాకరణాన్ని సమకూర్చారు. భాష అంతరించడమంటే సంస్కృతి మొత్తం కనుమరుగైపోవడమే.ఇప్పుడు ఆదివాసుల అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడుతోంది. ముఖ్యంగా అటవీ, కొండకోనల ప్రాంతం నుంచీ వారిని తరిమేసే ప్రయత్నం మొదలయింది. మన రాజ్యాంగంలోనే వారి జీవనానికి హక్కు చేయబడిన వాటిని తొలగించే చర్యలను నేటి ప్రభుత్వాలు చేస్తున్నాయి. జల్, జంగల్, జమీన్ అనే నినాదాన్ని వారికి కాకుండా చేస్తున్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగంచేసే ప్రభుత్వం, ఖనిజ సంపదను, లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని వారికి ధారాదత్తం చేస్తున్నది. నిరసనలను, ప్రతిఘటనను అణచివేస్తున్నది. అందుకే కగార్‌ను తీసుకువచ్చింది. అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ హక్కులను హరిస్తున్నది. 1/70 చట్టాన్ని, పీసా చట్టాన్ని నిర్వీర్యం చేసే పనికి పూనుకుంటున్నది. నూతన ఫారెస్ట్ పాలసీని తెచ్చి వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నది. ఇప్పటివరకు అడవిపై ఆధారపడి బతుకుతున్న ఆదివాసీలు అడవిని కానీ, పర్యావరణాన్ని కానీ పాడుచేయలేదు. ఇప్పుడు కార్పొరేట్ శక్తులు తమ లాభాల కోసం అడవిని విధ్వంస మొనరిస్తున్నారు. కొండలను, గుట్టలను తవ్విపారేస్తూ ఆదివాసీలకు ఆవాసమే లేకుండా వెడలగొడు తున్నారు. ఈ దోపిడీకి అడ్డుగా ఉన్న తెగల మధ్యన చిచ్చుపెడుతున్నారు.రెండేండ్ల నుంచి రగులుతున్న మణిపూర్‌లో తెగల మధ్య విద్వేషాన్ని ఎగదోసారు. హత్యకాండకు పూనుకున్నారు. ఇదొకవైపు సాగుతూ, రెండవవైపు, వారి సహజ సంస్కృతిని జీవన ఆచారాలను దెబ్బతీసేందుకు వ్యూహాన్ని రచిస్తున్నారు. ఆదివాసులను వనవాసులని పిలిచి, మూలవాసుల చరిత్రను కుదిస్తున్నారు. హిందూ, క్రిస్టియన్, ఇతర మతాలతో సంబంధం లేని, గుడి, విగ్రహారాధన, మంత్ర తంత్రాలు లేనివారికి మతాలను అంటగంటే దౌర్జన్యమూ సాగుతోంది. వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సింది పోయి, వారి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారు. వాళ్లను కాపాడుకోవాలి. ప్రకృతిని కాపాడుకోవాలి. "ఒక ఆదివాసీ పాడినప్పుడు/ఆశ్చర్యంగా ఒక నది పాడుతుంది / చెట్లు పాడతాయి సూర్యుడు, చంద్రుడు పాడతారు / మేఘాలు, వర్షం పాడతాయి, చివరికి ప్రతి అణువూ పాడుతుంది. అవును మాది కేవలం పిల్లల్ని నిద్రబుచ్చు భాష కాదు. ఈ ప్రపంచాన్ని నిద్రలేపే భాష" అని ఆదివాసీ కవయిత్రి జమునా బిని మాటల్లా నిద్రలేపాలని కోరుకుందాం.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఒకే ఆధార్ రెండు పేర్లు.. రెండు జీతాలు!

వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా లక్షల్లో జీతాలు అందుకుంటున్న కొందరు
పోలీసు, విద్య, వైద్య, రెవెన్యూ సహా కీలక శాఖల్లో డూప్లికేట్ ఉద్యోగులు!
40 అనుమానాస్పద కేసుల్లో 80 మందిని గుర్తించిన ఆర్థిక శాఖ
విచారణకు సీఎస్ ఆదేశం
అక్రమార్కులపై క్రిమినల్ కేసులు,సహకరించిన అధికారులపైనా చర్యలు
వారంలో నివేదిక ఇవ్వాలన్న సీఎస్
'డూప్లికేట్' ఉద్యోగుల వ్యవహారంపై ప్రభుత్వ వర్గాల్లో కలకలం
ఉద్యోగుల మోసమా, ఉన్నతాధికారుల ప్రమేయమా?.. సాంకేతిక తప్పిదమా?
**ఈ వ్యవహారంపై సందేహాలెన్నో..!**




రెవెన్యూ శాఖలో ఉన్నతస్థాయి ఉద్యోగి.. నెలనెలా రూ.లక్షకుపైనే జీతం తీసుకుంటున్నారు. పోలీసుశాఖలో మరో ఉద్యోగి.. నెలకు రూ.లక్షన్నరకుపైనే వేతనం అందుకుంటున్నారు.. ఇద్దరి పేర్లు, వివరాలు వేర్వేరు. కానీ ఈ ఇద్దరు ఉద్యోగుల ఆధార్ నంబరు ఒక్కటే. అలా ఒకరిద్దరు కాదు.. 40 ఆధార్ నంబర్లపై ఇద్దరు చొప్పున 80 మంది ఉద్యోగుల వివరాలను ఆర్థిక శాఖ గుర్తించింది. వారంతా రెగ్యులర్ ఉద్యోగులేనని.. ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల పాటు ఒక్కొక్కరు రూ.లక్షన్నర నుంచి రూ.5 లక్షల వరకు వేతనాల కింద పొందారని తేల్చింది. ఈ వ్యవహారంపై అంతర్గత విచారణలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు వివిధ ప్రభుత్వ శాఖలకు శుక్రవారం సర్క్యులర్ జారీ చేశారు. అయితే ఉద్యోగులే మోసానికి పాల్పడ్డారా? ఆర్థిక శాఖలోని కొందరి ప్రమేయం ఏమైనా ఉందా? లేక ఆధార్ వద్దగానీ, రాష్ట్ర వ్యవస్థల్లోగానీ ఏదైనా సాంకేతిక తప్పిదం కారణమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ తప్పిదమే అయితే ప్రభుత్వం అంతర్గతంగా సరిదిద్ది ఉండేదని, అక్రమాలు జరిగి ఉండవచ్చన్న అంచనాలు ఉండటంతోనే ప్రభుత్వ సీఎస్ సర్క్యులర్ జారీ చేసి ఉంటారని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకట్రెండు రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని చెబుతున్నాయి.

**వేర్వేరు శాఖల్లో.. వేర్వేరు వ్యక్తులుగా..**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన 'సమీకృత ఆర్థిక నిర్వహణ, సమాచార వ్యవస్థ (ఐఎఫ్ఎంఐఎస్)'లో వివరాలపై ఇటీవల పరిశీలన చేపట్టింది. అందులో రెగ్యులర్, గ్రాంట్ ఇన్ ఎయిడ్, తాత్కాలిక సిబ్బంది ఆధార్ వివరాలను పరిశీలించే క్రమంలో.. ఒకే ఆధార్ నంబర్‌పై వేర్వేరు పేర్లతో, వేర్వేరు శాఖల్లో ఉద్యోగులు ఉన్న అంశం బయటపడింది. అంతేకాదు.. ఒకే ఆధార్ మీద ఒకచోట పురుషుడిగా, మరోచోట మహిళగా.. ఇంకొన్ని కేసుల్లో ఒకే ఆధార్ మీద రెండు వేర్వేరు మతాల పేర్లతో ఉద్యోగులు జీతాలు అందుకుంటున్నట్టు వెల్లడైంది. వారంతా రెగ్యులర్ ఉద్యోగులే, 010 పద్దు కింద జీతాలు తీసుకుంటున్నవారే కావడం గమనార్హం.

**పోలీసు, రెవెన్యూ సహ కీలక శాఖల్లో..**

ఒకే ఆధార్‌తో రెండు శాఖల్లో, రెండు ఐడీలతో వేతనాలు పొందుతున్న ఉద్యోగులు పోలీసు, రెవెన్యూ, విద్యా, పంచాయతీరాజ్, ప్రజారోగ్య శాఖల్లో ఎక్కువగా ఉన్నట్టు ఆర్థిక శాఖ అధికారులు గుర్తించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల పాటు వారు పొందిన వేతనాల వివరాలతో నివేదిక రూపొందించారు.

ప్రజారోగ్య విభాగంలో డి.ప్రమీలా రాణి, కె.ప్రమీల పేర్లతో రెండు ఐడీలు (1821449, 1822239) ఉన్నాయి. ఆధార్ నంబరు 723715534957. డి.ప్రమీలారాణి పేరుతో

వైద్యారోగ్య శాఖకు చెందిన మరో కేసులో సి.స్వర్ణలత, సి.వి.కవిత పేర్లతో రూ.2.85 లక్షలు, రూ.4.20 లక్షల చొప్పున వేతనం తీసుకున్నారు.

నీటిపారుదల శాఖలో పి.ఝాన్సీలక్ష్మి, పాటిబండ్ల ఝాన్సీలక్ష్మి (ఐడీలు 1903608, 1909489). ఆధార్ నంబరు 853247545006. ఒకరు రూ.1,59,942, మరొకరు రూ.2,05,171 అందుకున్నారు.

పేరుతో రెండు ఉద్యోగ ఐడీలు 1719243, 1755475 ఉన్నాయి. ఒకదానిపై రూ.3,19,968, మరోదానిపై రూ.2,72,553 వేతనాల చెల్లింపు జరిగింది. ఎస్.బి. లావణ్య దబ్బుల, రమాదేవి (ఐడీలు 1700077, 1701377).. రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ విభాగం, ఆధార్ 554978610731. లావణ్య పేరిట రూ.4,42,656, రమాదేవి పేరిట రూ.2,52,298 వేతనాలు అందుకున్నారు. తన్నీరు అన్నపూర్ణ రెవెన్యూ ఉద్యోగి (ఐడీ 19064,89) జీతం రూ.2,09,904.. డీజీపీ కార్యాలయంలో ఉద్యోగి అన్నపూర్ణ (ఐడీ 1903605) వేతనం రూ.1,58,564 అందుకున్నారు. ఇద్దరి ఆధార్ 382462551036 ఒకటే. పంచాయతీరాజ్ శాఖలో (ఆధార్ 929634128906) సంతోష్ కుమార్ నీలకంఠ, బీరవెల్లి సతీశ్‌రెడ్డి (ఐడీలు 2901472, 2901705) ఒక ఐడీపై రూ.1,21,119, మరో ఐడీపై రూ.1,12,119 జీతాలు తీసుకున్నారు. ఇదే శాఖలో చిలుకూరి సుదర్శన్, పలస ముత్యాలు (ఆధార్ 478506553361.. ఐడీలు 1950292, 2903728)పై రూ.2,44,803, రూ.1,19,610 రెండు వేతనాలు అందుకున్నారు.డీజీపీ కార్యాలయం పరిధిలోనూ.. డీజీపీ కార్యాలయంలో ఆధార్ 244629133255 మీద శ్యామ్ సుందర్, వై.సత్యనారాయణరెడ్డి పేర్లతో (ఐడీలు 2006104, 2006593) రూ.2,90,400, రూ.3,87,785 చొప్పున జీతాలు పొందారు. దుంపలపల్లి స్వామి, గిరిపల్లి స్వామి (ఆధార్ 403997463442.. ఐడీలు 1836057, 1836053) రూ.2,47,449, రూ.2,11,460 వేతనం తీసుకున్నారు. అయితే ఇక్కడ ఈ హోదా, హెచ్ఓడీగా ఒకరే ఉన్నట్లు తేలింది. ఇదే కార్యాలయంలో ఒకే ఆధార్‌తో కె.గురునాథం, కె.దుర్గాప్రసాద్ పేర్లతో రెండు జీతాలు దినట్టు గుర్తించారు. డీజీపీ కార్యాలయంలోనే పొనుగోటి సైదులు, మహ్మద్ మజీద్ (ఐడీలు 1958128, 1958127).. ఆధార్ 710777333490. సైదులు పేరిట రూ.2,37,501, మజీద్ పేరిట రూ.2,34,744 వేతనాల చెల్లింపు జరిగింది. జి.మోహన్‌నాయక్, గుగులోతు సరోజ (ఐడీలు 1252753, 2110372) ఇద్దరికీ (ఆధార్ 891860158825) ఒక ఐడీ మీద రూ.1,28043, మరో ఐడీ మీద రూ.2,412157 జీతం అందింది. ఇక తీగల మహేశ్, రొంటాల సృజన్‌కుమార్ (ఆధార్ 593334789413.. ఐడీలు 1549916, 1549913).. ఒక ఐడీపై రూ.1,32,947, మరో ఐడీ మీద రూ.2,03,604 వేతనాలుగా అందుకున్నారు.అత్యవసర విచారణకు సీఎస్ సంజయ్‌జాజు ఆదేశం

ఒకే ఆధార్‌పై వేర్వేరు ఉద్యోగులు, రెండు వేతనాల వ్యవహారాన్ని సీఎస్ సంజయ్‌జాజు తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు అత్యవసరంగా శాఖాపరమైన విచారణలు చేపట్టాలంటూ సర్క్యులర్ జారీ చేశారు. ఉద్యోగులు వాస్తవాలను దాచిపెట్టి.. ఒకటి కంటే ఎక్కువ జీతాలు తీసుకున్నట్లు గుర్తిస్తే.. తెలంగాణ సివిల్ సర్వీస్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా జీతం పొందిన ఉద్యోగి నుంచి ఆ సొమ్మును రికవరీ చేయాలని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో మోసం, ఫోర్జరీ, అధికారిక రికార్డుల తారుమారు, విశ్వాస ఘాతుకం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి నేరాలు వర్తించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మోసపూరితంగా రెండు వేతనాల చెల్లింపులకు ఎవరైనా అధికారులు సహకరించినట్టు తేలినా, తెలిసీ నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



ఎం.రవీందర్
7901503777

# సిరా ఎండిపోతుంది... ప్రశ్న మిగిలిపోతుంది..!

సిరా చల్లడం క్షణంలో జరిగిపోయే పని. ముఖం నల్లబడుతుంది. బట్టలకు మరక పడుతుంది. కొద్దిసేపు కలకలం. ఆ తర్వాత ఆ మరకను కడిగేయవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ఒకరి ముఖంపై పడిన సిరా వెనుక ఉన్న ప్రశ్నను మాత్రం అంత సులభంగా కడిగేయలేం.జార్ఖండ్‌లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరాపై జరిగిన సిరా దాడి అలాంటి ఘటన. ఇది కేవలం ఒక విద్యార్థి నాయకురాలిని అవమానించిన చర్య కాదు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, నియామకాల్లో నిష్పక్షపాతత్వం, మహిళా నాయకత్వం, శాంతియుత నిరసన హక్కు, ఇవన్నింటినీ ఒకేసారి మన ముందుకు తెచ్చిన ఘటన. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ), జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) సీజీఎల్ పరీక్షల్లో భారీ స్థాయిలో అవకతవకలు, పేపర్ లీకేలు జరిగాయంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. జూలై 25న రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో జేపీఎస్సీ - జేఎస్ఎస్సీ సంస్కరణల మంచ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉద్యమంలో జేపీఎస్సీ పునర్వ్యవస్థీకరణ, జేఎస్ఎస్సీ సీజీఎల్ పరీక్షలను రద్దు చేసి కొత్త షెడ్యూల్ ప్రకటించడం, ఇకపై ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా పరీక్షలు నిర్వహించకపోవడం, నియామకాల్లో పారదర్శకత వంటి డిమాండ్లు ముందుకు వచ్చాయి. ఇవి దేశద్రోహ డిమాండ్లా..?కాదు. ఇవి తమ భవిష్యత్తుపై విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలు. అలాంటి విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా నిలిచారు నేహా బోరా. జేపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాలని, జేఎస్ఎస్సీ సీజీఎల్ పరీక్షలను రద్దు చేసి కొత్త షెడ్యూల్ ఇవ్వాలని, ఇకపై ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా పరీక్షలు నిర్వహించకూడదని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న పోరాటానికి ఐసా తరఫున మద్దతు ప్రకటించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు జంతర్ మంతర్ ఉద్యమం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.ఇదే నేపథ్యంలో రాంచీలో విద్యార్థులు, ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, జార్ఖండ్ జనాధికార్ మహాసభ, మహిళా కార్యకర్తలు, పలు ఆదివాసీ సంస్థల సభ్యులతో కలిసి నిర్వహించిన శాంతియుత ర్యాలీ బిర్సా చౌక్ సమీపానికి చేరుకున్న సమయంలో గుంపులో నుంచి ఒక వ్యక్తి అకస్మాత్తుగా ముందుకు వచ్చి నేహా బోరాతో పాటు కొందరు మహిళా నాయకురాళ్లపై సిరా చల్లాడు. ప్రశ్నకు సమాధానం సిరా ఎందుకు అయింది..?ఎవరైనా నేహా బోరా రాజకీయ భావజాలాన్ని వ్యతిరేకించవచ్చు. ఉద్యోగాల కోసం పోరాడుతున్న విద్యార్థుల పక్షాన నిలబడటం దేశద్రోహం కాదు. . పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌తో కలిసి జరిగిన నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొని 23 రోజుల పాటు పోరాటం కొనసాగించారు. ఆ ఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా విద్యార్థి నాయకురాలిగా ఆమెకు గుర్తింపు పెరిగింది.ఉత్తరాఖండ్‌కు చెందిన 29 ఏళ్ల నేహా బోరా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో అండర్‌గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేసి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. ప్రస్తుతం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ ఎస్థెటిక్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. విద్యార్థి ఉద్యమాలు, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో చురుకుగా పాల్గొంటూ ఇప్పుడు ఐసా జాతీయ అధ్యక్షురాలిగా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు.అందుకే సిరా దాడి తర్వాత ఆమె ఇచ్చిన స్పందన కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కానీ ఉద్యమాన్ని కాదు. సిరాతో ఒక వ్యక్తిని అవమానించవచ్చు. కానీ వేలాది మంది విద్యార్థుల ప్రశ్నను తుడిచేయలేరు.ఈ ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని ఐసా నాయకులు చేసిన ఆరోపణలు కూడా దర్యాప్తు చేయాల్సిన అంశమే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారులే దాడికి పాల్పడ్డారని వారు ఆరోపిస్తున్న నేపథ్యంలో దాని నిజానిజాలు సమగ్ర విచారణలో తేలాలి. దాడి చేసిన వ్యక్తి ఎవరు, అతని ఉద్దేశం ఏమిటి, దాని వెనుక ఎవరైనా ఉన్నారా అనే విషయాలను చట్టం తేల్చాలి. ఆరోపణలను వాస్తవాలుగా ప్రకటించడమూ, విచారణ లేకుండానే కొట్టిపారేయడమూ రెండూ సరికావు. పరీక్షల్లో నిజంగా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిజం కాకపోతే ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో విద్యార్థులకు సమాధానం చెప్పాలి. పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. నియామకాల్లో పారదర్శకతను నిర్ధారించాలి. ఎందుకంటే విద్యార్థులు ప్రభుత్వానికి శత్రువులు కాదు.వారు దేశ భవిష్యత్తు. నేహా బోరా రాజకీయ సిద్ధాంతాలతో ఎవరైనా విభేదించవచ్చు. ఆమె ఉద్యమ పంథాను ఎవరైనా విమర్శించవచ్చు. అది ప్రజాస్వామ్య హక్కు. కానీ ఆమెపై సిరా దాడిని సమర్థించడం మాత్రం ప్రజాస్వామ్య సంస్కృతి కాదు. ముఖ్యంగా మహిళా నాయకురాలిని లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడి మరింత గర్హనీయం. మహిళ ప్రజా జీవితంలోకి వచ్చి ప్రశ్నిస్తే ఆమెను అవమానించాలనే మనస్తత్వం మారాలి. మహిళా నాయకత్వాన్ని భయపెట్టడం అంటే ప్రజాస్వామ్యంలోని సగం గొంతును బలహీనపరచడమే. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకోసారి ఓటు వేయడం మాత్రమే కాదు. ప్రశ్నించడం, నిరసించడం, ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడం, ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించడం కూడా ప్రజాస్వామ్యంలో భాగమే. కానీ ఆ సిరా వెనుక దాగిన ప్రశ్నలు మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి.

విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు బాధ్యత వహిస్తారు..? పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని ఎవరు పునరుద్ధరిస్తారు..? ప్రశ్నించే గొంతుకు రక్షణ ఎవరు ఇస్తారు..? శాంతియుత నిరసన హక్కును ఎవరు కాపాడతారు..? ఈ ప్రశ్నలకు సమాధానం నేహా బోరా చెప్పాల్సిన అవసరం లేదు. సమాధానం చెప్పాల్సింది వ్యవస్థ. అందుకే నేహా బోరాపై జరిగిన సిరా దాడి ఒక వ్యక్తిపై జరిగిన అవమానకర చర్యగా ముగిసిపోకూడదు. అది ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరికగా నిలవాలి.ఎందుకంటే... సిరా ఎండిపోతుంది...మరక పోతుంది.

.. కానీ విద్యార్థుల భవిష్యత్తు కోసం లేచిన ప్రశ్న మాత్రం మిగిలిపోతుంది..! ఆ ప్రశ్నకు సమాధానం సిరా కాదు. న్యాయం. పారదర్శకత. బాధ్యత. అదే ప్రజాస్వామ్యానికి నిజమైన సమాధానం.

రాజేందర్ దామెర (దారా)



> గ్లోబల్ ఈ-వేస్ట్ మానిటర్ 2024 నివేదిక ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇ-వేస్ట్ ఉత్పత్తి కాగా, అందులో కేవలం 22.3 శాతం మాత్రమే అధికారికంగా సేకరించి, పర్యావరణహితంగా రీసైకిల్ చేశారు. 2030 నాటికి ప్రపంచ ఇ-వేస్ట్ 8.2 కోట్ల టన్నులకు చేరవచ్చని అంచనా. భారత్ కూడా ఈ సంక్షోభంలో ముందువరుసలో ఉంది.

# పర్యావరణానికి పెనుముప్పుగా ఈ-వేస్ట్

సాంకేతిక విప్లవం మనిషి జీవన విధానాన్ని పూర్తిగా మార్చేసింది. చేతిలో స్మార్ట్‌ఫోన్ నుంచి ఇంట్లో స్మార్ట్ టీవీ, కంప్యూటర్, ల్యాప్‌టాప్, ఏసీ, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ వరకు ఎలక్ట్రానిక్ పరికరాలు నిత్యజీవితంలో విడదీయరాని భాగమయ్యాయి. సాంకేతికత అందిస్తున్న సౌకర్యం పెరుగుతున్న కొద్దీ మరో సమస్య కూడా అదే వేగంతో విస్తరిస్తోంది. అదే ఇ-వేస్ట్.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు! ఒకప్పుడు అరుదుగా కనిపించిన ఈ సమస్య నేడు పర్యావరణం, ప్రజారోగ్యం, సహజ వనరులపై ప్రభావం చూపుతున్న తీవ్రమైన సవాలుగా మారింది.గ్లోబల్ ఈ-వేస్ట్ మానిటర్ 2024 నివేదిక ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇ-వేస్ట్ ఉత్పత్తి కాగా, అందులో కేవలం 22.3 శాతం మాత్రమే అధికారికంగా సేకరించి, పర్యావరణహితంగా రీసైకిల్ చేశారు. 2030 నాటికి ప్రపంచ ఇ-వేస్ట్ 8.2 కోట్ల టన్నులకు చేరవచ్చని అంచనా. భారత్ కూడా ఈ సంక్షోభంలో ముందువరుసలో ఉంది. 2022లో సుమారు 41 లక్షల టన్నుల ఇ-వేస్ట్‌తో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచింది. దేశంలో నమోదైన ఉత్పత్తిదారుల విక్రయాలు, పరికరాల సగటు జీవితకాలం ఆధారంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి లెక్కించిన ఇ-వేస్ట్ 2023-24లో 12.54 లక్షల టన్నులు కాగా, 2024-25లో 13.98 లక్షల టన్నులకు చేరింది. ఈ సంఖ్యలు లెక్కింపు పద్ధతుల ఆధారంగా మారుతాయి. అయినా సమస్య ఎంత వేగంగా పెరుగుతోందో మాత్రం స్పష్టమవుతోంది.ఇ-వేస్ట్ పెరగడానికి కారణాలు అనేకం. కొత్త సాంకేతికత వేగంగా మార్కెట్లోకి రావడం, కొత్త మోడళ్లపై వినియోగదారుల్లో పెరుగుతున్న ఆసక్తి, ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గడం, కొనుగోలు శక్తి పెరగడం, పాత పరికరాలను మరమ్మతు చేయడం కంటే కొత్తవి కొనడం సులభంగా మారడం ప్రధాన కారణాలు. కొన్ని పరికరాల్లో బ్యాటరీలు, స్పేర్ పార్ట్స్ లేదా సాఫ్ట్‌వేర్ మద్దతు అందుబాటులో లేకపోవడంతో వాటి ఉపయోగకరమైన జీవితకాలం కూడా తగ్గుతోంది. ఫలితంగా పనిచేసే స్థితిలో


ఉన్న పరికరాలు సైతం త్వరగా చెత్తగా మారుతున్నాయి.అసలు ప్రమాదం ఇ-వేస్ట్‌ను పారవేసే విధానంలో ఉంది. ఎలక్ట్రానిక్ పరికరాల్లో సీసం, పాదరసం, కాడ్మియం వంటి ప్రమాదకర పదార్థాలతో పాటు ప్లాస్టిక్, ఇతర రసాయనాలు ఉంటాయి. వీటిని సాధారణ చెత్తతో కలిపి డంపింగ్ యార్డులకు తరలించడం లేదా బహిరంగంగా కాల్చడం వల్ల విషపూరిత పదార్థాలు గాలి, నేల, నీటిలోకి చేరుతాయి. భూమిలో పాతిపెట్టిన ఇ-వేస్ట్ నుంచి వెలువడే రసాయనాలు భూగర్భ జలాల్లోకి చేరే ప్రమాదం ఉంది.

బహిరంగంగా కాల్చే ప్రక్రియలో విషపూరిత పొగలు వెలువడి గాలి నాణ్యతను దెబ్బతీస్తాయి. దీంతో ఇ-వేస్ట్ సమస్య కేవలం చెత్త నిర్వహణ సమస్యగా కాకుండా పర్యావరణ, ఆరోగ్య సమస్యగా మారుతోంది.ఈ ప్రమాదానికి అత్యధికంగా గురయ్యేవారిలో అనధికారిక రీసైక్లింగ్ కార్మికులు ముందుంటారు. విలువైన లోహాలను వెలికితీసేందుకు కొన్ని ప్రాంతాల్లో పాత పరికరాలను కాల్చడం, ప్రమాదకర రసాయనాలతో శుద్ధి చేయడం వంటి పద్ధతులు అనుసరిస్తున్నారు. సరైన భద్రతా పరికరాలు లేకుండా ఇలాంటి పనులు చేయడం వల్ల శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, నాడీ వ్యవస్థపై ప్రభావం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. పిల్లలు, గర్భిణీలు ఇలాంటి కాలుష్యానికి గురైతే మరింత తీవ్రమైన ప్రభావాలు ఉండే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.భారత్ ఈ సమస్యను ఎదుర్కొనేందుకు చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2022 2023 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చాయి. వీటిలో అత్యంత కీలకమైనది ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ-ఈపీఆర్. అంటే ఎలక్ట్రానిక్ పరికరాలను మార్కెట్లోకి తీసుకొచ్చే తయారీదారులు, వాటి జీవిత కాలం ముగిసిన తర్వాత ఆ వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించి రీసైకిల్ చేయడానికి బాధ్యత వహించాలి. సీపీసీబీ నిర్వహిస్తున్న ఈపీఆర్ పోర్టల్ ద్వారా ఉత్పత్తిదారులు, రీసైక్లర్లు, రిఫర్బిషర్లు నమోదు కావడం, రీసైక్లింగ్ లక్ష్యాలు, సర్టిఫికెట్ల నిర్వహణ వంటి ప్రక్రియలు జరుగుతున్నాయి.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలు, నమోదు, డేటా పర్యవేక్షణతో పాటు నిబంధనల అమలును పర్యవేక్షిస్తోంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు రీసైక్లింగ్ యూనిట్లకు అనుమతులు, తనిఖీలు, పర్యావరణ ప్రమాణాల పర్యవేక్షణ, అక్రమ నిర్వహణపై చర్యల్లో కీలక పాత్ర పోషించాలి. 2023-24లో నమోదైన ఇ-వేస్ట్‌లో 61.94 శాతం సేకరణ, డిస్మాంట్లింగ్, రీసైక్లింగ్ లేదా డిస్పోజల్ వ్యవస్థలో నమోదుకాగా, 2024-25లో ఇది 70.71 శాతానికి పెరగడం కొంత పురోగతిని సూచిస్తోంది. అయితే అధికారిక వ్యవస్థకు వెలుపల జరిగే కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించడం ఇంకా పెద్ద సవాలే.ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాల విధానాల నుంచి భారత్ విలువైన పాఠాలు నేర్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్‌లో అమలులో ఉన్న డబ్ల్యూఈఈఈ డైరెక్టివ్ ద్వారా ప్రత్యేక సేకరణ, పునర్వినియోగం, రీసైక్లింగ్, వనరుల పునరుద్ధరణకు స్పష్టమైన లక్ష్యాలు పెట్టారు. పరికరాల తయారీ దశ నుంచే విషపదార్థాల వినియోగాన్ని తగ్గించడం, పరికరాలను సులభంగా మరమ్మతు చేయడానికి, విడదీయడానికి, రీసైకిల్ చేయడానికి అనువుగా రూపొందించడం వంటి ఎకో-డిజైన్ విధానాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.భారత్‌లో కూడా ప్రతి నగరంలో ప్రత్యేక ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, తయారీదారుల టేక్-బ్యాక్ వ్యవస్థను బలోపేతం చేయడం, పాత పరికరాలను తిరిగి ఇచ్చే వినియోగదారులకు ప్రోత్సాహకాలు అందించడం, రిపేర్, రిఫర్బిషింగ్ రంగాలను ప్రోత్సహించడం అవసరం. అనధికారిక రంగంలోని కార్మికులను అధికారిక రీసైక్లింగ్ వ్యవస్థలోకి

తీసుకువచ్చి వారికి శిక్షణ, భద్రత, ఆరోగ్య రక్షణ కల్పించాలి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-వేస్ట్‌పై విస్తృత అవగాహన కల్పించాలి.అంతిమంగా పరిష్కారం కేవలం రీసైక్లింగ్‌లో లేదు. 'తయారు చేయడం-వాడటం-పడేయడం' అనే విధానాన్ని మార్చాలి. తగ్గించడం-మరమ్మతు చేయడం-పునర్వినియోగం-రిఫర్బిష్ చేయడం-రీసైకిల్ చేయడం-వనరులను తిరిగి పొందడం అనే సర్క్యులర్ ఎకానమీ విధానం వైపు అడుగులు వేయాలి. పాత ఎలక్ట్రానిక్ పరికరాల్లోని రాగి, బంగారం, వెండి, కోబాల్ట్, లిథియం వంటి విలువైన వనరులను తిరిగి పొందితే పర్యావరణానికి మేలు చేయడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని కూడా తగ్గించవచ్చు.ఇ-వేస్ట్ కేవలం చెత్త కాదు.. ఒకవైపు పర్యావరణ ప్రమాదం, మరోవైపు విలువైన వనరుల నిల్వ. దాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు విషపూరిత వారసత్వాన్ని మిగులుస్తాం. శాస్త్రీయంగా నిర్వహిస్తే అదే వ్యర్థం ఆర్థిక వనరుగా మారుతుంది. డిజిటల్ అభివృద్ధికి పర్యావరణం మూల్యం చెల్లించకుండా చూడటం ఇప్పుడు ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత కూడా!



హెచ్.ప్రతాప్
బాచిలర్స్ ఇన్ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్( ఉస్మానియా)



## తాత్వికత

తాత్వికత గురించి మాట్లాడినప్పుడ
ల్లానేను అస్తిత్వవాదపు ఎముకలను
కొరికేఅధమమైన క్రిమిని అనిపిస్తుంది
నాకునా మాటల అల్పత్వాన్ని గ్రహించి
నప్పుడునేను భ్రమలనూ అధిభౌతిక
శాస్త్రాన్నీచెదరగొట్టే క్రోధకారక
కీటకంగా మారినట్టు అనిపిస్తుంది
కాబట్టి నాతో రావడం సులభమైన
విషయం కాదుమనను వేరు చేసే
దూరం డిజిటల్ వారసత్వాన్ని పరికి
స్తూజంటకుండలీకరణాలలో దాగి
వుంటుందినేను పేర్లను మార్చలేను
నువ్వేమో సులభమైన ఎరవుఅందుకే
నేను అవకాశాన్ని అందిపుచ్చుకుని
ఉన్నత వ్యక్తివైన నిన్ను దాటిపోతా
నుమరి హంతకునికీ హతునికీమధ్య
ఉండే అతి తక్కువ దూరాన్ని,నీ
బంకమట్టిని ఎక్కడ పెట్టాలి?పా
గమంచు లోంచి వచ్చేమరో
తాత్వికుని కోసంవిజ్ఞతతో నిరీక్షించవ
చ్చుఅప్పుడు ఇద్దరు వేదాంతులనుఒ
కేసారి అవధరించాలి
నువ్వుఅతని కంఠస్వరంలో
బహుశాతన తెల్లని దంతాలను
మించిన అందం ఉంటుందిఅతని
వెడల్పైన చేయి మా ఇంటి
వెనుకభాగపుబాల్కనీ లాగా
విశాలంగా ఉండొచ్చుఅప్పుడు
మనం ఒకకప్పు నీళ్లు తాగాలను
కుంటాంనక్షత్రాలను లెక్క పెడు
తున్నట్టు,నింగిలో మిగిలిన
ధూళినిపోగు చేస్తున్నట్టు
నటిస్తాంనువ్వు నా జిడ్డువేదాం
తానివి కనుకమనం పాత
జిత్తులను ఫాంటసీ సినిమాలను
జ్యోతిష్యాలను యుద్ధవిమానాల
నుఅంబులెన్స్ లను ప్రతినలను
కోపపు వాసనలను మరిచిపోదాం
చైతన్యం ప్రహసనంగా
మారేదాకాఆ హేయమైన క్రిమి
కోసం తవ్వుతూ పోయాను
అప్పుడు భూమి ఎన్నో చోట్ల
ఎగుడుదిగుడుగా ఉండింది



# జాతీయం-అంతర్జాతీయం



## ఇంత అన్యాయమా?

- జేఎన్‌యూపై మండిపడ్డ విద్యార్థి సంఘాలు
- ఉమర్ ఖలీద్ పుస్తకంపై చర్చకు అనుమతి నిరాకరణపై ఆగ్రహం
- ఇది విద్యార్థి, మేధోపర వ్యతిరేక అజెండా అంటూ విమర్శలు
- హక్కులు కాపాడుకోవాలంటూ విద్యార్థులకు పిలుపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్) :**
సామాజిక కార్యకర్త, మాజీ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ పుస్తకంపై చర్చ జరిపేందుకు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జేఎన్‌యూ) అనుమతి నిరాకరించింది. ఉమర్ ఖలీద్ రచించిన 'ఫ్రాక్చర్డ్ కమ్యూనిటీస్: ఆదివాసి హిస్టరీస్ అండ్ ది పాలిటిక్స్ ఆఫ్ పవర్' అనే పుస్తకంపై జరగాల్సిన చర్చా కార్యక్రమం కోసం ఆడిటోరియం బుకింగ్‌ను రద్దు చేసినట్టు జేఎన్‌యూ తెలిపింది. ప్రపంచ ఆదివాసీల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా.. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ఎస్ఎస్ఎస్1) ఆడిటోరియంలో ఈ చర్చా కార్యక్రమం జరగాల్సి వుంది. "కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకపోవడం వల్ల ఎస్ఎస్ఎస్1 ఆడిటోరియం బుకింగ్‌ను రద్దు చేశాం" అని జేఎన్‌యూ ఆదివారం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. జేఎన్‌యూ ఒక "ప్రజాస్వామ్య మరియు వికేంద్రీకృత సంస్థ" అని, దీనికి సంబంధించిన అనుమతిని ఎస్ఎస్ఎస్ డీన్ మంజూరు చేశారని, ఆ తర్వాత ఆయనే ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తూ చర్యలు తీసుకున్నారని విశ్వవిద్యాలయం తెలిపింది. ప్రొఫెసర్ అవినాష్ కుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ ప్రభు మహాపాత్ర, ప్రొఫెసర్ ఉమా చక్రవర్తి, శుద్ధబ్రత సేన్‌గుప్తా, హర్ష్ మందర్, బనోజ్యోత్స్న లహిరిలు ఈ పుస్తకంపై చర్చించనున్నట్టు ఈ కార్యక్రమ పోస్టర్‌లో పేర్కొన్నారు. ఈ ఆడిటోరియం బుకింగ్ ఆగస్టు 7న ఖరారైంది. అయితే, కార్యక్రమానికి సంబంధించి ఏ వివరాలను వెల్లడించలేదనే విషయంపై జేఎన్‌యూ స్పష్టతనివ్వలేదు. మత సంస్థలు క్యాంపస్‌ను వినియోగించడం యూనివర్శిటీ నిబంధనలను ఉల్లంఘించడమేనని జేఎన్‌యూ విద్యార్థి సంఘం (జేఎన్‌యూఎస్‌యూ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో క్యాంపస్‌లో జరగాల్సిన ఇస్కాన్ కార్యక్రమాన్ని జేఎన్‌యూ రద్దు చేసింది. ఇది జరిగిన కొన్ని రోజులకే ఈకార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. జేఎన్‌యూ ఏకపక్ష, నిరంకుశ నిర్ణయాన్ని జేఎన్‌యూఎస్‌యూ ఖండించింది. యూనివర్శిటీ క్యాంపస్‌లో పుస్తకంపై చర్చించడం అనేది విద్యా సంస్కృతిలో, ప్రజాస్వామ్యంలో ఒక ప్రాథమిక భాగమని జేఎన్‌యూ ఎస్‌యూ ఒక ప్రకటనలో పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమానికి వేదికను రద్దు చేయడం ద్వారా, జేఎన్‌యూ యంత్రాంగం మరోసారి తన విద్యార్థి వ్యతిరేక, మేధో వ్యతిరేక ఎజెండాను బయటపెట్టిందని మండిపడింది. "బుకింగ్ సమయంలో పూర్తి వివరాలు ఇవ్వలేదు" అని జేఎన్‌యూ పేర్కొనడం కేవలం ఒక సాకు మాత్రమేనని, అసలు ఉద్దేశ్యం చర్చను అడ్డుకోవడమేనని ఆరోపించింది. ఇతర కార్యక్రమాలకు, ముఖ్యంగా ఇస్కాన్ కార్యక్రమాలకు యాజమాన్యం సహకరిస్తున్నప్పుడు, ఈ విద్యాపరమైన చర్చకు మాత్రం స్థలం నిరాకరించడం ద్వంద్వ ప్రమాణమని విమర్శించింది. "విద్యార్థుల కార్యక్రమాలకు నిబంధనలు, అర్హతలు అంటూ కఠినంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం, తన స్వంత ఫ్యాకల్టీ నియామకాల విషయంలో కూడా అదే నిబంధనలను కచ్చితంగా పాటించిందా? అని జేఎన్‌యూఎస్‌యూ నిలదీసింది. రిపోర్టర్స్ కలెక్టివ్ ప్రచురించిన, జర్నలిస్ట్ అలోక్ రాజ్‌పుత్ చేసిన ఒక ఇటీవలి పరిశోధనాత్మక నివేదిక, ప్రస్తుత వైస్ ఛాన్సలర్ పదవీ కాలంలో అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ స్థాయిలలో జరిగిన అనేక ఫ్యాకల్టీ నియామకాలను ఆందోళనలను లేవనెత్తిన సంగతి తెలిసిందే. నియమితులైన వ్యక్తులు ఆ ఉద్యోగ ప్రకటనల్లో పేర్కొన్న కనీస బోధనా అనుభవం, ప్రచురణల అర్హతలను అందుకోలేదని తేలిందని జేఎన్‌యూఎస్‌యూ పేర్కొంది. ఆదివాసీల జల్-జంగల్-జమీన్ పోరాటాలపై ఉన్న పుస్తకాన్ని చర్చించకుండా అడ్డుకోవడం విద్యా స్వేచ్ఛకు, చర్చా స్వేచ్ఛకు వ్యతిరేకమని స్పష్టం చేసింది. ఆడిటోరియంను

కేటాయించకపోయినా బహిరంగ ప్రదేశంలో చర్చను కొనసాగిస్తామని పేర్కొంది. తెలుసుకునే, ప్రశ్నించే , చర్చించే తమ హక్కును కాపాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చింది.

## ట్రంపే అసలు లక్ష్యం..

- ఇదే డెమొక్రాట్ల వ్యూహం
- అతడి ప్రభుత్వ అడుగులను నిశితంగా పరిశీలిస్తున్న వైనం
- ఇప్పుడు లేఖలు... తర్వాత సమన్లు
- కూపీ లాగుతున్న అధికారులు



**వాషింగ్టన్, ఆగస్టు 10 :**
త్వరలో జరిగే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌పై పట్టు సాధించి అధికారంలోకి వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న డెమొక్రాట్లు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చుట్టూ ఉన్న కంపెనీలు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకొని కూలంకషంగా దర్యాప్తు జరిపేందుకు వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. కాంగ్రెస్‌లో మెజారిటీ వచ్చినా ట్రంప్‌ను అభిశంసించేందుకు వెంటనే ప్రయత్నించకూడదని, ముందుగా ఆయనకు వెన్నుదన్నుగా ఉన్న కంపెనీలు, సంస్థలపై విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని వారు భావిస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్రంప్ రాజకీయ, వ్యాపార వర్గాలతో సంబంధం ఉన్న సంస్థల నుంచి రికార్డులను స్వాధీనం చేసుకోవడానికి ఏం చేయాలనే దానిపై ప్రతినిధులసభలోని సీనియర్ సభ్యులు, కమిటీ సహాయకులు ఇప్పటికే చర్చించారని తెలుస్తోంది.అధ్యక్షభవనంతో నేరుగా తలపడడం కంటే ప్రైవేటు కంపెనీలు, ఆర్థిక సంస్థలపై దర్యాప్తు చేస్తే మరింత ప్రయోజనం చేకూరుతుందని డెమొక్రాట్లు అనుకుంటున్నారు. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తే డెమొక్రాట్లు అత్యంత జాగరూకతతో ఆచితూచి అడుగులు వేస్తున్నారని అర్థమవుతోంది. ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయినప్పుడు తాము నేర్చుకున్న అనేక పాఠాలను కూడా వారు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో మెజారిటీ ఉంటే ట్రంప్‌ను అభిశంసించడం తేలికే అవుతుంది. అయితే ట్రంప్ తనను ఓ బాధితుడిగా చిత్రీకరించుకొని ప్రజల సానుభూతిని పొందే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి నవంబరులో మధ్యంతర ఎన్నికలు జరిగిన తర్వాత... ట్రంప్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను నిశితంగా గమనించాలని, అలాగే తన మిత్రులు, సన్నిహితులు, దాతలకు ప్రయోజనాలు చేకూర్చడానికి ఆయన తన అధికారాన్ని ఉపయోగించారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని, అందుకోసం సభా దర్యాప్తు అధికారాలను ఉపయోగించుకోవాలని డెమొక్రాట్లు నిర్ణయించుకున్నారు.ట్రంప్‌ను అభిశంసించాలని, మొదటి రోజే ఓటమిని కొనితెచ్చుకోవాలని తాము అనుకోవడం లేదని ఓ డెమొక్రటిక్ సభ్యుడు వ్యాఖ్యానించారు. దర్యాప్తులు చేపట్టి వాటి ద్వారా ట్రంప్‌ను దోషిగా నిలబెట్టడానికి అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రస్తుతం రిపబ్లికన్లకు ప్రతినిధులసభలో స్వల్ప మెజారిటీ మాత్రమే ఉంది. మధ్యంతర ఎన్నికలలో డెమొక్రాట్లదే పైచేయి అవుతుందని పలు సర్వేలు చెబుతున్నాయి. ఆ మెజారిటీ ద్వారా అవసరమైన ఆధారాలు, పత్రాలను రాబట్టుకోవడానికి, బహిరంగ విచారణలు నిర్వహించడానికి, సమన్లు జారీ చేయడానికి డెమొక్రాట్లకు అధికారం లభిస్తుంది. ప్రభుత్వ పాలనను వ్యతిరేకిస్తూ వస్తున్న అభ్యర్థలను అధ్యక్షభవనం పట్టించుకోవడం లేదని, వాటిని వ్యతిరేకిస్తోందని డెమొక్రాట్లు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న కంపెనీలు, ఆర్థిక సంస్థలు, కాంట్రాక్టర్ల సమాచారాన్ని పొందడం చాలా ముఖ్యమని వారు భావిస్తున్నారు.

ఏయే విషయాలపై దర్యాప్తులు జరపాలన్న దానిపై డెమొక్రాట్లు ఇప్పటికే ఓ ప్రాథమిక అవగాహనకు వచ్చారని తెలుస్తోంది. వివిధ కంపెనీలు, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలకు పార్టీ నుంచి నాయకులు లేఖలు పంపుతున్నారు. ఒకవేళ మధ్యంతర ఎన్నికలో డెమొక్రాట్లకు మెజారిటీ వస్తే అప్పుడు వారందరికీ సమన్లు పంపుతారు. 'అధ్యక్షుడి కుమారుల జేబులు నింపే అనుమానాస్పద పెంటగాన్ కాంట్రాక్టులు, ట్రంప్ క్రిప్టో బిలియన్ల డాలర్లు, ట్రంప్ దాతల కోసం జరిగిన రహస్య ఒప్పందాలు...వీటన్నింటి పైన మేము ఆరా తీస్తాం. ప్రతినిధులసభలో మాకు మెజారిటీ వస్తే అవినీతిపై పోరాడతామని హామీ ఇస్తున్నాం' అని పర్యవేక్షణ, న్యాయ కమిటీ సభ్యుడైన రాబర్ట్ గార్సియా చెప్పారు. మీడియా సంస్థ పారామౌంట్ స్కైడాన్స్‌తో ట్రంప్ ప్రభుత్వానికి ఉన్న సంబంధాలు, ప్రతిపాదిత వార్నర్ బ్రదర్స్ డిస్కవరి ఒప్పందం, వీడియో ప్లాట్‌ఫారం యూట్యూబ్, దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్‌కు సంబంధించిన సమాచారం కోసం కూడా డెమొక్రాట్లు లేఖలు పంపారు. యాపిల్, ఆల్ఫాబెట్, పలాంటిర్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్‌తో పాటు టెస్లా వంటి ఎలాన్ మస్క్‌కు చెందిన కంపెనీల వ్యవహారాలు, వాటికి వచ్చిన కాంట్రాక్టులపై ఇప్పటికే డెమొక్రాట్లు ఆరా తీస్తున్నారు. అయితే ఏయే కంపెనీలను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా నిర్ణయించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ కాంట్రాక్టులు, ట్రంప్ ప్రణాళికలో భాగమైన బాల్‌రూమ్ ప్రాజెక్టుకు కేటాయించిన నిధులు, ట్రంప్‌కు ఆర్థికంగా మద్దతు ఇచ్చిన కార్పొరేట్ సంస్థలు వంటి వాటిపై కూడా డెమొక్రాట్లు చర్చించే అవకాశం ఉంది.

## విఫలమైన చర్చలు

- జార్ఖండ్‌లో విద్యార్థుల చలో అసెంబ్లీ
- లాఠీచార్జి, వాటర్ కెనాన్ల ప్రయోగం
- తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు
- విద్యార్థులను రెచ్చగొడుతున్న బీజేపీః మంత్రి అన్సారీ



**రాంచీ, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్) :**
జార్ఖండ్‌లో నిరసన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు వాటర్ కెనాన్‌లు ప్రయోగించారు. జార్ఖండ్‌లో నియామక పరీక్షలలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వేలాది మంది యువత సోమవారం అసెంబ్లీకి ర్యాలీగా వెళ్లారు.

విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తుగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే విద్యార్థులు బారికేడ్లను దాటుకుని అసెంబ్లీ వైపు దూసుకువెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు వాటర్ కెనాన్‌లు ప్రయోగించారు. పరీక్షల అక్రమాలకు నిరసనగా గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న 'జార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారీ మోర్చా' నేత దేవేంద్ర నాథ్ మహతో కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నిరవధిక నిరాహార దీక్ష కారణంగా ఆయన 10.5 కిలోల బరువు తగ్గారు. అయినప్పటికీ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ చిత్రపటాన్ని పట్టుకుని కనిపించారు.

చర్చలతోనే పరిష్కారం కనుగొంటామని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ఆరోసారి విద్యార్థుల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. చర్చల అనంతరం 14వ జేపీఎస్సీ సంయుక్త సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షతో సహా మూడు పరీక్షలను రద్దు చేసేందుకు జార్ఖండ్ ప్రభుత్వం ఆదివారం అంగీకరించింది. అయినా విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ)కి చెందిన ముగ్గురు సభ్యులు కూడా ఆదివారం రాజీనామా చేశారు. ప్రభుత్వంతో చర్చల సందర్భంగా విద్యార్థులు చేసిన పలు ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే జెఎస్ఎస్‌సిసిజిఎల్ పరీక్షలో జరిగిన అవతవకలపై సిబిఐ విచారణ చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. సిబిఐ విచారణకు ఆదేశించేంత వరకు ఈ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీ మార్చ్‌కి పిలుపునిచ్చారు. దీంతో రాంచీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి విద్యార్థులను రెచ్చగొట్టేందుకు యత్నిస్తోందని జార్ఖండ్ మంత్రి ఇర్ఫాన్ అన్సారీ విమర్శించారు.



### ఆరుగుల ఎంపీల విలీనానికి ఆమోదం

- ఆ నిర్ణయానికి వ్యతిరేకించిన థాకరే వర్గం
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేతలు

**ముంబయి, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్) :**
శివసేన(యూబీటీ)కు చెందిన ఆరుగురు ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీలో విలీనమైన విషయం తెలిసిందే. సదురు ఎంపీల విలినాన్ని స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ థాకరే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తాజాగా ఆ కేసును సోమవారం రెండు వారాల పాటు ధర్మాసనం వాయిదా వేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, జాయింట్ సెక్రటరీ తరఫు న్యాయవాది హాజరుకాకపోవడాన్ని గమనించిన ధర్మాసనం ఈ విషయాన్ని రెండు వారాల పాటు వాయిదా వేసింది. కాగా,పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందు, జూలై 18న, శివసేనకు చెందిన ఆరుగురు ఎంపీలు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. దీంతో లోక్‌సభలో శివసేనకు ఇప్పుడు ముగ్గురు ఎంపీలు మాత్రమే మిగిలారు. సంజయ్ జాదవ్, సంజయ్ పాటిల్, సంజయ్ దేశ్‌ముఖ్, ఓంరాజే నింబాల్కర్, నాగేశ్ పాటిల్ అష్టికర్, భాసాహెబ్ వాక్‌చౌరే అనే ఆరుగురు రెబల్ ఎంపీలు శివసేనలో చేరారు.

## మొజ్తాబా బతికే ఉన్నారు

- వీడియో విడుదల చేసిన ఇరాన్
- సంభాషిస్తూ కనిపించిన సుప్రీంనేత
- ఆయన ఆరోగ్యంపై వదంతులన్నీ అబద్ధాలే



**టెహ్రాన్, ఆగస్టు 10 :**
సుప్రీం నేత అయతొల్లా మొజ్తాబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న వదంతులను ఇరాన్ తోసిపుచ్చింది. ఆయన జీవించే ఉన్నారని స్పష్టం చేసింది. ఇందుకు సాక్ష్యంగా ఓ వీడియోను విడుదల చేసింది. అయితే దానిని ఎప్పుడు రికార్డు చేసిందీ తెలుపలేదు. ఫిబ్రవరిలో అమెరికాఇజ్రాయిల్ దళాలు దాడులు ప్రారంభించిన మొదటి రోజే సుప్రీం నేత అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ దాడులలో అలీ ఖమేనీ కుమారుడు మొజ్తాబా కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత మొజ్తాబా ఇరాన్ నూతన సుప్రీం నేతగా ఎన్నికైనప్పటికీ ఇప్పటి వరకూ ప్రజలకు కన్పించలేదు. కాగా 'విప్లవ నేత అయతొల్లా సయ్యద్ మొజ్తాబా ఖమేనీ వీడియోను తొలిసారిగా విడుదల చేస్తున్నాం' అని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ మెహర్ తన వెబ్‌సైటులో వీడియోతో పాటు పోస్ట్ చేసింది. పన్నెండు సెకన్ల వీడియోలో మొజ్తాబా మంచి ఆరోగ్యంతో కన్పించారు. మూసి ఉన్న తరగతి గదిలో కార్పెట్‌పై ఆయన కూర్చొని ఉన్నారు. తెల్లని దుస్తుల పైన లేత బూడిద రంగు అంగీని, నల్లని తలపాగాను ధరించిన మొజ్తాబా తన చుట్టూ తివాచీపై కూర్చుని ఉన్న వారితో సంభాషిస్తూ కన్పించారు.

అయితే ఈ వీడియోను ఎప్పుడు, ఎక్కడ చిత్రీకరించారో తెలియలేదు. మార్చి 20వ తేదీన ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబీ కూడా మొజ్తాబాకు చెందిన ఇలాంటి వీడియోనే షేర్ చేసింది. కాగా సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత మొజ్తాబా ప్రభుత్వ వార్తా సంస్థల ద్వారా అనేక లిఖితపూర్వక ప్రకటనలు విడుదల చేశారు. కానీ చిత్రాలను, వాయిస్ రికార్డింగులను పోస్ట్ చేయలేదు. మొజ్తాబాతో మాట్లాడడం 'ఈ సమయంలో చాలా కష్టం' అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కొద్ది రోజుల క్రితమే చెప్పారు. 'ప్రస్తుతం ఆయనతో మాట్లాడడం చాలా కష్టంగా ఉంది. అయినప్పటికీ ఆయన ఉనికి మనకు గొప్ప బలాన్ని ఇస్తోంది. దానిని మనం కొనసాగిద్దాం' అని అన్నారు. తాను ఆయనతో అనేక ఫలప్రదమైన సమావేశాలు జరపగలిగానని పెజెష్కియాన్ తెలిపారు.

## పార్లమెంటులో విపక్షాల ఆందోళన

- నాలుగు కీలక బిల్లుల ఆమోదం



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్):**
పార్లమెంట్ సమావేశాలు చివరి అంకానికి చేరుకున్నాయి. మూడు రోజుల్లో వర్షాకాల సమావేశాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో పలు బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం.ట్రిబ్యునల్స్ సంస్కరణల బిల్లు2026, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు 2026, కేరళ (పేరు మార్పు) బిల్లు 2026, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు2026తో సహా నాలుగు కీలక బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య ప్రవేశపెట్టారు. అయితే గత నెల జూలై 20న జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్య, రామమందిర విరాళాల చోరీ ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు నిరసన కొనసాగించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ కార్యకలాపాలకు పదేపదే అంతరాయం కలిగింది. సభ ఆమోదించిన ఎనిమిది బిల్లులలో ఆరు బిల్లులు ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందాయి.

## చర్చిద్దాం రండి

*జంతర్ మంతర్ ఘటనపై కేంద్రం
*అయితే సభా కార్యక్రమాలను అడ్డుకోవద్దని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్) :**
దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విద్యార్థుల ఉద్యమానికి సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చించేందుకు కేంద్రం సిద్ధమేనని ఆయన సోమవారం తెలిపారు. అయితే, సభా కార్యక్రమాలను అడ్డుకునేలా విపక్షాలు హంగామా చేయకూడదని స్పష్టం చేశారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచి ప్రతిపక్షాలు ఏకతాటిపై నిలిచాయి. జూలై 20న నీట్ పేపర్ లీక్ ను వ్యతిరేకిస్తూ సీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పార్లమెంట్ వైపుగా సాగుతున్న విద్యార్థుల శాంతియుత నిరసనలపై ఒక్కసారిగా పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై టియర్ గ్యాస్, మేకులు అమర్చిన లాఠీలతో దాడి, పెల్లెట్ గన్స్ ప్రయోగించారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ ఘటనపై సమగ్రంగా ఉభయ సభల్లో చర్చ జరగాలని డిమాండ్ చేశాయి. ఎట్టకేలకు దిగొచ్చిన మోడీ ప్రభుత్వం చర్చకు అంగీకరించింది.కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో పార్లమెంట్‌లో ఎలాంటి వాడీవేడి చర్చ జరగనుందోననే ఆసక్తి నెలకొంది.

## రూ.5 లక్షల సొమ్ము చెదలపాలు

- రాజస్థాన్‌లో ఘటన
- పాడైపోయిన నోట్లను తీసుకునేందుకు బ్యాంకులు నో
- దిక్కుతోచని స్థితిలో బాధితుడు



**జైపూర్, ఆగస్టు 10 (ఎ.ఎం.ఎస్):**
దొంగల బారినపడకుండా భద్రంగా ఉంటాయని భావించి ఓ రైతు రూ.5 లక్షలను భూమిలో పాతిపెట్టారు. అయితే ఆ ప్రదేశాన్ని మర్చిపోవడంతో ఏడాదిపాటు అవి దొరకలేదు. చివరికి ఆ డబ్బు దొరికినప్పటికీ అప్పటికే చెదపురుగులు తినేశాయి. దీంతో ఆ రైతు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఈ ఘటన రాజస్థాన్ లో జరిగింది.

స్థానిక పోలీసుల వివరాల మేరకు ... నెవాయి గ్రామానికి చెందిన రైతు మంగిలాల్ ఏడాది క్రితం తన భూమిలో కొంతభాగాన్ని రూ.5 లక్షలకు విక్రయించారు. ఈ విషయం ఎవరికీ చెప్పకుండా.. వచ్చిన సొమ్మును జాగ్రత్తగా ఉంచాలని భావించి ఓ సంచిలో మూటకట్టి వ్యవసాయ భూమిలో పాతిపెట్టారు. కొన్ని నెలల తర్వాత ఆ డబ్బు దాచిపెట్టిన స్థలం మర్చిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అదే విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో దాదాపు ఆరు ఎకరాలు ఉన్న పొలంలో పలుచోట్ల తవ్వి చూసినా.. డబ్బు దొరకలేదు. ఇటీవల విత్తనాలు వేయడానికి పొలం దున్నుతున్న సమయంలో డబ్బు సంచి బయటపడడంతో మంగిలాల్ కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. కానీ, తీరా సంచి తెరిచి చూడగా అందులోని నోట్లను చెదపురుగులు తినేశాయి. వాటిలో స్వల్పంగా దెబ్బ తిన్న నోట్లను తీసుకొని ఆ కుటుంబం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను సంప్రదించడంతో

**స్థానిక పోలీసుల వివరాల మేరకు ... నెవాయి గ్రామానికి చెందిన రైతు మంగిలాల్ ఏడాది క్రితం తన భూమిలో కొంతభాగాన్ని రూ.5 లక్షలకు విక్రయించారు. ఈ విషయం ఎవరికీ చెప్పకుండా.. వచ్చిన సొమ్మును జాగ్రత్తగా ఉంచాలని భావించి ఓ సంచిలో మూటకట్టి వ్యవసాయ భూమిలో పాతిపెట్టారు. కొన్ని నెలల తర్వాత ఆ డబ్బు దాచిపెట్టిన స్థలం మర్చిపోవడంతో ఆందోళనకు గురయ్యారు.**

ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే నోట్ల పరిస్థితి చూసి వాటిని తీసుకునేందుకు బ్యాంకు అధికారులు నిరాకరించడంతో వారు నిరాశతో

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి

**కమలాపూర్ మండలంలో 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ**



**హనుమకొండ/కమలాపూర్, ఆగస్టు 10(వుదయం ప్రతినిధి) :**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల గుమ్మం వద్దకే చేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని అన్నారు.దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు: రాజకీయం, కులం, మతాలకు అతీతంగా అర్హత ఆధారంగానే ఇళ్లను మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు వివిధ దశల్లో, హైదరాబాద్‌తో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేశామని,రాబోయే రోజుల్లో 3, 4 విడతల్లోనూ మంజూరు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా, దశవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం వేస్తున్నట్లు తెలిపారు.అసంపూర్తి ఇళ్ల పూర్తి: గతంలో నిలిచిపోయిన సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని చెప్పారు.విద్యార్థులకు భరోసా: డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు వివరించారు.అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం: మంత్రి పొన్నం ప్రభాకర్‌రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఎజెండా అని, ప్రాంత సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రహదారుల వంటి మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో ఇళ్లను స్వాధీనం చేసుకోవాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాతే లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని, తప్పుడు సమాచారంతో ఎంపికైనట్లు తేలితే కేటాయింపులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు వారం రోజుల్లో ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇళ్లలో మంత్రులు లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసి, వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్సీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పెరిగిన 'జన్‌ధన్' ఖాతాలు: లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య ప్రశ్నకు కేంద్రం సమాధానం



**వరంగల్, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) :**

వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (PMJDY) అమలు, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక అక్షరాస్యత విస్తరణపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వరంగల్ జిల్లాలో 2024 మార్చి నాటికి 2,69,894 గా ఉన్న జన్‌ధన్ ఖాతాలు, 2026 మార్చి నాటికి 3,02,317 కి పెరిగాయి. ఆధార్ సీడింగ్ అయిన ఖాతాల సంఖ్య 2,18,133 నుండి 2,65,470 కి చేరింది.రూపే కార్డులు: జారీ చేసిన రూపే డెబిట్ కార్డులు 2,12,030 నుండి 2,26,409 కి పెరిగాయి.తగ్గిన ఆపరేటివ్ ఖాతాలు: వినియోగంలో ఉన్న (ఆపరేటివ్) ఖాతాల సంఖ్య మాత్రం 2024 లో 2,28,257 ఉండగా, 2026 నాటికి 2,20,607 కు తగ్గింది.ఖాతాల నిరంతర వినియోగంలో ఉండేలా చూడాలి: ఎంపీ డా. కడియం కావ్యజన్‌ధన్ ఖాతాల సంఖ్య పెరగడం శుభపరిణామమైనప్పటికీ, ఆపరేటివ్ ఖాతాలు తగ్గడంపై ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాలు కేవలం తెరవడమే కాకుండా అవి క్రియాశీలకంగా ఉండేలా చూడాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని, మహిళలు, రైతులు, పేద వర్గాలకు ఆర్థిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

## నూతన కలెక్టరేట్, పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) :**



ములుగు జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంతో పాటు ఘట్టమ్మ వద్ద నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సోమవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నిర్మాణ పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే జరగనున్న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు కలగకుండా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో అభివృద్ధి పనులు, విద్యుత్, తాగునీరు, పార్కింగ్ వసతులు, పరిశుభ్రతపై ఆరా తీస్తూ, కార్యాలయానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, పలువురు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 10:**

**రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగుల జ్యోతి ఆధ్వర్యంలో**

**నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక**

**జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక**



నల్గొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం (PPL) నల్లగొండ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగుల జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులు నిర్ణయించారు.నూతన కమిటీ వివరాలుజిల్లా అధ్యక్షుడు: గ్యార యాదగిరిప్రధాన కార్యదర్శి: ఒంటెపాక సుష్మఅధికార ప్రతినిధి: అద్దంకి కిరణ్ఉపాధ్యక్షులు: శంకర్, తొంట సుధా, పొలిమేర దశరథసహాయ కార్యదర్శులు: రామావత్ బాలు నాయక్, నల్లబెల్లి డేవిడ్ రాజ్, ఇంద్ర కుమార్ప్రచార కార్యదర్శులు: కొమ్ము సుదర్శన్, మేడి స్వామికోశాధికారి: సైదాచారికమిటీ సభ్యులు: విద్య శ్రీ, గుండె రామలింగం, నామ సైదులు, కొమ్ము యాదగిరి, ముదిగొండ యాదయ్య, శ్రీలత, అందుగుల నాగరాజు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా PPL ఫౌండర్ మచ్చ నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, అధికార ప్రతినిధి మాతంగి రాములు, కోశాధికారి ఆకులపల్లి శ్రీను, సహాయ కార్యదర్శి స్వామి, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గ్యార యాదగిరి మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థులు, ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంపై అవసరమైన స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు

## రాష్ట్రపతి ఉత్తర్వులు మతస్వేచ్ఛకు గొడ్డలిపెట్టు నగరంలో భారీ నిరసన ర్యాలీ

**దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి: బిషప్ విజయ్ పాల్**



**హనుమకొండ, ఆగస్టు 10 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛకు 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా 3 గొడ్డలిపెట్టుగా మారిందని, వెంటనే ఆ పారా 3ని సవరించి క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులను ఎస్సీలుగా గుర్తించాలని వరంగల్ క్యాథలిక్ బిషప్ విజయపాల్ డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ సిబిసి చర్చి ప్రాంగణంలో భారీ శాంతి నిరసన ర్యాలీని బిషప్ విజయ్ పాల్ ప్రారంభించారు. యునైటెడ్ వరంగల్ చర్చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన ర్యాలీకి ముందు బిషప్ మాట్లాడుతూ ఇతర మతాలను స్వీకరించిన దళితులకు ఎస్సీ హోదాను కొనసాగించిన కేంద్ర ప్రభుత్వం దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే మాత్రం ఎస్సీ హోదా వర్తించదని చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు మత స్వేచ్ఛను ఇచ్చిందని, ఏ పౌరుడైనా ఏదైనా మతాన్ని స్వీకరించవచ్చని పేర్కొందని, అలాంటప్పుడు దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే ఎస్సీ హోదాను తొలగించడం ఎలా న్యాయమవుతుందని ప్రశ్నించారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని పారా 3 దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛను అడ్డుకుంటుందన్నారు. గత 76 ఏండ్లుగా దళిత క్రిష్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ సిబిసిఐతోపాటు అన్ని క్రైస్తవ సంఘాలు జాతీయస్థాయిలో ఉద్యమిస్తున్నాయన్నారు. సిక్కు, బౌద్ధ మతాన్ని స్వీకరించిన దళితులకు కూడా గతంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ హోదాను రద్దు చేసి, అనేక పోరాటాల నేపథ్యంలో వారికి ఎస్సీ హోదాను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో క్రైస్తవ మిషనరీలు దళిత, గిరిజన పేద వర్గాల కోసం అనేక మౌలిక వసతులను కల్పించారని, ఇప్పుడు ఎఫ్సిఆర్ఎ సవరణల బిల్లును పార్లమెంటులో పెట్టి ఆయా వర్గాలకు ఆర్థిక ప్రయోజనాలు కలుగకుండా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విషయంలో క్రైస్తవ సంస్థలు తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేయడానికి వచ్చిన అన్ని క్రైస్తవ సంఘాలకు, విశ్వాసులకు బిషప్ అభినందనలు తెలిపారు.

**దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛ వద్దా..? పాస్టర్ కురియన్**

దళిత క్రైస్తవులకు మాత్రమే మత స్వేచ్ఛను అడ్డుకోవడమేంటని ట్రైసిటీ క్రిష్టియన్ ఫెలోషిప్ (టిసిఎఫ్) అధ్యక్షులు పాస్టర్ కురియన్ ప్రశ్నించారు. సిక్కు, బౌద్ధ మతాలను స్వీకరించిన దళితులకు ఒక న్యాయం, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు ఒక న్యాయమా ? ఇది ముమ్మాటికి దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛను హరించడమేనన్నారు.దళిత క్రైస్తవుల దశాబ్దాల పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు.రంగనాధ్ మిశ్రా సిఫారసులను అమలు చేయాలి బిషప్ ఐజాక్క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితుల స్థితిగతులు, ఆర్థిక పరిస్థితుల్లో ఎలాంటి మెరుగుదల లేదని, సామాజిక వివక్ష కొనసాగుతున్నందునా దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని రంగనాధ్ మిశ్రా కమిషన్ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని టిసిఎఫ్ ఛైర్మెన్ బిషప్ దామెర ఐజాక్ డిమాండ్ చేశారు. హన్మకొండ అంబేద్కర్ విగ్రహానికి పాస్టర్లు, సంఘ పెద్దలు పూలమాలలు వేశారు. అనంతరం వరంగల్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి క్రైస్తవ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. హన్మకొండ కలెక్టరేట్లో డిఆర్డిఓ మేన శ్రీనుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ నిరసన ర్యాలీలో వరంగల్ డయసీస్ ఎస్సీ కమిషన్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, ఫాదర్ నమిండ్ల సురేందర్, వరంగల్ సిబిసి చర్చి పాస్టర్ పుల్ల బాజ్జీ, జన్ను పరంజ్యోతి, ఎంపి ఆనంద్ మోజెస్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, పులి అనిల్కుమార్, పాస్టర్ మార్టిన్ లూథర్, హార్మోన్ బాప్టిస్టు చర్చి పాస్టర్ రాము, పాస్టర్ అశోక్ పాల్, వడ్డేపల్లి సీయోను ప్రార్థనా మందిరం పాస్టర్ దేవరాజ్, సిబిసి హన్మకొండ చర్చి అధ్యక్షులు క్రిష్టఫర్ రూబెన్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి విజయ్స్వరూప్, వరంగల్సిబిసి చర్చి అధ్యక్షులు పోలెపాక మనోహర్, రుద్రారపు రాజ్మామహన్రావు, నల్లా జాన్సన్ ప్రసాద్, జన్ను ఈర్మియా, ఎస్సీ కమిషన్ సభ్యులు ల్యాదెళ్ల జాన్సన్, మేరీ సునీత, కలపాల ప్రవీణ్, కమలేశ్, తంగిరాల పాల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు కేటీఆర్



**నల్లబెల్లి, ఆగస్టు 10 (వుదయం):**

దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి తగిన గౌరవం అందించేందుకు, ఆయన సేవలకు గుర్తుగా నర్సంపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు (మెడికల్ కాలేజీ) పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల కోసం జీవితాన్ని ధారపోసిన సుదర్శన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లిలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో పెద్ది పోషించిన పాత్రను స్మరించుకున్నారు.పదవులు, ప్రాణం లెక్కచేయని నిజమైన ఉద్యమకారుడు'మనం ఎంతకాలం బతికాం అన్నది కాదు. ఎలా బతికాం అన్నదే ముఖ్యం. పెద్ది సుదర్శన్‌రెడ్డి నిస్వార్థ ప్రజాసేవకు, పోరాట స్ఫూర్తికి నిదర్శనం. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, ఆస్తులతో పాటు చివరికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో నిలిచారు. కేసీఆర్ ఇచ్చిన ప్రతి ఉద్యమ పిలుపునకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థులను, ప్రజలను భాగస్వాములను చేస్తూ నాయకత్వం వహించారు' అని కేటీఆర్ గుర్తుచేశారు.ఆకలి, ఆరోగ్యాన్ని కూడా పక్కనపెట్టి ఉద్యమాన్ని విజయవంతం చేసిన సుదర్శన్‌రెడ్డి పోరాట పటిమ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సంపేట మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టి, ఉద్యమకారునికి తగిన గౌరవం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణ, విత్తన బిల్లు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి:

**సిఐటియురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి డిమాండ్**

**గజ్వేల్, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గజ్వేల్‌లో సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'రాస్తారోకో' మరియు 'జైల్ భరో' కార్యక్రమాలను బృహత్తరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటం ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, బడా కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దారుణమన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రతీ కార్మికుడికి నెలకు కనీస వేతనం ₹26,000 అందించాలని, అవుట్‌సోర్సింగ్ మరియు స్కీమ్ వర్కర్లను వెంటనే పర్మనెంట్ చేయాలని, తుంగలో తొక్కిన 8 గంటల పని విధానాన్ని పునరుద్ధరించాలని గట్టిగా డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతులను దివాళా తీయించే నూతన విత్తన చట్టాన్ని, విదేశీ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం పేరిట భవిష్యత్తులో మొబైల్ రీచార్జ్‌ల తరహాలో కరెంట్‌ను కూడా ప్రైవేటీకరించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు.1942నాటి 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక చట్టాలపై పోరాడతామని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ నల్ల చట్టాలను రద్దు చేయకపోతే లాఠీలకు, జైలు గోడలకు భయపడకుండా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు కార్మిక, రైతు నాయకులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆందోళన వ్యక్తం చేశారు.

## కేంద్రం మెడలు వంచేలా సిద్దిపేటలో 'కార్మిక-కర్షక మహా నిరసనలు

**సిద్దిపేట, ఆగస్టు 10 (వుదయం బ్యూరో)**



కార్మికులు, రైతులు, శ్రామికుల కష్టార్జితాన్ని బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న తీవ్ర ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిరసన జ్వాలలు విరుచుకుపడ్డాయి. సిఐటియు , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో చేపట్టిన 'జైల్ భరో' పిలుపుతో సిద్దిపేట గుండెకాయ లాంటి వీధులన్నీ ఎర్రజెండాల హోరుతో, కార్మికుల సింహగర్జనతో దద్దరిల్లిపోయాయి. స్థానిక కార్మిక కర్షక భవనం నుండి వేలాది మంది కార్మికులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, శ్రామికులు శ్రేణులుగా ఏర్పడి చేపట్టిన భారీ నిరసన ర్యాలీ నగరాన్ని ఊపేసింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలతో ర్యాలీగా తరలివెళ్లిన ఆందోళనకారులు, స్థానిక పీఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించి దాన్ని దిగ్బంధం చేస్తూ భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు కేంద్రంపై నిప్పులు చెరిగారు. స్వాతంత్ర్య పోరాట త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు ఊడిగం చేసే 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని, అవుట్‌సోర్సింగ్ వర్కర్లను పర్మనెంట్ చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలను ఆపాలని డిమాండ్ చేశారు. రైతుల మెడకు ఉరితాళ్లుగా మారిన నూతన విత్తన బిల్లు, విద్యుత్ ప్రైవేటీకరణ సవరణ చట్టాలను తక్షణమే చెత్తబుట్టలో వేయాలని హెచ్చరించారు. దేశ సంపదను శ్రమిస్తున్న శ్రామికుడికి దక్కకుండా, కార్పొరేట్ దళారీలకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ నిరసన కాక తగలక తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తన మొండివైఖరిని వీడి, కార్మిక-రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో ఢిల్లీ పీఠాన్ని కదిలించేలా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ మహా నిరసన కార్యక్రమంలో నిరుపేద కూలీలు, కార్మికులు, రైతు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆక్రోశాన్ని, ఐక్యతను చాటిచెప్పారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి

**పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే**

**–ఐజేయూ నియోజకవర్గ సమావేశం**

**సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి**

**రామచంద్రాపురం: ఆగస్టు 10 (వుదయం )**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే–ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే–ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైనకార్యాచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే–ఐజేయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు.

## అమ్మవారి ఆశీస్సులతో తాండూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి:

**తాండూరు ఆగస్టు 10 వుదయం ప్రతినిధి (వికారాబాద్ జిల్లా):**

తాండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించిన "శ్రీకాళికాదేవి బోనాల జాతర" మహోత్సవాల్లో సోమవారం తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బి.ఎం.ఆర్ కి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళికా దేవి అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవలో స్వయంగా పాల్గొని స్వామి/అమ్మవారి మోసే భాగ్యాన్ని పొంది, బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "అమ్మవారి ఆశీర్వాదంతో తాండూరు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో సుభిక్షంగా ఉండాలి. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించాను."ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జర్నలిస్టు కుంభాల రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వుదయం, దుబ్బాక ఆగస్టు 10**

**- కుంభాల రాజవ్వ మృతి బాధాకరం**

**- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**- మానవతకు మారుపేరుగా నిలిచిన రాజవ్వ సేవలు మరువలేనివి**

జర్నలిస్టు కుంభాల రవీందర్ తల్లి కుంభాల రాజవ్వ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తీవ్ర సంతాపం వ్యక్తం



చేశారు. సోమవారం దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామంలోని కుంభాల రవీందర్ నివాసానికి చేరుకున్న బక్కి వెంకటయ్య, కుంభాల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. కుంభాల రాజవ్వ మానవతకు మరో పేరుగా నిలిచిన గొప్ప మనసున్న మహిళ అని కొనియాడారు. జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడారని, కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. తన జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారని తెలిపారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన అనంతరం కుంభాల రాజవ్వ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ముఖ్యంగా తల్లి మృతితో కుంభాల రవీందర్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోవడం కలచివేసిందన్నారు. రాజవ్వ తన మంచి మనసు, ఆప్యాయత, సేవాభావంతో గ్రామ ప్రజలతో పాటు పరిచయస్తులందరి మన్ననలు పొందారని తెలిపారు. తల్లిని కోల్పోవడం జీవితంలో పూడ్చలేని లోటని, అయితే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండి ఆమె జ్ఞాపకాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని బక్కి వెంకటయ్య సూచించారు. ఈ విషాద సమయంలో కుంభాల కుటుంబానికి తనతో పాటు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కుంభాల రాజవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమురె నరేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పరశ దేవరాజు, సర్పంచుల ఫోరం కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగురపు బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లచ్చమ్మగారి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కరికే భాస్కర్, జర్నలిస్టు బండ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు ముత్యంపేట పర్వతాలు, శెట్టి కృష్ణమరాజు, బెస్త పోలీస్ రాజు, బొంగారం వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు బండ అనిల్, కమ్మరి శ్రీనివాస్, వనం కనకయ్య, బండ హనుమంతు, మాద అశోక్, అలుగుల ప్రకాష్, బండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.అలాగే కన్జ్యూమర్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం, కవి గాయకులు కమ్మర్ నరసింహులు, బండమీది మల్లయ్య, కన్జ్యూమర్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు నెల్లుట్ల నరసవ్వ, మహిళా కార్యదర్శి సంధిరెడ్డి శంకరవ్వ, దుబ్బాక పరుశరాములు, శివవ్వ, కనుకయ్య తదితరులు కుంభాల కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుంభాల రాజవ్వ మృతి పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కామారెడ్డిలో "హర్ ఘర్ తిరంగా"

**ప్రతి ఇంటి పై జాతీయ జండా ఎగరవేయాలి**

**కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్**



**కామారెడ్డి, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి):**

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై సోమవారం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలపై సాధించిన స్వాతంత్ర్యాన్ని నేటి తరం వారికి గుర్తు చేస్తూ రెపరెపలాడే జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జండా ఆవిష్కరణ చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలని అన్నారు.

## వరికి బదులు రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**రైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు**

**ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి):**

ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో, రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో సుమారు 3 లక్షల 44 ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని, అన్ని పంటలూ కలిపి ఇప్పటివరకు 2 లక్షల 86 వేల ఎకరాల్లో సాగు ప్రారంభమైందని తెలిపారు. ఇందులో కేవలం వరి మాత్రమే 2 లక్షల 21 వేల ఎకరాల్లో నాట్లు వేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో మిగతా సాగు భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని కోరారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గే అవకాశం ఉందని, ఇప్పటికీ భూగర్భ జలాలు ఆశాజనకంగా లేవని, చెరువులు కుంటల్లో నీరు అంతంత మాత్రమే ఉండడం వల్ల వరి సాగు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అందువల్ల వరికి బదులుగా పప్పు దినుసులు, నూనె గింజలు, తృణ ధాన్యాలు వంటివి సాగు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని పండించవచ్చని, వీటికి మార్కెట్లో డిమాండ్ తో పాటు ధర కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొత్తం మొక్కజొన్న పంటను రైతుల నుండి ప్రభుత్వం విజయవంతంగా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన వాతావరణ పరిస్థితులు, విత్తనాల నిల్వ, నేల రకం తదితర సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఆవశ్యకతను రైతులకు వివరించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు అన్ని విధాల వ్యవసాయ అధికారులు సహకరిస్తారని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

## 1990 బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లకు ASIలుగా పదోన్నతి

**పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించిన**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS**



**నిర్మల్ జిల్లా 10 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ASI)లుగా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన వారిలో HC 1285 ఎస్.ఎస్. చంద్రప్రకాష్ – మామడ పోలీస్ స్టేషన్, HC 547 ఎస్. చంద్రశేఖర్ – నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్, HC 448 ఏ. సాయన్న – సోన్ పోలీస్ స్టేషన్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారు పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలను ఎస్పీ గారు అభినందించారు.పదోన్నతి అనేది సిబ్బంది కృషి, అంకితభావానికి గుర్తింపుగా భావించాలని, నూతన హోదాలో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారితో పాటు భైంసా ASP సాయి కిరణ్, IPS గారు పాల్గొని పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.

## నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు భరోసా...

**పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ.. పుస్తకాలు**

**ఆగస్టు 20 నుంచి రెండు నెలల పాటు శిక్షణ**

**ప్రభుత్వ విద్యార్థులకు ఇస్కాన్ ద్వారా టిఫిన్, మధ్యాహ్న భోజనం**

**కాంగ్రెస్ కార్పొరేటర్లు పార్టీని వీడుతారన్న ప్రచారం అవాస్తవం**

**మంచిర్యాల ప్రజలకు రేపటి నుంచి తాగునీటి సరఫరా:**

**ఎమ్మెల్యే వెల్లడి**



మంచిర్యాల/ఆగస్టు 10(వుదయం ప్రతినిధి)మంచిర్యాల నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు మంచిర్యాల నియోజకవర్గంలో పోలీస్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

**7,437 పోలీస్ ఉద్యోగాలు..**

యువతకు పిలుపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలైలో నిరుద్యోగులకు శుభవార్తగా 7,437 పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన యువత ఈ ఉద్యోగాలకు దరఖాస్తు ప్రక్రియను ఈనెల 16వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

**ఆగస్టు 20 నుంచి ఉచిత శిక్షణ**

పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న యువత కోసం మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర్లు థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న టీటీడీ మండపంలో ఆగస్టు 20 నుంచి రెండు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తన తండ్రి స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, అభ్యర్థులకు శిక్షణతో పాటు పుస్తకాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తామని చెప్పారు.

**ప్రభుత్వ విద్యార్థులకు టిఫిన్..**

మధ్యాహ్న భోజనంమంచిర్యాల కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్) ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గానికి ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తొలుత టిఫిన్ పంపిణీ ప్రారంభిస్తామని, అనంతరం దసరా వరకు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తామని చెప్పారు. దసరా తర్వాత ఈ కార్యక్రమాన్ని చెన్నూరులో అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మినహా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు ఈ భోజనం, టిఫిన్ పథకం వర్తిస్తుందని వివరించారు.

**కాంగ్రెస్‌లో విభేదాల ప్రచారం అవాస్తవం**

కాంగ్రెస్ కార్పొరేటర్లు తనను విడిచి వెళ్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. పార్టీలో విభేదాలు ఉన్నట్లు ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**రేపటి నుంచి మంచిర్యాలకు తాగునీరు**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు రేపటి నుంచి తాగునీటి సరఫరా ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలతతో పాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన నాగపూరి చందు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం:

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన నాగపూరి చందు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచికల్పేట్ మండలం మొట్లగూడ వద్ద కరెంటు పోల్ పై పనిచేస్తున్న నాగపూరి చందు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడం బాధాకరమైన విషయమని తెలియజేశారు. వారి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున రూ. 25 లక్షల నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని, పెన్షన్ తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని తెలియజేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.


## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం:కలెక్టర్



**ఆదిలాబాద్, ఆగస్టు 10 :**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రముఖ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS)లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు TASK, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మెగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ఆదిలాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డ్రైవ్ జరుగుతుందని పేర్కొన్నారు. 2024, 2025, 2026 సంవత్సరాల్లో BA, B.Com, B.Sc డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా 2026లో పూర్తి చేయనున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.అభ్యర్థులు ముందస్తుగా అధికారిక ప్రకటనలోని QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాలకు 9502786438, 9849913061 నంబర్లను లేదా జిల్లా ఉపాధి కల్పనా అధికారిని సంప్రదించాలని తెలిపారు.కావాలంటే దీనికి ఇంకా ఆకట్టుకునే 5 పత్రికా హెడ్డింగ్స్ కూడా ఇస్తాను.

## అవగాహన పెంచుకో.. ఆసరా అందుకో...






**జగిత్యాల ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి)**

దేశంలోని అసంఘీటిత కార్మికులకు వృద్ధాప్యంలో సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది వారికి ఆర్థిక భరోసా కల్పించేలా రెండు పథకాలను అమలు చేస్తోంది అవే ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన (పిఎం ఎస్ వై ఎం) ప్రధాన మంత్రి జాతీయ పింఛన్ పథకం (పిఎం ఎన్ పి ఎస్) అయితే వీటి పై అవగాహన లేక సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ కార్మికుల సమాచారం కోసం ఇలా వివరించారు.

**ఏ పథకం ఎవరికంటే...**

***పిఎం ఎస్ వై ఎం**

భవన నిర్మాణ కార్మికులు వ్యవసాయ కూలీలు రిక్షా తొక్కే వారు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇటుక బట్టీల్లో పని చేసే వారు చేనేత కార్మికులు చర్మకారులు ఇతర చేతి వృత్తులవారు

**పి. ఎం. ఎస్. పి**

ఎస్వయం ఉపాధి పొందే వారు దుకాణదారులు ఆయిల్ మిల్లు వర్క్ షాప్ నిర్వాహకులు రిటైల్ వ్యాపారులు చిన్న హోటల్లు నడిపెంచే వారు జిల్లాలో మొత్తం అసంగిటిత రంగ కార్మికులు 1.18 లక్షల మంది ఉండగా ఈ పథకాల్లో చేరింది కేవలం 16 వేల మంది మాత్రమే ఈ పథకాల్లో చేరే కార్మికులు వయసు ఆధారంగా నెలకు 55 రూపాయల నుంచి 200 రూపాయలు వరకు ప్రీమియం చెల్లించాలి ఎంత కట్టారో ఆదనంగా అంతే మొత్తం కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది 18 నుంచి 40 ఏళ్ల లోపు అసంఘీటిత కార్మికులు పథకాల్లో చేరేందుకు అర్హులు లబ్ధిదారులకు 60 ఏళ్ళు దాటిన తరువాత నెలకు 3 వేల రూపాయలు చెల్లిస్తారు మరణాంతరం జీవిత భాగస్వామికి 50 శాతం చెల్లిస్తారు ప్రీమియం కడుతున్న లబ్ధిదారులు చని పోతే వారి జీవిత భాగస్వాములు సభ్యులుగా కొనసాగవచ్చు. ఈ పథకాలను సద్వినియోగం చేసువాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఒక ప్రకటన లో కార్మికులను కోరారు.


## యూరియాపై అదనపు భారం.. రైతుల ఆవేదన

**మాల్‌తుమ్మెద సొసైటీలో సంచికి రూ.19 ట్రాన్స్‌పోర్ట్ చార్జీ**

**రూ.25 రవాణా ఖర్చులో రూ.19 రైతుల నుంచి వసూలు**

**అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**





**నాగిరెడ్డిపేట, వుదయం:**

మండలంలోని మాల్‌తుమ్మెద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా కొనుగోలు చేస్తున్న రైతులపై అదనపు భారం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా బుక్ చేసుకుని సొసైటీకి వెళ్లి తీసుకునే సమయంలో ఒక్కో సంచికి రూ.19 చొప్పున ట్రాన్స్‌పోర్ట్ చార్జీగా అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. యూరియా ధరతో పాటు ఈ అదనపు మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుండటంతో రైతులపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సొసైటీకి లాభం లేదంటున్న సీఈఓదీనిపై మాల్‌తుమ్మెద సొసైటీ సీఈఓ సందీప్‌ను వివరణ కోరగా.. యూరియా సంచిని రూ.266 కు విక్రయించాల్సి ఉండగా, రవాణా ఖర్చులతో కలిపి ప్రస్తుతం రూ.290కు విక్రయిస్తున్నామని తెలిపారు. కామారెడ్డి నుంచి యూరియా తీసుకువచ్చే సమయంలో ఒక్కో సంచికి సుమారు రూ.25 రవాణా ఖర్చు అవుతుందని, ఇందులో రూ.6ను సొసైటీ భరిస్తుండగా, మిగిలిన రూ.19ను రైతుల నుంచి ట్రాన్స్‌పోర్ట్ చార్జీగా వసూలు చేస్తున్నామని చెప్పారు. ఈ మొత్తంలో సొసైటీకి ఎలాంటి లాభం లేదని సీఈఓ సందీప్ స్పష్టం చేశారు.రైతులపై అదనపు భారంయూరియా కోసం ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఒక్కో సంచికి అదనంగా రూ.19 చెల్లించాల్సి రావడం బాధాకరమని రైతులు అంటున్నారు. రైతే రాజు, దేశానికి వెన్నెముకగా ఉన్న రైతుపై అదనపు భారం పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యూరియా ధరతో పాటు రవాణా చార్జీల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారుల స్పందన కోరుతున్న రైతులుయూరియా విక్రయ ధర, రవాణా చార్జీలపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రవాణా ఖర్చుల భారం రైతులపై పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై అధికారులు స్పందించి రైతులకు న్యాయంచేయాలని కోరుతున్నారు.

## జెండా చౌరస్తాలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం!

**ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం..**

**'భారత్ మాతాకీ జై' నినాదాలతో మార్మోగిన పెద్దపల్లి**



**పెద్దపల్లి, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి)**

దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పెద్దపల్లి పట్టణంలో ఘనంగా జరిగింది. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు.బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఆర్మీ అధికారి మేకల విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేయడంతో జెండా చౌరస్తా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశభక్తి, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడంతో పాటు త్రివర్ణ పతాకంపై గౌరవం, దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.ప్రతి ఒక్కరూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వాములై జాతీయ జెండా గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు. దేశం కోసం సేవలందించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యతకు కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగర్ సతీష్, తిరంగా యాత్ర కో-కన్వీనర్ కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, గుడ్ల సతీష్, మహంత కృష్ణ, బొడ్డుపల్లి కుమార్, అఖిల్, మధుకర్, హరీష్, పోగుల రాజు, మంతెన కృష్ణ, మహేష్, శ్రావణ్, రమేష్, శివసాయి, సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**త్రివర్ణ పతాకాల పంపిణీ కార్యక్రమంలో**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**



**నిజామాబాద్, వుదయం,ఆగస్ట్ 11:**

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని బస్ స్టాండ్ వద్ద త్రివర్ణ పతకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి సంవత్సరం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం స్వాతంత్ర దినోత్సవం ఒక్కరోజు జెండా ఎగురవేయడమే కాకుండా ఇంటిపై నిత్యం రెపరెపలాడాలన్నారు. అలాగే ఈ నెల 14న జరిగే తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీ నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## మాడిపోయిన రోటీలు.. స్విగ్గీలో ఆర్డర్ చేస్తే ఇదేనా నాణ్యత?



- **హైదరాబాద్ ఫ్లేవర్ హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేపట్టాలని డిమాండ్**

**సంగారెడ్డివుదయం :**

సంగారెడ్డి పట్టణంలోని కొన్ని హోటళ్ల లో ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సంగారెడ్డి పట్టణానికి చెందిన టీచర్ అడివప్ప స్విగ్గీ ద్వారా రోటీలు ఆర్డర్ చేయగా.. హైదరాబాద్ ఫ్లేవర్ హోటల్ నుంచి పంపించిన రోటీలు పూర్తిగా మాడిపోయి, నాణ్యతకు ఏమాత్రం అనుకూలంగా లేని విధంగా ఉన్నాయని తెలిపారు. ఆహారాన్ని పరిశీలించిన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ద్వారా ఆహారం ఆర్డర్ చేసే వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించాల్సిన బాధ్యత హోటళ్లపై ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రత్యేకంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల ద్వారా సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ

**పటాన్చెరు (వుదయం):**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీఅవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటంఆధారిత ఫ్రేమ్ వర్కులపై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సిద్ధాంత వ్యాసం, భారీస్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్‌అవేర్ రౌటింగ్, నెట్ వర్కు పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు.ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్‌లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్‌ఫాగ్‌క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం,



లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్కు జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు.ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు.ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తపరిచారు.డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేదరికం విజయానికి అడ్డు కాదు

- **మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్**
- **గురుకుల టాపర్స్‌కు ఘన సన్మానం**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 10 (వుదయం బ్యూరో)**

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలోని స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ భవనం-327లో మహాత్మ జ్యోతిబాపూలే చారిటబుల్ ట్రస్ట్, బీసీ టీచర్స్ అసోసియేషన్, బీసీ ఎంప్లాయిస్ యూనియన్, క్లాస్మేట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్‌లో 990+ మార్కులు సాధించిన వారు ఎస్. సాయి లహరి కల్వకుర్తి, పి. ఐశ్వర్య పెద్దకొత్తపల్లి, ఎల్. మోక్ష జంగారెడ్డిపల్లి, పి. జోష్నా యంగంపల్లి, డి. పల్లవి వెంకటాపూర్, ఎస్. శ్రీనిధి జంగారెడ్డిపల్లిఎస్ఎస్సిలో 585+ మార్కులు సాధించిన వారు జె. హారిక పెద్దగూడెం, ఎస్. సాయికిరెడ్డి మాచినేనిపల్లి, ఎం. ప్రణతి మాదారం, ఎం. రిషిక పెద్దాపూర్, టీ. ఉమేష్ చంద్ర కొల్లాపూర్, కే. ఆనంద్ నీలాహాలి, ఏ. మానస మేడపల్లి, వనపర్తివిద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, మెమెంటోలు అందజేశారు.మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ మాట్లాడుతూ పేదరికం విజయానికి అడ్డు కాదని, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని, ఇకపై విద్యార్థుల సమక్షంలోనే



నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు చదువు, కెరీర్ విషయంలో అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.సీనియర్ లెక్చరర్ మాసయ్య, ట్రస్ట్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య, బీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని సుబ్బయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో విజయ్ కుమార్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నారాయణ గౌడ్, క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, బీసీటీఏ జిల్లా అధ్యక్షుడు సి. భాస్కర్, డీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు సోమశిల, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- **పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**

**సిద్దిపేట, సిద్దిపేట ప్రతినిధి:**



సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోమవారం పర్యటించి పారిశుధ్యం, డ్రైనేజీ, నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రంతో కలిసి జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కమిషనర్ మల్లికార్జున్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు పిచికారీ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం 3వ వార్డు రంగధాంపల్లిలోని బతుకమ్మ కుంటను పరిశీలించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నీరు కుంటలో కలుస్తుండటంతో నీరు కలుషితమవుతోందని స్థానికులు ఫిర్యాదు చేయగా, సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో అనుమతులకు విరుద్ధంగా నూతన ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు.మంజూరైన అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని ఇంటి యజమానులను ఆదేశించారు.పట్టణంలో పారిశుధ్యం, ప్రజా సమస్యలు, అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వంగ తిరుమల్ రెడ్డి, ముత్యల కనకయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, ఆగస్టు 10:వుదయం:**

సంగారెడ్డి పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ.జగ్గారెడ్డి కలిసి పరిశీలించారు.ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా సభలు, కార్యక్రమాలు నిర్వహించనున్న అంబేద్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను వారు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా సంబంధిత



ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులు, ఆర్డీఓ మున్సిపల్ కమిషనర్ తాసిల్దారు పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పథకం ద్వారా అర్హులకు పింఛన్ మంజూరు

**కోహీర్ ఆగస్టు 10 ( వుదయం ప్రతినిధి )**

కోహీర్ మండలం ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమాకంగా చేపడుతున్న చేయుత పథకం ద్వారా వివిధ కేటగిరి అర్హులకు వివిధ రకాలుగా ఆసరా డబ్బులను ప్రతి నెల అందిస్తున్నది. ఆయా రకాల కేటగిరి అర్హులకు వాటి సర్టిఫికెట్ లు అమలు పరుస్తాన్న చేయత పథకం ద్వారా అందించే వివరాలు ఈ క్రింది విదంగా. ఉన్నాయి.రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివిధ కేటగిరీలు, వాటి అర్హతలు మరియు అవసరమైన పత్రాల వివరాలను అధికారులు స్పష్టం చేశారు. దివ్యాంగులు మరియు వివిధ వృత్తుల వారికి భరోసా కల్పించేలా ఈ పథకాలు అమలవుతున్నాయి. 18 సంవత్సరాలు దాటిన వితంతువులు ఈ పింఛనుకు అర్హులు కాగా, వారికి నెలకు ₹2,016 లభిస్తుంది. ఈ పింఛను దరఖాస్తుకు తప్పనిసరిగా భర్త మరణ ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. 18 ఏళ్లు పైబడిన విడాకులు పొందిన లేదా భర్తకు దూరంగా ఉంటున్న మహిళలు దీనికి అర్హులు.వివాహం కాని మహిళల , గ్రామీణ ప్రాంతాల్లో 30 ఏళ్లు పైబడిన వారు ఈ నెలకు ₹2,016 పింఛను పొందుతారు.దీనికోసం స్థానిక అధికారులు ఇచ్చే ధృవీకరణ పత్రం లేదా విడాకుల సర్టిఫికెట్ అవసరమవుతుంది.దివ్యాంగులకు నెలకు ₹4,016 సహాయం అందజేస్తున్నారు.

ఈ పింఛనుకు ఎలాంటి వయస్సు పరిమితి లేదు; కనీసం 40% పైగా వైకల్యం ఉన్నవారు దీనికి అర్హులు.




దరఖాస్తుదారులు సదరం.లేదా యూడి ఐ డి డిజిటల్ సర్టిఫికెట్ కలిగి ఉండటం తప్పనిసరి. 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు నెలకు ₹2,016 చొప్పున ఆర్థిక సాయం అందుతుంది.

అబ్కారీ శాఖ (ప్రోహిబిషన్ & ఎక్సైజ్ డిపాట్ ) సర్టిఫికెట్ మరియు స్థానిక సంఘత్యం ధృవీకరణ పత్రం అవసరం 50 సంవత్సరాలు పైబడిన చేనేత, చేతి వృత్తిదారులకు ₹2,016 పింఛను ఇస్తున్నారు.దీనికి చేతివృత్తి శాఖ (హ్యాండ్లూమ్స్ & టెక్స్‌టైల్స్ డిపాట్ ) నుండి పొందిన సర్టిఫికెట్‌ను ఆధారంగా స్వీకరిస్తారు. దీనికి అనుగుణంగా సంబంధించిన పత్రాలు సంబంధించిన అధికారులు అందజేసి చేయూత ఆసరా పింఛన్ పొందాలని. సంబంధింత, అధికారులు కోరారు.

## జాతీయ జెండా మన గర్వం, మన బాధ్యత



**ఊర్కొండ న్యూస్ 10 వుదయం ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటుదాం. మన త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా మాత్రమే కాదుఅదిమనస్వాతంత్ర్యానికి ప్రతీక, మన ఐక్యతకు చిహ్నం, మన దేశ గౌరవానికి ప్రతిరూపం.కాబట్టి ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ఈ జాతీయ వేడుకలో భాగస్వాములు కావాలని మనస్పూర్తిగా కోరుతు బీజేపీ రాష్ట్ర నాయకులుముచ్చర్ల జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## శృంగేరి శిబిరంలో ఉత్తమ ప్రతిభ

- **నాగర్‌కర్నూల్ పురోహితుడికి శృంగేరి పీఠాధిపతుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి):**



అద్వైత మత స్థాపనాచార్యులు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన శ్రీ శృంగేరి శారద పీఠ క్షేత్రం, కర్ణాటకలో ఇటీవల జరిగిన మూడు రోజుల పద్య రచన, సాహితీ మరియు పురోహిత శిక్షణా శిబిరంలో నాగర్‌కర్నూల్ కేంద్రానికి చెందిన అర్చక పురోహితులు బస్వోజు సాయి చంద్రకాంతాచార్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.శిబిరం ముగింపు కార్యక్రమంలో శృంగేరి పీఠాధిపతులు ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.సాయి చంద్రకాంతాచార్యులు మాట్లాడుతూ జగద్గురువుల ఆశీర్వాదంతో లభించిన ఈ గౌరవం తన జీవితంలోని మహద్భాగ్యమని, ఇది తన పూర్వజన్మ సుకృత ఫలమని తెలిపారు. శృంగేరి పీఠం నుంచి లభించిన శిక్షణ, మార్గదర్శనంతో ధార్మిక కార్యక్రమాలను మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## బుద్ధుల బిక్షపతి సేవలు అభినందనీయం

- **సొంత ఖర్చులతో దేవాలయాలకు పెయింటింగ్**

**వుదయం న్యూస్, శివ్వంపేట ఆగస్ట్ 9.:**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలో నేడు గ్రామ దేవతలకు తెలంగాణ సంస్కృతి. సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ. ఈ పండుగ పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయానికి. మరియు దుర్గమ్మ దేవాలయాలకు. ప్రముఖ సంఘ సేవకులు B.R.S. శివంపేట మండల ప్రచార కమిటీ కార్యదర్శి బుద్ధుల బిక్షపతి. తన సొంత కష్టార్జితంలో కొంత వేచించి గ్రామంలోని దేవాలయాలకు 31000వేల తో పెయింటింగ్ వేయించడం జరిగింది. అమ్మవారిని వేడుకుంటూ బోనాలకు విచ్చేస్తున్న అతిథులకు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ బిక్షపతి చేస్తున్న సేవలు అభినందనీయమని గ్రామం తరపున కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పేస్2 ద్వారా రైతులకు నీళ్లు అందించాలి

- **నీళ్లు ఉన్నా పంటలకు అందవు**
- **కాంగ్రెస్ పాలనపై బీజేపీ నాయకులు ద్వాజం**
- **బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్ర విమర్శలు**

**చిన్నంబావి మండలం 10 ( వుదయం రిపోర్టర్ )**



చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జూరాల ఆయకట్టు రైతులకు జూరాల నీరు విడుదల చేయాలి, లేకపోతే చిన్నమారూర్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ దగ్గర జలదీక్ష కార్యక్రమం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేస్తామని బిజెపి పార్టీ నాయకులు హెచ్చరించారు. కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నా చిన్నంబావి మండల రైతుల పొలాలకు మాత్రం సాగునీరు అందడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒకవైపు కృష్ణమ్మలో నీరు సమృద్ధిగా ఉంటే.. మరోవైపు రైతులు బోర్లకు కిరాయిలు చెల్లించి పంటలను కాపాడుకునే దుస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీళ్లు ఉన్నాయి, పంప్‌హౌస్‌లు ఉన్నాయి, కాలువలు ఉన్నాయి, కానీ రైతుల పొలాలకు నీళ్లు మాత్రం రావడం లేదు. మరి ఈ ప్రభుత్వంలో నీళ్లు ఎక్కడికి వెళ్తున్నాయి. అంటూ మల్లయ్య ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రచారం ఘనం పొలాల్లో నీరు శూన్యం. ఫేజ్-1 పంప్‌హౌస్‌కు నీళ్లు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని విమర్శించారు. పెద్దమారూర్, చిన్నమారూర్ ప్రాంతాలకు కాలువ ద్వారా సక్రమంగా నీరు అందిస్తే రెండు మోటార్లతోనే సుమారు 15 క్యూసెక్కుల నీరు అందే అవకాశం ఉందన్నారు. నాలుగు పెద్ద మోటార్లు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే మరింత ఎక్కువ నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మాత్రం కనీస స్థాయిలో కూడా నీరు అందడం లేదని ఆరోపించారు. 200 క్యూసెక్కుల నీరు వెళ్లాల్సిన కాలువలో 15 క్యూసెక్కుల నీరు కూడా సక్రమంగా పారకపోతే రైతులు ఎవరిని ఆశ్రయించాలి అని ప్రశ్నించారు. ఫేజ్-2 పై ప్రభుత్వ అధికారులు మరియు అధికార పార్టీ రాజకీయ నాయకులు ఎందుకు మౌనం ఫేజ్-2 పంప్‌హౌస్‌లో కాపర్ వైర్ చోరీ జరిగి చాలా కాలమైనా దొంగలను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మల్లయ్య ఆరోపించారు. తాను పంప్‌హౌస్‌ను సందర్శించి ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తెస్తామని అధికారులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్ తెస్తాం, నీళ్లు ఇస్తాం, సమస్య పరిష్కరిస్తాం, అంటూ మాటలు చెబుతున్నారు. కానీ రైతు పొలంలో మాత్రం ఒక్క చుక్క నీరు కనిపించడం లేదు అని విమర్శించారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయి. కాలువలకు నీరు వస్తే భూగర్భజలాలు కూడా మెరుగుపడి బోర్లలో నీటి లభ్యత పెరుగుతుందని, మండలంలోని గ్రామాలకు తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారం అవుతుందని అన్నారు. కనీసం జూరాల నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తీసుకొచ్చి రైతులకు విడుదల చేయాలని బీజేపీ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. జూరాల నీరు కాలువల్లోకి వస్తే చిన్నంబావి మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో సాగునీరు, తాగునీటి సమస్యలకు కొంతమేర ఉపశమనం లభిస్తుందని తెలిపారు. సింగోటం నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు లింక్ ఏర్పాటు చేసి నీటిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ మల్లయ్య తీవ్ర విమర్శలు చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని హామీలు ఇచ్చారని, కానీ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హామీల సంఖ్య చెప్పుకోవడంలో ముందున్నారు అమలు చేయడంలో మాత్రం వెనుకబడ్డారు. చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద పెద్ద ఎత్తున జలదీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కురువ చిన్న మల్లయ్య హెచ్చరించారు. రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదు. నీళ్లు రైతు హక్కు హామీ కాదు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు.

## రాహుల్ సభ సక్సెస్.. నాపై పీడీ యాక్ట్‌కు కుట్ర

- **హరీశ్‌రావు రాజకీయ వ్యూహంతోనే నన్ను టార్గెట్ చేశారు**
- **ఇన్నాళ్లూ గుండెల్లో దాచుకున్న బాధను ఇప్పుడు బయటపెడుతున్నా: జగ్గారెడ్డి**

**సంగారెడ్డివుదయం :**

2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ విజయవంతం కావడంతో తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి మంత్రి హరీశ్‌రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల ముగింపు సమావేశంలో ఆయన తనపై గతంలో జరిగిన పరిణామాలను వివరించారు .2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ కాలేజీని అప్పటి మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. పోలీసులు కూడా తనపై పీడీ యాక్ట్ కింద కేసు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని ఆరోపించారు."ఇన్నాళ్లూ నా ఆట, పాటలనే చూశారు.. కానీ నేను పడిన బాధలు, ఆవేదన నాకు మాత్రమే తెలుసు. ఈ విషయాలను నా భార్యకు సైతం చెప్పలేదు. రాహుల్‌గాంధీకి కూడా చెప్పలేదు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా, సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతో ఇప్పుడు బయటపెడుతున్నా" అని జగ్గారెడ్డి అన్నారు.హరీశ్‌రావును తాను తప్పుపట్టడం లేదని, నిందలు వేయడం లేదని చెప్పారు. కేసీఆర్ సీరియస్ కావడంతో తనను రాజకీయంగా టార్గెట్ చేసే వ్యూహంలో భాగంగానే హరీశ్‌రావు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు."రివెంజ్ పాలిటిక్స్‌కు నేను



దూరంగా ఉంటా.. రియల్ పాలిటిక్స్ చేస్తా. నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు" అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.



## ఎత్తిపోతల్లో భారీ కుంభకోణం

- **భూ నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు**
- **రైతులకు అండగా బిజెపి ఉంటుంది**
- **బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత నాగురావ్ నామాజీ**

**నారాయణపేట, ఆగస్టు10 (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట .కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భారీ అవినీతి కుంభకోణం జరుగుతున్నదని భూ నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదని రైతులకు అండగా బిజెపి నిలబడుతుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ స్పష్టం చేశారు. నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ రైతులతో సోమవారం బిజెపి నాయకులు నాగు రావు నామాజీ,బిజెపి రాష్ట్ర నాయకులు పగుడా కుల శ్రీనివాసు లు,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు జిల్లానాయకులు సాయిబన్న,కిరణ్ ముఖా ముఖి కార్యక్రమం నిర్వ హించారు.బాధితుల రైతుల తో మాట్లాడి వారికి జరుగుతున్న అన్యాయంపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు జయమ్మ చెరువు ను సైతం పరిశీ లించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల కింద ఒక్క పేరపళ్ళ గ్రామంలోనే భారీ కుంభకోణం జరిగింద న్నారు. కుంభకోణం బయ టికి తీస్తామని,30 సార్లు సర్వే చేసిన రైతులకు ఎలాంటి లాభం చేకూర్చలే దని అన్నారు. సర్వే నంబర్ 11,92 ,87న భూమిలో ఎవ రెవరు కాస్తూలో ఉన్నారు. అధికారులు ఏమి పట్టించుకోవడం లేద న్నారు. రైతులు భూమి ఇస్తున్న అధికారులు పెడచె విన పెడుతున్నారన్నారు. 100 ఎకరాలకు కొత్త పాసు బుక్కులు వస్తున్నాయనీ దీంతో అసలైన రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు.ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరిగిన సహించేది లేదని స్పష్టం చేశారు. అన్యాయం జరిగితే బీజేపీ రైతులకు అండగా నిలుస్తుందని ఉద్యమి స్తుందనీ తెలిపారు.101 సర్వేలో పరిస్థితి ఏమిటి ?సీఎం జిల్లా అయినా రైతు లకు పెద్ద ఎత్తున మోసం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్ర మే పంట నష్టం ఇస్తున్నారు.రాజకీయ నాయకుల మాటలు అధికారులు వింటే గతంలో ఆర్డీవోకు పట్టిన గతే పట్టిస్తామని హెచ్చరించారు.ఈ అవినీ తిపై చర్యలు తీసుకోవాల ని,రైతులకు న్యాయం చేయాలని 20 రోజుల్లో అధికారుల్లో చలనం లేకపోతే బిజెపి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని స్పష్టం చేశారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వెల్దండ ఆగస్టు 10 (వు దయం)**

హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న వెల్దండ మండల కేంద్రంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించారు అనంతరం చికిత్స పొందుతున్న వారికి 10000 ఆర్థిక సాయం అందజేశారు మార్కెట్ చైర్మన్ ఉమా మలిలా సంజీవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, తదితరులు ఉన్నారు

## గుండ్లపల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండగ



- **ముఖ్య అతిథులుగా నర్సాపురం మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి....**

**వుదయం న్యూస్, శివ్వంపేట ఆగస్ట్ 10:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో నేడు ఘనంగా బోనాల పండగ ఉత్సవాలు నిర్వహించారు. ఇట్టి వేడుకలకు నర్సాపూర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి. సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతికగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని. ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు . ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని తెలిపారు . మాజీ సర్పంచ్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి. మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్. సీనియర్ వార్డ్ మెంబర్ బోళ్ల సదానంద్ ముదిరాజ్. గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్. చిట్టబోయిన మహేందర్ యాదవ్. బజారి మహేందర్ రెడ్డి. సత్యనారాయణ గౌడ్. రవి ముదిరాజ్. బోయిని సత్యనారాయణ. జి లక్ష్మీనారాయణ. ఎం అశోక్. ప్రభు గౌడ్. తదితరు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి



**వుదయం మనూరు**

మానూర్ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను *నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కొబ్బరికాయ కొట్టి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దిగంబర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, వెంకట్ రావు గ్రామ ఉప సర్పంచ్,బాలాజీ రావు,దొండి రావు,ఆకాష్ పాటిల్ మానూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉపాధి హామీ అధికారులు, గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి పారాయణంతో మార్మోగిన మహంకాళి అమ్మవారి ఆలయం

## -150 మంది వైశ్య మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధనలు.



వేములవాడ, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న బోనాల జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి విశేష అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం వికాస తరంగిణి వైశ్య మహిళా బృందం ఆధ్వర్యంలో సుమారు 150 మంది మహిళలు భక్తి పారాయణం,ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, పారాయణాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బోనాల మహోత్సవాల సందర్భంగా వేములవాడతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,ఆరాధనలు నిర్వహించడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసింది. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం అమ్మవారు శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఆలయంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు, పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన పెంచుకో.. ఆసరా అందుకో...



జగిత్యాల ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) దేశంలోని అసంఘీటిత కార్మికులకు వృద్ధాప్యంలో సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది వారికి ఆర్థిక భరోసా కల్పించేలా రెండు పథకాలను అమలు చేస్తోంది అవే ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన (పిఎం ఎస్ వై ఎం) ప్రధాన మంత్రి జాతీయ పింఛన్ పథకం (పిఎం ఎన్ పి ఎస్) అయితే వీటి పై అవగాహన లేక సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ కార్మికుల సమాచారం కోసం ఇలా వివరించారు

ఏ పథకం ఎవరికంటే... లిపిఎం ఎస్ వై ఎం

భవన నిర్మాణ కార్మికులు వ్యవసాయ కూలీలు రిక్షా తొక్కే వారు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇటుక బట్టీల్లో పని చేసే వారు చేనేత కార్మికులు చర్మకారులు ఇతర చేతి వృత్తులవారు

పి. ఎం. ఎస్. పి ఎస్

స్వయం ఉపాధి పొందే వారు దుకాణ దారులు ఆయిల్ మిల్లు వర్క్ షాప్ నిర్వాహకులు రిటైల్ వ్యాపారులు చిన్న హోటల్లు నడిపెంచే వారు జిల్లాలో మొత్తం అసంగిటిత రంగ కార్మికులు 1.18 లక్షల మంది ఉండగా ఈ పథకాల్లో చేరింది కేవలం 16 వేల మంది మాత్రమే ఈ పథకాల్లో చేరే కార్మికులు వయసు ఆధారంగా నెలకు 55 రూపాయల నుంచి 200 రూపాయలు వరకు ప్రీమియం చెల్లించాలి ఎంత కట్టారో ఆదనంగా అంతే మొత్తం కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది 18 నుంచి 40 ఏళ్ల లోపు అసంఘీటిత కార్మికులు పథకాల్లో చేరేందుకు అర్హులు లబ్ధిదారులకు 60 ఏళ్ళు దాటిన తరువాత నెలకు 3 వేల రూపాయలు చెల్లిస్తారు మరణాంతరం జీవిత భాగస్వామికి 50 శాతం చెల్లిస్తారు ప్రీమియం కడుతున్న లబ్ధిదారులు చని పోతే వారి జీవిత బాగస్వాములు సభ్యులుగా కొనసాగవచ్చు ఈ పథకాలను సద్వినియోగం చేసువాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఒక ప్రకటన లో కార్మికులను కోరారు

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా...



మెట్ పల్లి ఆగస్టు 10 (వుదయం విలేకరి) తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్ పల్లి లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రైసోద్దీన్ అద్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ -20 పెట్రోల్లో ఇథనాల్ కలిపే బిల్ వెంటనే రద్దు చేయాలని దీని వలన మధ్య తరగతి ప్రజలు చాల నష్టపోతున్నారని పెట్రోల్ వాహనాలు మైలేజ్ తక్కువ రావడమే కాకుండా ఇంజన్ పాడయ్యే అవకాశం ఎక్కువుందని దీని వలన దిగువ మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్ట పోతారని వాహనాల్లో పోసే పెట్రోల్ పరిమాణం తగ్గినప్పుడు ధర ఎందుకు తగ్గట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు అదే విదంగా పేద ప్రజలకి సేవ చేసే స్వచ్ఛంద సంస్థలకి అవని పాశంగా ఎఫ్ సి ఆర్ ఏ-2026 విదేశీ విరాళాల నియంత్రణ చట్టం -2026 బిల్ ఉందని ముక్యంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రశ్నించే స్వచ్ఛంద సంస్థలని టార్గెట్ చేసుకున్నట్లు ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ నవీన్ జిల్లా స్పోక్ పర్సన్ జనరల్ సెక్రటరీ జిల్లా కార్యవర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి ఆశీస్సులతో తాండూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి

### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఆగస్టు 10 వుదయం ప్రతినిధి (వికారాబాద్ జిల్లా):తాండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించిన "శ్రీ కాళికా దేవి బోనాల జాతర" మహోత్సవాల్లో సోమవారం తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బి.ఎం.ఆర్ కి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.

?అనంతరం శ్రీ కాళికా దేవి అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవలో స్వయంగా పాల్గొని స్వామి/అమ్మవారి మోసే భాగ్యాన్ని పొంది, బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములయ్యారు.

? అనంతరం ఆయన మాట్లాడుతూ

?"అమ్మవారి ఆశీర్వాదంతో తాండూరు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో సుభిక్షంగా ఉండాలి. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించాను."

?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ కు 50 లక్షల చెక్కు..



కోరుట్ల ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎండి మాదర్ కు ఆర్టీసీ యాజమాన్యం అండగా నిలిచింది యూబీఐ పథకం కింద ప్రమాద బీమా పరిహారంగా 50 లక్షల రూపాయల చెక్కును బాధితుడికి అందజేశారు కోరుట్ల డిపోకు చెందిన డ్రైవర్ ఎండి మాదర్ 9 10 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడి కాలు కోల్పోయారు ఈ నేపథ్యంలో యుబీఐ పథకం కింద లభించిన ప్రమాద బీమా ప్రయోజనంలో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం 50 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ మేరకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి యుబీఐ బ్యాంక్ సీజీఎం ఎం రవీంద్రబాబు డీజీఎం ఎన్ సత్యనారాయణ బాబ్జి ఏజీఎం రంజన్ కుమార్ మిశ్రా ఆధ్వర్యంలో బాధిత డ్రైవర్ ఎండి మాదర్ కు 50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈసందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు అనంతరం బాధితుడు మాట్లాడుతూ ప్రమాదంలో కాలు కోల్పోయిన తనకు యుబీఐ పథకం ద్వారా 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఆర్టీసీ యాజమాన్యానికి డ్రైవర్ ఎండి మాదర్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పి సోలోమన్ సిహెచ్ వెంకన్న ఎం రాజశేఖర్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు కోరుట్ల డిపో మేనేజర్ ఎన్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ.

## ..అర్ధరాత్రి ఇంటి బయట నిద్రిస్తున్న వృద్ధురాలే లక్ష్యంగా చోరీ

## .... ఘటనపై పోలీసుల దర్యాప్తు..



ముత్తారం ఆగష్టు 10 (వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. ఇంటి బయట నిద్రిస్తున్న 80 ఏళ్ల వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు సుమారు రెండు తులాల పుస్తెలతాడును అపహరించి పరారైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి (80) ఇంటి బయట నిద్రిస్తుండగా, ఆమె కుమారుడు బర్ల మొగిలి తన భార్యతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో ఇంటి బయట తలుపులకు గుర్తుతెలియని వ్యక్తులు బెడం వేసి, బయట నిద్రిస్తున్న లక్ష్మి మెడలోని పుస్తెలతాడును చాకచక్యంగా అపహరించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న ఎస్సై రవికుమార్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు సమాచారం. ఘటనపై దర్యాప్తు చేపట్టి చోరీకి పాల్పడిన వ్యక్తుల ఆచూకీ కోసం పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# జెండా చౌరస్తాలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం!

## ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం..

## 'భారత్ మాతాకీ జై' నినాదాలతో మార్మోగిన పెద్దపల్లి

పెద్దపల్లి, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి)
దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పెద్దపల్లి పట్టణంలో ఘనంగా జరిగింది. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఆర్మీ అధికారి మేకల విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేయడంతో జెండా చౌరస్తా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశభక్తి, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడంతో పాటు త్రివర్ణ పతాకంపై గౌరవం, దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వాములై జాతీయ జెండా గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు. దేశం కోసం సేవలందించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యతకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగర్ సతీష్, తిరంగా యాత్ర కో-కన్వీనర్ కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, గుడ్ల సతీష్, మహంత కృష్ణ, బొడ్డుపల్లి కుమార్, అఖిల్, మధుకర్, హరీష్, పోగుల రాజు, మంతెన కృష్ణ, మహేష్, శ్రావణ్, రమేష్, శివసాయి, సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమేశ్వరస్వామిని దర్శించుకున్న గాయని మంగ్లీ



వేములవాడ, ఆగస్టు 10 వుదయం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయాన్ని ప్రముఖ గాయని సత్యవతి రాథోడ్ (మంగ్లీ) సోమవారం దర్శించుకున్నారు,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేదపండితులు మంగ్లీకి వేదాశీర్వచనం అందజేశారు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామి, అమ్మవార్ల శేషవస్త్రంతో పాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు పేరుక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం




కరీంనగర్ ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి కరీంనగర్ మానకొండూర్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్లలో అవసరమైన మార్పులు, పోలింగ్ కేంద్రాల గదుల మార్పు, రెండు పోలింగ్ స్టేషన్లను ఒకే కేంద్రం పరిధిలోకి తీసుకురావడం వంటి వివిధ అంశాలను రాజకీయ ప్రతినిధుల సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల సౌలభ్యం దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ సాధారణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లయితే ఆ ఓటర్లను మరో పోలింగ్ స్టేషన్ పరిధిలో చేరుస్తామని తెలిపారు. అలాగే సౌకర్యాలు లేని శిథిలావస్థలో ఉన్న పోలింగ్ స్టేషన్లను మరోచోటికి మార్చడం, ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను మరో స్టేషన్లో కలపడం వంటి వాటికి ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పరిశీలన అనంతరం తదుపరి నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సందేహాల నివృత్తి కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగు సూచనలు చేశామని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ విచారించగా అంతా సజావుగానే సాగినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో జల కుమారి, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన చారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ ఇబ్రహీం, టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గోధుర్ లో షార్ట్ ఫిలిం షూటింగ్...



ఇబ్రహీంపట్నం ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో తాతా మనవడి నవ్వుల పల్లకి అనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ పార్ట్ 2 ప్రారంభమైంది నటీనటులు ప్రముఖ సినీ నటులు గోధుమ మురళి సినిమా ఆర్టిస్ట్ చంద్రశేఖర్ గౌడ్ కథ స్క్రీన్ పై డైరెక్షన్లో జరుగుతుంది నటీనటులు గంగాధర్ మాయ రుచిత జోగయ్య రహీం కథల్ నర్సయ్య గోధుర్ ఫేమ్ లలితమ్మ నరసవ్వ సాన్వి శ్రీజ కెమెరామెన్ గని పటేల్ దర్శకులు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ మొదటి ఎపిసోడ్ గతవారం క్రితం విడుదల అయిందని ఇది పార్ట్ 2 షూటింగ్ ప్రారంభమైంది ఇది ఇలా ఒక ఏడు నుంచి పది ఎపిసోడ్లు ఉంటాయని తెలియజేశారు పూర్తిగా ఒక కుటుంబ కథ ఆధారంగా నడిచే లఘు చిత్రం కొడుకు యొక్క చరిత్ర ఆ కొడుకు ఏ విధంగా ఉంటాడు ఆ కొడుకు చేసే పనులు దాని వల్ల కుటుంబానికి అయేటటువంటి బరువు భారాలు ఇవన్నీ కూడా ఏ విధంగా ఉంటాయి తర్వాత ఆ కుటుంబం ఏం జరుగుతుంది అనే కథ రూపంలో జరగడం ఉంటుందని తెలియజేశారు

# ఉచిత వైద్య శిబిరం...



మెట్ పల్లి ఆగస్టు 10 (వుదయం విలేకరి) మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మెట్పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు అధ్యక్షతన రేకుర్తి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ సభ్యులు జోగ నరేష్ తండ్రి క్రీస్తు శేషులు జోగ జనార్ధన్ స్మారకర్థం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు విచ్చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయ ఇవే కాకుండా గుండె వైద్య శిబిరాలు క్యాన్సర్ శిబిరాలు పేదలకు మరిన్ని చేస్తుందని ఈరోజు 150 మంది హాజరు కాగా 40 మందిని కంటి ఆపరేషన్లకు రేకుర్తి ఆసుపత్రి కి పంపామన్నారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ పేదల సేవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని వారి సేవలు పట్టణ గ్రామీణ ప్రజలు మరువమన్నారు అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మెట్పల్లి లయన్స్ క్లబ్ రాష్ట్రంలోనే సేవా కార్యక్రమాలలో మొదటి స్థానంలో ఉందని జిల్లాలో కూడా టాప్ ర్యాంకు సాధించిందని మెట్పల్లి పట్టణ గ్రామీణ ఫలితాల ప్రాంతాల్లో కూడా ఇటీవల కంటి శిబిరాలు క్యాన్సర్ శిబిరాలు గుండె శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాయని వీరి సేవలను పట్టణ గ్రామీణ ప్రజలు మరవరని సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నార రు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు సెక్రెటరీ బొమ్మల శివ ట్రెజర్ జోగా జగదీశ్వర్ కౌన్సిలర్ లు నునుగొండ నరేష్ గుడికందుల అజయ్ కాజా అజీముద్దీన్ దొంతుల ఆంజనేయులు బొమ్మల శంకర్ కోట విజయ్ కుమార్ జోగా నరేష్ ఆల్ రౌండర్ గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# పచ్చదనం వైపు బి.జి.వెంకటాపూర్ అడుగులు

## రోడ్డుకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభం

సిద్ధిపేట/జగదేవపూర్, ఆగస్టు 10 (వుదయం ప్రతినిధి) పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని హరిత వనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలం, వెంకటాపూర్ (బి.జి) గ్రామ పంచాయతీ పరిధిలో ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బి.జి.వెంకటాపూర్ నుండి మునిగడప వరకు రోడ్డుకు ఇరువైపులా గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ స్వయంగా మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పచ్చదనంతో నింపడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన గాలి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే ఈ ఉపాధి హామీ ఎవెన్యూ ప్లాంటేషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. "నేడు నాటిన ప్రతి మొక్క... రేపటి తరానికి మనం అందించే అమూల్యమైన బహుమతి" అని పేర్కొంటూ, నాటిన ప్రతి ఒక్క మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# చక్కని ఆరోగ్యం

## రాత్రి నిద్ర లేక.. ఉదయాన్నే ఇలా అవుతోందా?



రాత్రుళ్లు నిద్ర పట్టక మంచంపై అటూ ఇటూ దొర్లు తుంటారు కొందరు. ఆలస్యంగా పడుకోవడం వల్ల నిద్ర సరిపోలేదంటుంటారు మరికొందరు. అయితే ఇలా రాత్రి తగినంత సమయం నిద్ర పోకపోవడం వల్ల మరుసటి రోజు ఉదయం అలసట, నీరసం వేధించడం చాలామందిలో చూస్తుంటాం. ఇవే కాదు.. కొంతమం దిలో వికారం, వాంతులవడం కూడా జరుగుతుం టుంది. దీనివల్ల ఆ రోజంతా మరింత డల్‌గా అనిపి స్తుంది. మరి, నిద్రలేమికి, వికారానికి సంబంధం ఏంటి? ఈ అసౌకర్యం నుంచి బయటపడాలంటే ఏం చేయాలి? తెలుసుకుందాం రండి..

సాధారణంగా నిద్రలేమి జీవక్రియ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మెదడు, జీర్ణవ్యవస్థ, హార్మోన్ల పనితీరును దెబ్బతీస్తుందంటున్నారు. ఈ క్రమంలో వికారం, వాంతులు మొదలైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు.

రాత్రంతా నిద్ర పట్టకపోవడం వల్ల బెడ్‌పై అటూ ఇటూ దొర్లడం సహజం. తద్వారా శరీరంలో ఒత్తిడి హార్మోనైన కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా నాడీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు జీర్ణవ్యవస్థ పనితీరుకు ఆటంకం కలుగుతుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం అరగకపోవడం, కడుపు ఉబ్బరం.. వేధిస్తాయి. అంతిమంగా ఇది వికారం, వాంతులవడానికి దారితీస్తుందంటున్నారు నిపుణులు. నిద్ర లేమి కారణంగా శరీర సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా తల తిరగడం, వికారంగా అనిపించడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. రాత్రుళ్లు నిద్ర లేకపోవడం వల్ల కొన్నిసార్లు రక్తంలోని చక్కెర స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. తద్వారా నీరసంగా అనిపించడం, వణుకుతో పాటు వికారం, కొంతమందిలో వాంతులవడం కూడా గమనించచ్చంటున్నారు. అలాగే రాత్రుళ్లు నిద్ర లేకపోవడం వల్ల కొంతమందిలో మగతగా అనిపించడం, చిరాకు, ఏకాగ్రత లోపించడం, శక్తి స్థాయిలు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, తీపుమక పడడం.. వంటి లక్షణాల్ని గుర్తించచ్చని చెబుతున్నారు.

అయితే ఈ లక్షణాల నుంచి బయట పడాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా.. శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో ఎలాంటి అంతరాయాలై కుండా సుఖంగా నిద్రపోయేలా చూసుకోవాలి. ఇలాంటప్పుడే శరీరం తనను తాను రిపేర్ చేసుకొని తిరిగి కోలుకుంటుంది. తగినన్ని నీళ్లు తాగాలి. చక్కటి పోషకాహారం తీసుకోవాలి. సుఖనిద్రకు ప్రేరేపించేలా గోరువెచ్చటి పాలు, బాదం, కివీ, ఓట్‌మీల్.. వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కెఫీన్ అధికంగా ఉండే పదార్థాలకు దూరంగా ఉండాలి. ఒత్తిడిని దూరం చేసుకున్నప్పుడే సుఖంగా నిద్ర పడుతుంది. ఇందుకోసం యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు, పడుకునే ముందు గోరువెచ్చటి నీటితో స్నానం, వినసొంపైన సంగీతం వినడం.. వంటి అలవాట్లు మేలు చేస్తాయి. గ్యాడ్జెట్ల నుంచి వెలువడే నీలి కాంతి నిద్రకు ప్రేరేపించే మెలటోనిన్ హార్మోన్ విడుదలను అడ్డుకుంటుందట! ఫలితంగా నిద్రకు అంతరాయం కలిగే అవకాశం ఎక్కువంటున్నారు నిపుణులు. అందుకే పడుకునే ముందు గ్యాడ్జెట్లను దూరం పెట్టడం మంచిదని సూచిస్తున్నారు. వీటితో పాటు పడకగదిని ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవడం వల్ల కూడా సుఖ నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. అయితే ఇవన్నీ పాటించినా.. వికారం, వాంతులు తాలూకు లక్షణాలు తగ్గకపోవడం.. నిద్ర పట్టకపోవడం.. వంటివి గమనిస్తే ఆలస్యం చేయకుండా డాక్టర్ని సంప్రదించాలంటున్నారు నిపుణులు. తద్వారా అసలు సమస్యేంటో తెలుసుకొని తగిన చికిత్స తీసుకోవడం సులభమవుతుందంటున్నారు.

## గుండె ఆరోగ్యానికి అండ.. ద్రాక్ష..

ద్రాక్ష పండును పండ్ల రాణిగా పిలుస్తారు. రుచికరమైన తీపి, స్వల్ప పులుపు కలిగిన ఈ పండు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పచ్చ, ఎరుపు, నీలం, ఊదా, నలుపు వంటి వివిధ రంగుల్లో లభించే ద్రాక్షను ఎక్కువగా వైన్ తయారీలో ఉపయోగిస్తారు. మిగిలిన వాటిని నేరుగా పండ్లుగా లేదా ఎండు ద్రాక్ష తయారీలో వినియోగిస్తారు. ఏడాది పొడవునా మార్కెట్లో లభించే ఈ పండు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ద్రాక్షలో కెరోటినాయిడ్లు, పాలీఫినాల్స్ వంటి అనేక రకాల ఫైటోన్యూట్రియెంట్లు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర



కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని పరిశోధనల ప్రకారం ఇవి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడతాయని తేలింది. ముఖ్యంగా ద్రాక్షలో ఉండే రెస్వెరాట్రోల్ అనే పాలీఫినాల్ రక్తనాళాలను విస్తరింపజేసి రక్తప్రసరణను మెరుగుపరచడంలో, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ద్రాక్ష గింజలు, తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు అత్యధికంగా ఉంటాయని పరిశోధనలు వెల్లడించాయి. ద్రాక్షలోని రెస్వెరాట్రోల్ చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించడానికి తోడ్పడటంతోపాటు కొన్ని చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం బెంజాయిల్ పెరాక్సైడ్ అనే సాధారణ మొటిమల మందుతో కలిపి ఉపయోగించినప్పుడు రెస్వెరాట్రోల్ మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాపై ప్రభావవంతంగా పనిచేసినట్లు గుర్తించారు. 100 గ్రాముల ద్రాక్షలో సుమారు 191 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. పొటాషియం అధికంగా తీసుకోవడం, సోడియం వినియోగాన్ని తగ్గించడం వల్ల రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. పొటాషియం శరీరంలోని అదనపు సోడియం ప్రభావాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది. తక్కువ ఉప్పు, ఎక్కువ పొటాషియం ఉన్న ఆహారం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు.

## ఫోన్‌ను ఏయే ప్రదేశాల్లో ఉంచితే ఎలాంటి సమస్యలు వస్తాయి..



మొబైల్ ఫోన్ నేటి జీవితంలో విడదీయరాని భాగంగా మారింది. చాలా మంది ఫోన్‌ను ఎప్పుడూ తమ దగ్గరే ఉంచుకుంటారు. అయితే ఫోన్‌ను ఎక్కడ పడితే అక్కడ ఉంచడం ఆరోగ్యపరంగా, భద్రత పరంగా మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఫోన్‌ను ఉంచడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, మరికొన్ని సందర్భాల్లో ఫోన్‌కే నష్టం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. చార్జింగ్ చేస్తున్నప్పుడు చాలా మంది ఫోన్‌ను ఛార్జర్‌పైనే ఉంచుతారు. ఇది సురక్షితమైన అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే రాత్రంతా ఫోన్‌ను ఛార్జింగ్‌లో ఉంచడం వల్ల బ్యాటరీ సామర్థ్యం క్రమంగా తగ్గి, దీర్ఘకాలంలో దాని పనితీరు దెబ్బతినే అవకాశం ఉంటుంది. నిద్రపోయేటప్పుడు దిండు కింద ఫోన్ పెట్టుకోవడం కూడా మంచిది కాదు. ఫోన్‌కు నోటిఫికేషన్లు వచ్చినప్పుడు స్క్రీన్ వెలుగుతుంది. ఈ కాంతి మెలటోనిన్ అనే నిద్ర హార్మోన్ ఉత్పత్తిని ప్రభావితం చేసి, నిద్ర నాణ్యతను దెబ్బతీస్తుంది. చాలామంది సౌకర్యం కోసం ఫోన్‌ను వెనుక జేబులో పెట్టుకుంటారు. అయితే ఇలా ఉంచడం వల్ల ఫోన్‌ను కూర్చునేటప్పుడు పగలగొట్టే ప్రమాదం ఉంటుంది. అలాగే ఫోన్ జారిపోవడం లేదా పోయే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం ఇలా ఉంచడం వల్ల ఫోన్ నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా జీర్ణాశయం, కాళ్లలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుంది. పురుషులు ఎక్కువగా ఫోన్‌ను ముందు జేబులో పెట్టుకునే అలవాటు కలిగి ఉంటారు. కొన్ని అధ్యయనాల ప్రకారం ఫోన్‌ను ఎక్కువసేపు ముందు జేబులో ఉంచడం వల్ల పురుషుల సంతానోత్పత్తి సామర్థ్యంపై, ముఖ్యంగా వీర్యకణాల నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. నిద్రపోయే సమయంలో ఫోన్‌ను తలకు దగ్గరగా ఉంచుకోవడం కూడా మంచిది కాదు. కొన్ని పరిశోధనల్లో రాత్రి సమయంలో ఫోన్ నుంచి వెలువడే రేడియేషన్ మెదడు ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశంపై అధ్యయనాలు జరుగుతున్నాయి. అందుకే ఫోన్‌ను తలకు దూరంగా ఉంచడం లేదా అవసరమైతే వైర్‌లెస్ హెడ్‌సెట్ ఉపయోగించడం మంచిది. అయితే ఈ అంశంపై క్యాన్సర్ నిపుణులు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సెల్‌ఫోన్ రేడియేషన్ చాలా స్వల్ప స్థాయిలోనే ఉంటుంది. జేబులో ఉన్న ఫోన్ నుంచి వచ్చే రేడియేషన్ చర్మాన్ని కూడా పెద్దగా దాటదని, ఇప్పటివరకు అందుబాటులో ఉన్న పెద్ద అధ్యయనాల ప్రకారం ఫోన్ రేడియేషన్ ప్రభావం చాలా తక్కువగా లేదా దాదాపు లేనట్టేనని తెలిపారు. ఈ అంశాలకు సంబంధించి ప్రచారంలో ఉన్న అనేక వాదనలకు స్పష్టమైన శాస్త్రీయ ఆధారాలు లేవని కూడా చెప్పారు. మొబైల్ ఫోన్ రేడియేషన్ ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతుందనే విషయంలో ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ, జాగ్రత్తగా ఉండడం మంచిదనే ఉద్దేశంతో ఫోన్‌ను నిద్రపోయే సమయంలో తలకు దూరంగా ఉంచడం, అవసరం లేని సమయంలో శరీరానికి అతుక్కుపోయేలా ఎక్కువసేపు ఉంచకపోవడం, చార్జింగ్ అలవాట్లలో జాగ్రత్తలు పాటించడం వంటి సాధారణ భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది.

## మీ వయస్సు 40 దాటిందా..
### అయితే ఈ పరీక్షలు తప్పక చేయించుకోవాలి

వయస్సు 40 ఏండ్లకు పైబడిన వారు తప్పనిసరిగా కొన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. నలభై ఏళ్ల తర్వాత శరీరంలో చాలా మార్పులు వస్తాయి. అందుకే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. దీనివల్ల కొన్ని రకాల అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స పొందే అవకాశం ఉంటుంది. దాంతో ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అయితే 40 ఏళ్ల తర్వాత తప్పనిసరిగా చేయించుకోవాల్సిన ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒకప్పుడు వయస్సు పైబడిన వారు మాత్రమే మధుమేహం బారినపడే వారు. ఇప్పటి ఆహారపు అలవాట్లు, ఉరుకులు పరుగుల జీవనశైలితో చిన్న వయస్సులోనే మధుమేహం బారిన పడుతున్నారు. అందుకే కనీసం 40 ఏళ్లు దాటిన తర్వాతనైనా ప్రతి ఒక్కరూ బ్లడ్ షుగర్ పరీక్షలు చేయించుకోవడం మంచిది.



ఒకప్పటితో పోల్చిచూస్తే ఇప్పటి ఆహారపు అలవాట్లలో చాలా తేడాలు వచ్చాయి. జనం ఇన్‌స్టంట్ ఫుడ్స్‌కు బాగా అలవాటుపడ్డారు. దాంతో చిన్న వయస్సులోనే ఊబకాయం వస్తున్నది. రక్తంలో కొవ్వు శాతం పెరుగుతోంది. ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది. అందుకే 40 ఏండ్లు దాటిన వారు కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

ప్రస్తుతం జీవనశైలి పూర్తిగా ఒత్తిళ్లతో కూడుకుని ఉన్నది. మనిషులు సంపాదన వేటలో పడి మానసిక ఒత్తిళ్లలో చిక్కుకుంటున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. సరైన విశ్రాంతి లేక బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులబారిన పడుతున్నారు. కొందరు ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధులు తెచ్చుకుంటున్నారు. కాబట్టి 40 ఏండ్ల తరచూ బీపీ పరీక్షలు చేయించకోవడం మంచిది. బీపీ, షుగర్ మాదిరిగానే థైరాయిడ్ కూడా జీవనశైలి వ్యాధి. ఈ థైరాయిడ్‌లో హైపర్ థైరాయిడిజం, హైపో థైరాయిడిజం అని రెండు రకాలు ఉంటాయి. థైరాయిడ్ కారణంగా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే 40 ఏండ్లు దాటగానే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం అవసరం. మనం ఆరోగ్యంగా జీవించాలంటే శరీరానికి విటమిన్‌లు, ఖనిజాలు చాలా అవసరం. అయితే ఈ విటమిన్‌లు, ఖనిజాలు ఏదీ ఎంత మోతాదులో ఉండాలో అంతే ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం. లేదంటే అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే విటమిన్‌లు, మినరల్స్ సమపాళ్లలో అందేలా మన ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. అందుకోసం 40 ఏండ్ల పైబడిన వాళ్లు తరచూ విటమిన్ మోతాదులకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి. షుగర్, బీపీ, హైకొలెస్ట్రాల్ లాంటి జీవనశైలి వ్యాధులు క్రమంగా గుండె జబ్బులకు దారితీస్తాయి. కొవ్వు కారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నరాల్లో బ్లాక్స్ రావడం, అదేవిధంగా గుండె కండరాలు బలహీనపడం లాంటి సమస్యలు గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే 40 ఏండ్లు దాటిన వాళ్లు గుండె పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా ముఖ్యం. పరీక్షలు చేయించుకోవడంతో ఏవైనా వ్యాధులు బయటపడితే చికిత్స తీసుకోవాలి. లేదంటే ఆ వ్యాధి మరింత ముదిరిపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా జబ్బులేమీ బయటపడలేవు కదా అని నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో జబ్బులబారిన పడే ప్రమాదం ఉంది. కాబట్టి అలాంటి ప్రమాదం రావద్దంటే జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. రోజూ వాకింగ్ లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి. యోగా చేస్తే ఇంకా మంచిది. తగినంత నిద్ర పోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి.

## తరచూ కాళ్లు, చేతులు తిమ్మిర్లు పడుతున్నాయా..



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది ఎదుర్కొంటున్న సాధారణ ఆరోగ్య సమస్యలలో కాళ్లు, చేతులు తిమ్మిర్లు పట్టడం కూడా ఒకటిగా మారిపోయింది. కొంతమందిలో కాసేపు కూర్చొని లేచినా తిమ్మిర్లు ఇబ్బంది పెడుతాయి. రాత్రి నిద్రలో కూడా హఠాత్తుగా కాళ్లు, చేతులు మొద్దుబారిపోయినట్లు అనిపిస్తుంటాయి. ఇలా తిమ్మిర్లు రావడమనేది సాధారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల జరుగుతుంది. ఒకే స్థితిలో ఎక్కువ సేపు కూర్చోవడం లేదా పడుకోవడంవల్ల నరాలపై ఒత్తిడి పడి మెదడుకు చేరే సంకేతాలు తాత్కాలికంగా ఆగిపోతాయి. దీనివల్ల ఆ భాగం మొద్దుబారుతుంది. శరీరంలోని నరాలు ఆరోగ్యంగా పనిచేయడానికి విటమిన్ B12, B6, మెగ్నీషియం ఎంతో అవసరం. వీటి లోపం ఏర్పడినప్పుడు నరాలు బలహీనపడి తిమ్మిర్లు వస్తుంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలంపాటు అదుపులో లేకపోతే అది నరాల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీనిని 'డయాబెటిక్ న్యూరోపతి' అంటారు. శరీరంలోని చివరి భాగాల (చేతి వేళ్లు, కాలి వేళ్లు) కు రక్త సరఫరా సరిగ్గా జరగనప్పుడు కూడా తిమ్మిర్లు రావచ్చు. మెడ లేదా నడుము భాగంలో వెన్నుపూసల మధ్య నరాలు నొక్కుకుపోయినప్పుడు, ఆ నరం ప్రవహించే చెయ్యి లేదా కాలికి తరచూ తిమ్మిర్లు పడుతుంటాయి. వ్యాయామం రోజూ కనీసం 30 నిమిషాల నడక లేదా యోగా చేయడంవల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా స్ట్రెచింగ్ వ్యాయామాలు తిమ్మిర్లను తగ్గిస్తాయి. రాగిజావలో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, నరాలకు శక్తినిస్తాయి. అరటిపండు (పొటాషియం కోసం), ఖర్జూరం, ఆకుకూరలు తీసుకోవాలి. రోజుకు కనీసం 3–4 లీటర్ల నీరు తాగాలి. ఇది కండరాలు, నరాలు సాఫీగా పనిచేయడానికి సహాయపడుతుంది. తిమ్మిర్లు వచ్చేచోట గోరువెచ్చటి కొబ్బరి నూనె లేదా ఆవనూనెతో సున్నితంగా మర్దన చేయడంవల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు నరాలపై ఒత్తిడి పడకుండా చూసుకోవాలి. ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోకుండా మధ్యమధ్యలో చిన్న విరామం తీసుకుని అటూఇటూ నడవాలి.


## మన శరీరంలో అసలు విటమిన్ బి12 ఏం చేస్తుంది.. దీంతో కలిగే లాభాలేమిటి..?

విటమిన్ బి12 శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఒకటి. ఇది విటమిన్ బి కాంప్లెక్స్‌లో భాగం. ప్రపంచవ్యాప్తంగా సాధారణంగా కనిపించే పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 లోపం కూడా ఒకటిగా ఉంది. మన నరాలు, ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉండటానికి ఇది ఎంతో అవసరం. శరీరంలోని అనేక ముఖ్యమైన విధుల్లో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుండటంతో, దీని లోపం ఏర్పడితే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలను నిర్వహించడంలో విటమిన్ బి12 సహాయపడుతుంది. కార్బొహైడ్రేట్లను శరీరం ఉపయోగించుకోగలిగే గ్లూకోజ్‌గా మార్చే ప్రక్రియలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో తరచూ అలసట కనిపించడానికి ఇది కూడా ఒక కారణంగా పేర్కొంటారు. అయితే శక్తి కోసం ప్రాసెస్డ్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటం కంటే, సహజ ఆహార వనరుల ద్వారా విటమిన్ బి12 పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్ డి మాదిరిగానే ఇది కూడా డిప్రెషన్ నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు చిరాకు, అలసట, నిరాశ, ఆందోళన లేదా నర్వస్‌నెస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ విటమిన్ బి12 ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో హోమోసిస్టీన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి12 హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రించడంలో, ధమనుల్లో ప్లాక్ పేరుకుపోకుండా నిరోధించడంలో కూడా ఇది సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ బి12 అవసరం. శరీరంలో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి ఇది సహాయపడుతుంది. అలాగే మంచి జీర్ణాశయ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడం, హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగపడుతుంది. కణాల పునరుత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మంపై ఎర్రదనం, మచ్చలు, మొటిమలు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు, గోళ్లు సులభంగా విరిగిపోకుండా బలంగా ఉండేందుకు కూడా ఇది తోడ్పడుతుంది. గర్భధారణ సమయంలో విటమిన్ బి12కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శరీరంలోని డీఎన్ఏ తయారీలో ఇది అవసరమైన పోషకం. శిశువు ఎదుగుదల, అభివృద్ధిలో డీఎన్ఏ కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఫోలేట్‌తో కలిసి పనిచేయడం ద్వారా శిశువులో కొన్ని జన్యుపరమైన లోపాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రక్తహీనతను నివారించడంలో ఇది సహాయపడుతుంది. రక్తహీనత వల్ల బలహీనత, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అందువల్ల శరీరానికి తగినంత బి12 అందడం రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైందిగా పేర్కొంటున్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం ఫోలేట్‌తో కలిపి విటమిన్ బి12 సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రోస్టేట్, పెద్దపేగు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల విషయంలో దీని ప్రయోజనాలపై అధ్యయనాలు ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిని క్యాన్సర్‌కు నిర్ధారిత నివారణగా పరిగణించకూడదు.



## పంచేంద్రియాల అభ్యాసం

మనం ప్రతిరోజూ ఎన్నో విషయాలు చూస్తుంటాం. కానీ, నిజంగా గమనిస్తున్నామా? పక్షుల కిలకిలారావాలు వింటున్నామా? పూల పరిమళాన్ని ఆస్వాదిస్తున్నామా? గాలి స్పర్శను అనుభవిస్తున్నామా?... ఓ సారి ఆలోచిస్తే వేగంగా మారుతున్న జీవనశైలిలో ఈ చిన్న అనుభూతులన్నీ కనుమరుగైపోతున్నాయని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 'ఐదు




ఇంద్రియాల అభ్యాసానికి' ఆదరణ పెరుగుతున్నది. ఈ పద్ధతి చాలా సరళమైనది. రోజులో ఐదు నిమిషాలు కేటాయిస్తే చాలు. ముందుగా మీ చుట్టూ కనిపిస్తున్న ఐదు వస్తువులను ప్రశాంతంగా గమనించండి. ఆ తర్వాత చేతితో తాకగల నాలుగు వస్తువుల స్పర్శను అనుభవించండి. తరువాత మూడు శబ్దాలను గుర్తించండి. రెండు పరిమళాలను ఆస్వాదించండి. చివరగా ఒక రుచిని ఆస్వాదిస్తూ దానిపై దృష్టి నిలపండి. ఈ క్రమం మన దృష్టిని గత జ్ఞాపకాల నుంచి, భవిష్యత్తు ఆందోళనల నుంచి తీసుకొచ్చి ప్రస్తుతం జరుగుతున్న అనుభవంపై నిలబెడుతుంది. ప్రత్యేకంగా కార్యాలయాల్లో ఎకువసేపు కంప్యూటర్ ముందు పనిచేసేవారు, నిరంతరం మొబైల్ వినియోగించేవారు, రోజంతా ఒత్తిడితో ఉండేవారు ఈ అభ్యాసాన్ని తమ దినచర్యలో చేర్చుకుంటున్నారు. దీనికి ప్రత్యేక పరికరాలు, ప్రత్యేక శిక్షణ అవసరం లేదు. పార్కులో కూర్చున్నా, ఇంటి బాలనీలో ఉన్నా, కార్యాలయంలో చిన్న విరామం దొరికినా చేయవచ్చు. ఈ ప్రక్రియ ఉద్దేశం సమస్యలను మాయం చేయడం కాదు. మనసు కుదురుగా ఉండనప్పుడు దానిని మళ్లీ ప్రస్తుత క్షణంలో నిలబెట్టడం.

## బార్లీతో మెరిసేలా..!

చర్మం ప్రకాశవంతంగా మెరుస్తూ ఉండాలని అందరికీ ఉంటుంది. కానీ, పలు రకాల చర్మ సమస్యలతో మహిళలు ఇబ్బంది పడుతుంటారు. ఈ క్రమంలోనే పలు ఫేస్‌ప్యాక్‌లను ప్రయత్నిస్తుంటారు. ఇలాంటివారికి బార్లీ ఫేషియల్ చక్కటి ఎంపిక అంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి...

బార్లీ గింజల పొడి – రెండు చెంచాలు

గోరువెచ్చటి నీళ్లు – సరిపడా

ముందుగా ఒక పాత్రలో బార్లీ గింజల పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపుకోవాలి.

ఇలా తయారుచేసుకున్న మిశ్రమాన్ని చర్మంపై నల్ల మచ్చలు ఉన్న చోట పూసి ఓ పదిహేను నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడిగేసుకుని మెత్తని గుడ్డతో తుడుచుకుంటే సరిపోతుంది. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే చర్మంపై ఉండే మచ్చలు, మృత కణాలు.. తొలగిపోయి చర్మం తాజాగా, ప్రకాశవంతంగా తయారవుతుందంటున్నారు నిపుణులు. అయితే ఈ చిట్కా సహజసిద్ధమైనదే అయినప్పటికీ.. చర్మతత్వానికి నప్పుతుందో లేదో తెలుసుకోవడానికి ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



## ఫేక్ వెబ్‌సైట్లతో జాగ్రత్త.. చందాదారులకు EPFO సూచన



ఉద్యోగ భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్‌లో ఈపీఎఫ్‌ఓ సేవలు పొందే క్రమంలో నకిలీ వెబ్‌సైట్ల బారిన పడొద్దని సూచించింది. వినియోగదారుల సున్నిత సమాచారాన్ని తస్కరించేందుకు అధికారిక వెబ్‌సైట్‌లను పోలి ఉండే నకిలీ లింక్‌లను సైబర్ నేరగాళ్లు సృష్టిస్తున్నారని తెలిపింది. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎక్స్ వేదికగా పేర్కొంది. వ్యక్తిగత సమాచారాన్ని ప్రమాదంలో పడేసే నకిలీ లింకులు, ఈ-మెయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరింది. ఈపీఎఫ్‌ఓ ఇటీవల సిస్టమ్ అప్‌గ్రేడేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆన్‌లైన్ ఈపీఎఫ్‌ఓ సేవల వినియోగం పెరిగింది.




# వెండికి హాల్‌మార్కింగ్ పరీక్షలను విస్తరించే యోచనలో బీఐఎస్




పసిడికి అధిక ధర కారణంగా వెండి వైపు గిరాకీ మళ్లుతున్న నేపథ్యంలో వెండి ఆభరణాల హాల్‌మార్కింగ్ పరీక్షలను విస్తరించేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సిద్ధమవుతోందని ఆ సంస్థ సీనియర్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రాబోయే రెండేళ్లలో వెండి కోసం రెఫరల్, అసెయ్ ప్రయోగశాలలను దేశవ్యాప్తంగా విస్తరిస్తామని వివరించారు. 2005 నుంచి వెండికి హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంది. సెప్టెంబరు 2025 నుంచి హాల్‌మార్క్ చేసిన వెండి వస్తువులపై హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (హెచ్‌యూఐడీ) నంబరును ముద్రిస్తున్నారు. స్వచ్ఛతను ధ్రువీకరించుకోవడానికి కొనుగోలుదార్లకు ఇది వీలు కల్పిస్తోంది. 'గతేడాది వెండి ఆభరణాల కోసమూ హెచ్‌యూఐడీని ప్రవేశపెట్టాం. గిరాకీ పెరుగుతోంది. మేం అవసరాలను అంచనా వేశాం. మా ప్రయోగశాలల్లో వెండి ఆభరణాల పరీక్షలను పెద్దయెత్తున చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామ'ని బీఐఎస్ డిప్యూటీ డైరెక్టరు జనరల్ (ప్రయోగశాలలు) నిషాత్ ఎస్ హక్ తెలిపారు. రాబోయే రెండేళ్ల వరకు బీఐఎస్‌కి ఉన్న సొంత ప్రయోగశాలల్లోనే ఈ అవసరాలను తీర్చగల్గుతామని తెలిపారు. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా రెఫరల్, అసెయ్ ప్రయోగశాలలను విస్తరిస్తామని ఆమె చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం.. 2024-25లో హాల్‌మార్క్ చేసిన వెండి ఆభరణాల సంఖ్య 32 లక్షలు కాగా.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 59 లక్షలకు పెరిగింది.

# పేటీఎం షేర్ల దూకుడు.. ఆ ఛార్జీలే కారణమా?




ప్రముఖ పేమెంట్ అగ్రిగేటర్ పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్ షేర్లు (Paytm Shares) దూసుకెళ్లాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతం మేర రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో షేరు విలువ రూ.1584 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.1,598 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఒక్కరోజులోనే షేరు విలువ దాదాపు రూ.142 మేర పెరిగింది. బ్రోకరేజీ సంస్థ బెర్న్‌స్టీన్ పేటీఎం టార్గెట్ ప్రైస్‌ను సవరించడమే ఇందుక్కారణం. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ అయిన బెర్న్‌స్టీన్ పేటీఎం టార్గెట్ ప్రైస్‌ను రూ.1500 నుంచి ఏకంగా రూ.2,200కు పెంచింది. 'ఔట్ పెర్ఫార్మ్' రేటింగ్‌ను కొనసాగించింది. శుక్రవారం నాటి ముగింపు ధరతో పోలిస్తే పేటీఎం షేరు 52 శాతానికి పైగా లాభపడే అవకాశం ఉందని బెర్న్‌స్టీన్ పేర్కొనడం తాజా ర్యాలీకి కారణమైంది. 2021 జులైలో పేటీఎం స్టాక్ మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో ఇష్యూ ధర రూ.2150. ఏనాడూ దీని షేరు విలువ లిస్టింగ్ ధరకు చేరుకున్నది లేదు. అలాంటిది బెర్న్‌స్టీన్.. ఐపీఓ ధరకు మించి అంచనాలను వెలువరించడం ఈ స్టాక్‌కు కలిసొచ్చింది.

యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లును ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ ఛార్జీలు 2027-28 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బెర్న్‌స్టీన్ అంచనా వేస్తోంది. అదే జరిగితే పేటీఎం నికర పేమెంట్ మార్జిన్లు 3-4 బేసిస్ పాయింట్లు పెరిగే అవకాశం ఉందని తన నివేదికలో పేర్కొంది. గత అంచనాలతో పోల్చినప్పుడు 2029-30 ఆర్థిక సంవత్సరానికి పేటీఎం ఎర్న్ పర్ షేర్ 30 శాతం వరకు పెరుగుతుందని తెలిపింది. మరోవైపు డిజిటల్ లావాదేవీలపై విధించే ఛార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమేనని, దీనివల్ల వినియోగదారులపై ఎలాంటి భారమూ ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## పెంట్‌హౌస్ ధర రూ.271 కోట్లు.. విక్రయించిన డీఎల్ఎఫ్

భవనం పై అంతస్తులో ఉండే ఓ పెంట్‌హౌస్ ధర ఏకంగా రూ.271 కోట్లు..! వినేందుకు ఆశ్చర్యంగా ఉన్నా.. ఇది నిజమే. గురుగ్రామ్‌లో విలాసవంతమైన గృహ సముదాయంలో ఓ పెంట్‌హౌస్‌ను స్థిరాస్తి సంస్థ డీఎల్ఎఫ్ (DLF) ఈ భారీ




మొత్తానికి విక్రయించింది. పారిశ్రామికవేత్త మానవ్ సర్దానా దీన్ని కొనుగోలు చేసినట్లు సమాచారం. ఈ పెంట్‌హౌస్ మొత్తం 17,200 చదరపు అడుగుల సూపర్ ఏరియా, 10,500 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా కలిగి ఉంది. చదరపు అడుగుకు రూ.1.58 లక్షల చొప్పున విక్రయం జరిగింది. డీఎల్ఎఫ్ ఫేజ్-5లో భాగంగా గురుగ్రామ్‌లో 17 ఎకరాల్లో 'ది డాలియాస్'' పేరిట ఈ ప్రాజెక్టును 2024 అక్టోబరులో ప్రారంభించారు. ఇందులో 420 అపార్ట్‌మెంట్‌లు, పెంట్‌హౌస్‌లు ఉన్నాయి. ఇప్పటి వరకు 65 శాతానికి పైగా నివాసాలను కంపెనీ విక్రయించింది. ఇందులో అపార్ట్‌మెంట్ల ధరలు రూ.100 కోట్ల నుంచి రూ.170 కోట్ల వరకు ఉన్నాయి. కొవిడ్ తర్వాత దేశంలోని ప్రధాన నగరాల్లో ఖరీదైన ఇళ్లకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. గురుగ్రామ్, ముంబయిలో ఇలాంటి భారీ స్థాయి విలువతో విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

# ఎఫ్‌డీఐల ఆమోద పరిమితి రూ.15,000 కోట్లకు పెంపు!




దేశంలో వ్యాపారాన్ని మరింత సులభతరం చేసేందుకు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కీలక ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉండే ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం పొందేందుకు అవసరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) గరిష్ఠ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.5000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు అమల్లో ఉన్న ఎఫ్‌డీఐ విధానం ప్రకారం.. రూ.5000 కోట్ల కంటే ఎక్కువ విదేశీ ఈక్విటీ పెట్టుబడులు వచ్చే ఏ ప్రతిపాదనకైనా నేరుగా సీసీఈఏ అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఆ పరిమితి కంటే తక్కువ ఉండే ప్రతిపాదనలను సంబంధిత మంత్రిత్వ శాఖలే నేరుగా నిర్ణయిస్తాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ సాధించిన పురోగతి, ద్రవ్యోల్బణం, పెట్టుబడుల పరిమాణం పెరిగిన దృష్ట్యా ఈ పరిమితిని సవరించాల్సిన అవసరం ఉందని కార్యదర్శుల కమిటీ కూడా సిఫారసు చేసింది. ఈ పరిమితిని రూ.15,000 కోట్లకు పెంచడం వల్ల మధ్య, పెద్ద స్థాయి పెట్టుబడుల ఆమోదం ప్రక్రియ ఎటువంటి ఆటంకం లేకుండా వేగంగా పూర్తవుతుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి వల్ల చమురు ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. పీఎస్‌యూ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. రియాల్టీ, ఫైనాన్స్ సర్వీసెస్, ఐటీ స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మార్కెట్ సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి.

సెన్సెక్స్ ఉదయం 78,501.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,499.17) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ లాభనష్టాల్లో కదలాడింది. ఇంట్రాడేలో ఓ దశలో 78,676.98 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 78,298.92 పాయింట్ల వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 43.27 పాయింట్లు లాభపడి 78,542.44 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.15 పాయింట్లు పెరిగి 24,583.80 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.31 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో టైటాన్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎస్‌బీఐ, ఎటర్నల్, ఎన్‌టీపీసీ, ఐటీసీ, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 84.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్స్ బంగారం ధర 4,340.09 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## మా బౌలర్ల నుంచీ సూపర్ బ్యాటింగ్: వార్మప్ మ్యాచ్‌పై కోచ్ సితాన్షు



వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయంపై బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ స్పందించాడు. మూడో రోజు ఎదురైన కఠిన పరిస్థితులను చక్కగా హ్యాండిల్ చేసిన టీమ్‌ఇండియా ప్లేయర్లను ప్రశంసించాడు. తొలి టెస్టుకు ముందు ఈ విజయం ఆత్మవిశ్వాసం ఇస్తుందని సితాన్షు తెలిపాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగైన ప్రదర్శన చేశామని వెల్లడించాడు. ఆగస్టు 15 నుంచి గాలె వేదికగా శ్రీలంకతో తొలి టెస్టు ప్రారంభం కానుంది. ''అద్భుతమైన ఫలితం సాధించాం. వార్మప్ చాలా బాగా జరిగింది. మా బౌలర్లు లక్ష్యం దిశగానే బంతులను సంధించారు. బ్యాటర్లూ నిలకడ, దూకుడును ప్రదర్శించి గెలిపించారు. లోయర్ ఆర్డర్‌లోనూ తాము బ్యాటింగ్ చేయగలమని బౌలర్లు నిరూపించారు. మరీ ముఖ్యంగా పేసర్లు సిరాజ్, గుర్నూర్ పవర్ హిట్టింగ్ చేయడం అభినందనీయం. ఆఖర్లో సిరాజ్ సిక్స్‌లతో జట్టును గెలిపించాడు. శతకం సాధించిన దేవదత్ పడిక్కల్ ఆటను ఎంత పొగిడినా తక్కువే.

# అత్యాధునిక క్రికెట్ శిక్షణ కేంద్రంగా రూపాంతరం!



గత కొద్ది రోజులుగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) పేరు మార్మోగుతోంది. ఆటగాళ్ల గాయాల విషయంలో సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఈ సీవోఈను బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా, బోర్డు అధికారులు సందర్శించారు. సీవోఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. క్రీడాకారులకు అన్ని సదుపాయాలను కల్పించడంలో లక్ష్మణ్ కృషి అభినందనీయం. అయితే, దాదాపు 40 ఎకరాల బంజరు భూమిని సకల సదుపాయాలతో కూడిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దడంలో బీసీసీఐ మాజీ కార్యదర్శి.. ప్రస్తుత ఐసీసీ ఛైర్మన్ జై షా పాత్ర అత్యంత కీలకం. ఇదే విషయాన్ని తాజాగా బీసీసీఐ కార్యదర్శి సైకియా, సీవోఈ హెడ్ లక్ష్మణ్ గుర్తు చేసుకున్నారు. ''సీవోఈ ఇంత స్థాయిలో అభివృద్ధి కావడానికి జై షా వేసిన అడుగులే కారణం. కార్యదర్శిగా ఉన్నప్పుడు.. బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో అందరితో చర్చించి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆయనదే కీలక పాత్ర. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పట్టుబట్టారు. పాత జాతీయ క్రికెట్ అకాడమీ స్థానంలో అద్భుతమైన సదుపాయాలు కలిగిన ఎక్సలెన్స్ సెంటర్‌ను నిర్మించాం. ప్రాజెక్టును ప్రారంభించే క్రమంలో చాలా నిబంధనలను పాటించాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఎదురైన చట్టపరమైన అడ్డంకులను తొలగించడానికి జై షా వ్యక్తిగతంగా చాలాసార్లు ఇక్కడికి వచ్చారు. దాదాపు 40 ఎకరాల బీడు భూమిని క్రమబద్ధీకరించుకొనే క్రమంలో సవాళ్లు ఎదురయ్యాయి. నిరుపయోగంగా ఉన్న ఈ భూమిని తిరిగి తీసుకోవాలని కొందరు స్థానికులు భావించారు. మేం అనుకొన్న సమయానికి పనిని ప్రారంభించడానికి ల్యాండ్ ప్రక్రియ అడ్డంకిగా మారింది. అప్పుడు జై షా కృషి మరువలేనిది. అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఇబ్బందులను తొలగించి మార్గం సుగమం చేశారు'' అని దేవజిత్ గుర్తు చేసుకున్నారు.

''కేవలం రెండేళ్లలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ సిద్ధం చేయగలిగాం. ఇందులో ఎక్కువ క్రెడిట్ జై షాదే. ఈ ప్రాజెక్టు పట్ల చాలా ఆసక్తి చూపించారు. ఆర్కిటెక్ట్స్, ఎల్ అండ్ టి టీమ్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపారు. ఇదంతా నేను దగ్గర నుంచి చూశా'' అని వీవీఎస్ లక్ష్మణ్ తెలిపాడు. 2022 ఫిబ్రవరి 14న ఈ నిర్మాణ పనులు ప్రారంభించగా.. 2024 నవంబర్‌లో సీవోఈ కార్యకలాపాలు మొదలైన సంగతి తెలిసిందే.

# గాలెలో టీమ్‌ఇండియా స్పిన్ ముడి విప్పేదెలా?

శ్రీలంకలో 'గాలె' పిచ్ స్పిన్నర్లకు స్వర్గధామం. తొలి రోజు నుంచే స్పిన్‌కు సహకరిస్తుంది. ఇక మూడో రోజు నుంచి బ్యాటర్లపై స్పిన్నర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించేందుకు అవకాశం ఉందనేది రిపోర్ట్. ఆఫ్, లెగ్ స్పిన్నర్లు ప్రభావం చూపిస్తారని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఈ క్రమంలో ఆగస్ట్ 15 నుంచి ఇదే మైదానంలో శ్రీలంకతో టీమ్‌ఇండియా తొలి టెస్టు ఆడనుంది. తుది జట్టులో ఎవరికి చోటు కల్పించాలనేదే భారత మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారింది. ఈ రేసులో నలుగురు స్పిన్నర్లు ఉన్నారు. వార్మప్ మ్యాచ్‌లో ఇద్దరు ఫర్వాలేదనిపిస్తే.. మరో ఇద్దరు పెద్దగా ప్రభావం చూపించలేదు.

'గాలె టెస్టుకు ముందు తుది జట్టులో ఎంతమంది స్పిన్నర్లు ఉంటారనే నిర్ణయం తీసుకుంటాం. ఎవరికి అవకాశం కల్పించాలనేది అప్పుడు చూస్తాం'' అని భారత స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే నిన్న వార్మప్ మ్యాచ్ అనంతరం చేసిన వ్యాఖ్యలు.



స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ వార్మప్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో నాణ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇక రవీంద్ర జడేజా సంగతి సరేసరి. బ్యాటింగ్, బౌలింగ్‌లో మునుపటి ఫామ్‌ను అందుకొన్నాడు. వీరిద్దరు తుది జట్టులో ఉండటం ఖాయమే. కుల్‌దీప్ రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయకపోవడంతో గాయపడ్డాడా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ, అదేమీ లేదని బౌలింగ్ కోచ్ స్పష్టత ఇచ్చేశాడు. తుది జట్టులో నలుగురు స్పిన్నర్లు ఉంటే మాత్రం పైన పేర్కొన్న సీనియర్లతోపాటు మానవ్ సుతార్, సారాంశ్ జైన్‌కు ఛాన్స్ వస్తుంది. అలాకాకుండా ముగ్గురితోనే బరిలోకి దిగుతామంటే మాత్రం ఈ యువకుల్లో ఒకరినే అవకాశం వరించనుంది. అది సుతార్ అయ్యేందుకు ఎక్కువ ఆస్కారం ఉంది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ కూడా చేయడం అతడి బలం. హర్ష్ దూబే, విప్రాజ్ నిగమ్‌ను కేవలం నెట్ బౌలర్లుగానే ఈ సిరీస్ కోసం టీమ్‌ఇండియా తీసుకొచ్చింది. టీమ్‌ఇండియానే ముగ్గురు లేదా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగుతుంది. ఇక ఆతిథ్య జట్టుకు ఇక్కడి పిచ్ పరిస్థితులు కొట్టిన పిండే. కచ్చితంగా నాలుగు స్పిన్ ఆప్షన్లతోనే ఫైనల్ XIను ఎంపిక చేసుకుంటుంది. భారత బ్యాటర్లకు కఠిన పరీక్ష తప్పదు. గతంలోనూ స్పిన్ ఎటాక్‌ను ఎదుర్కోవడంలోనే టీమ్‌ఇండియా ఇబ్బంది పడి ఓటములను చవిచూసింది. అదీనూ భారత్ వేదికగానే న్యూజిలాండ్ చేతిలో కావడం గమనార్హం. ఇప్పుడు కివీస్ కంటే స్పిన్‌లో కాస్త బలమైన శ్రీలంకను వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు సవాలే. శ్రీలంక ఇంకా తన స్క్వాడ్‌ను ప్రకటించలేదు.

# ఎంపిక విషయంలో మేనేజ్‌మెంట్ ఆలోచన వేరు: షమీ పునరాగమనంపై జహీర్ ఖాన్

దేశవాళీలో నిలకడగా ప్రదర్శన చేస్తున్నప్పటికీ వెటరన్ పేసర్ షమీ వైపు టీమ్‌ఇండియా సెలక్టర్లు మాత్రం దృష్టిసారించడం లేదు. వచ్చే వన్డే ప్రపంచ కప్ సన్నద్ధత కోసం ఇప్పటికే 15 మందితో కూడిన యువ బౌలర్ల జాబితాను మేనేజ్‌మెంట్ సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. అందులో షమీకి చోటు దక్కలేదని సమాచారం. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలోనైనా షమీకి ఛాన్స్ వస్తుందనుకుంటే వీలుపడటం లేదు. పలు సందర్భాల్లో షమీ కూడా దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మేనేజ్‌మెంట్ ఆలోచనలు భిన్నంగా ఉన్నా.. ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని షమీకి సూచించాడు. అలాగే యువ క్రికెటర్లకూ కీలక సూచనలు ఇచ్చాడు. 'క్రికెటర్‌గా ఎలా ముందుకు వెళ్లాలనేది మీ నిర్ణయం. మ్యాచులు ఆడుతూ.. అందులో రాణిస్తూ ఉంటే సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నట్లే. నేను చూసే విధానం ఎప్పుడూ ఇలానే ఉంటుంది. మేనేజ్‌మెంట్ ఆలోచన భిన్నంగా ఉండొచ్చు. కానీ, మీరు ఎలా ఆలోచిస్తారనేదే ముఖ్యం. జట్టులో భాగస్వామి కావాలనుకోవడంలో తప్పు లేదు. అందుకోసం ఏం చేయాలి? షమీలా కష్టపడుతూ ఉండాలి. ఇప్పటికీ అతడు ఆడుతూనే ఉన్నాడు. జాతీయ జట్టులో అవకాశం వచ్చినా రాకపోయినా పోరాటం మాత్రం ఆపలేదు. ఛాన్స్ రాలేదని ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదు'' అని జహీర్ వ్యాఖ్యానించాడు. ''క్రీడల్లో ఆటగాళ్లకు గాయాలు



కావడం సహజం. ప్రతి ప్లేయర్ ప్రయాణంలో అవి తప్పవు. ఇప్పుడు చాలా మంది వర్క్‌లోడ్ గురించి మాట్లాడుతున్నారు. కానీ.. టోర్నీలు, మ్యాచులకు తగినట్టుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలి.

# అప్పుడే అవకాశం వచ్చింది... సీఐకి నా అభిప్రాయం చెప్పేశా!: లక్ష్మణ్

గౌతమ్ గంభీర్ స్థానంలో భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ వస్తాడని ప్రచారం జరుగుతోంది. శ్రీలంకతో సిరీస్ అనంతరం బీసీసీఐ ఏదోఒక నిర్ణయం తీసుకుంటుందంటూ కథనాలు వచ్చాయి. తాజాగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్లిన బీసీసీఐ ప్రతినిధులు వీవీఎస్ లక్ష్మణ్‌తో భేటీ అయ్యారు. అనంతరం వీరంతా కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించగా.. హెడ్ కోచ్ పదవిపై లక్ష్మణ్‌కు ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి ఈ మాజీ క్రికెటర్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. ఒక వేళ గతంలోనే ఈ పదవికి అంగీకరించి ఉంటే రాహుల్ ద్రవిడ్ తర్వాత తానే ప్రధాన కోచ్ అయి ఉండేవాడినని గుర్తు చేశాడు. ''అవును.. నాకు 2023లోనే హెడ్ కోచ్‌గా ఉండేందుకు అవకాశం వచ్చింది. వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో ఉండలేనని చెప్పా.



ఇదే విషయాన్ని అప్పటి కార్యదర్శి జైషాకూ రెండుసార్లు తెలిపాను. ఆయన నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. నన్ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్‌గా నియమించారు. నాకు చాలా స్వేచ్ఛ ఇచ్చారు. ప్రస్తుత బీసీసీఐ కార్యదర్శి దేవ జిత్ సైకియా కూడా మద్దతుగా నిలిచారు. సీవోఈ హెడ్‌గా రెండేళ్లు పొడిగించారు.

# విశాఖ AAA సినిమాస్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్





**వుదయం సినిమా:** ప్రీమియం సినిమా అనుభూతికి పేరుగాంచిన AAA సినిమాస్..విశాఖపట్నంలోని ఇనార్బిట్ మాల్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అత్యాధునిక టెక్నాలజీ, వరల్డ్‌క్లాస్ సినిమా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు ప్రీమియం హాస్పిటాలిటీని ఒకే చోట అందిస్తూ ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేందుకు AAA సినిమాస్ సిద్ధమైంది.ఈ AAA సినిమాస్ గ్రాండ్ లాంచ్ కార్యక్రమానికి వ్యాపార, సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. దీంతో విశాఖపట్నం ఎంటర్‌టైన్‌మెంట్ ల్యాండ్‌స్కేప్‌లో AAA సినిమాస్ మరో కొత్త ల్యాండ్‌మార్క్‌గా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, ఏషియన్ సునీల్ నారంగ్, భారత్ నారంగ్, సిమ్రన్ నారంగ్, జ్యేష్ఠ్ నారంగ్, మురళీమోహన్, ఆర్కిటెక్ట్ ఎర్రన్న యెక్కోటే, నిర్మాత బన్నీ వాస్, విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖపట్నం డీసీపీ విజయ్ మణికంఠ, ఇనార్బిట్ మాల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రోహిత్ గోపాలనీ, ఇనార్బిట్ మాల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్రేష్ దఫ్తరీ, ఇనార్బిట్ మాల్స్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ లలిత్ ఓజా, డిస్ట్రిక్ట్ మూవీస్ బిజినెస్ హెడ్ లవీ దువా, నిర్మాత వంశీ నందిపాటి, వి.ఎల్. శ్రీధర్, వెంకట్ నారాయణ్ (బాబీ), సదానంద్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

వుదయం సినిమా MOVIE TIME!

# 'పళ్ళ బురుసు' ప్రెస్ మీట్



**వుదయం సినిమా:** అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా సమర్పిస్తూ నిర్మిస్తున్న చిత్రం పళ్ళబురుసు. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మా, గోమతి రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది, 'పళ్ళ బురుసు' ఆగస్టు 14న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ వేడుకకు కింగ్ నాగర్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రెస్ మీట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ: "అందరికీ నమస్కారం. అన్నపూర్ణ స్టూడియోస్‌కు ఇది 50వ సంవత్సరం. నాన్నగారు ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో అద్భుతమైన చిత్రాలను నిర్మించాం. జాతీయ అవార్డులు అందుకున్న సినిమాలను కూడా రూపొందించాం. ఈ 50వ సంవత్సరం సందర్భంగా మా టీమ్ అంతా కలిసి కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. అందులో భాగంగా డిస్ట్రిబ్యూషన్‌ను విస్తరించాం. నాన్నగారు సినిమాలు చేసిన రోజుల్లో డిస్ట్రిబ్యూషన్ ఎలా ఉండేదో, ఆ పద్ధతిని మళ్లీ తీసుకురావడంతో పాటు దాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణ యించుకున్నాం. ఇటీవలే డిస్ట్రిబ్యూషన్‌ను ప్రారంభించాం. అది చాలా విజయ వంతంగా సాగుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఎన్నో మంచి సినిమాలు చేశాం. ఇకపై మరింత వేగంగా, మరింత బలంగా సినిమాలు చేయాలని, మరింతమంది కొత్తవాళ్లకు అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే ఈ సినిమాలను ప్రారంభించాం.

# 'గజ' టీజర్ లాంచ్ ఈవెంట్



**వుదయం సినిమా:** చలమలశెట్టి సునీల్ సమర్పణలో సతీష్ జై ఫిల్మ్స్ బ్యానర్‌పై సతీష్ జై, ఫర్నాజ్ శెట్టి ప్రధాన పాత్రల్లో డా. మైత్రి శరణ్ నిర్మించిన చిత్రం 'గజ'. పద్మనాభ రెడ్డి, జి.మధుసూదన్, ఎం.నరేంద్ర సహ నిర్మాతలు. ఈ సినిమాకి సతీష్ జై దర్శకత్వం వహించారు. ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందించారు. ఈ సినిమాని మైత్రి మూవీస్ తెలుగులో రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం నాడు గజ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్‌కి మంచు మనోజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..మంచు మనోజ్ మాట్లాడుతూ .. ''సతీష్ జై హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా ధైర్యం చేసి అడుగు ముందుకు వేశారు. చాలా మందికి అలాంటి ధైర్యం ఉండదు. ఇంత ధైర్యంగా అడుగు వేస్తున్న సతీష్‌కి మంచి విజయం దక్కాలి. 'గజ' టీజర్ బాగుంది. మణిశర్మ గారు అద్భుతమైన స్కోర్ ఇచ్చారు. ఇండస్ట్రీకి కులం, గోత్రం లేదు. కళామతల్లికి కులం, మతం లేదు. సినిమా వాళ్లకి, ఆడియెన్స్‌కి, మీడియాకి తేడా ఉండదు మనమంతా ప్రేమికులం. చిన్నా, పెద్దా, కొత్త, పాత అన్న తేడా లేకుండా కంటెంట్ బాగుంటే ఆడియెన్స్ బ్రహ్మరథం పడతారు. 'గజ' చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.హీరో, దర్శకుడు సతీష్ జై మాట్లాడుతూ .. ''గజ' చిత్రానికి గట్స్ కా బాప్ అని ట్యాగ్ లైన్ పెట్టాను. గట్స్ కా బాప్ అంటే మంచు మనోజ్ అన్న. ఆయన ఎంత బిజీగా ఉన్నా నా కోసం వచ్చారు. ఓ ఆడియెన్‌గా ఆలోచించే ఈ కథను రాసుకున్నాను. ఈ మూవీ కోసం అందరం కష్టపడ్డాం. 'గజ' టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. ఇది కేవలం శాంపిల్ మాత్రమే. సినిమా అదిరిపోద్ది. ప్రతీ సీన్ ఎంగేజింగ్‌గా ఉంటుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.ఫెర్నాజ్ మాట్లాడుతూ .. ''గజ' చిత్రంలో అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమా అద్భుతంగా ఉండబోతోంది. కచ్చితంగా ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా మా మూవీ ఉంటుంది' అని అన్నారు.నిర్మాత మైత్రి శరణ్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన మనోజ్ సార్‌కి థాంక్స్.

# 'ఐ యామ్ గేమ్' నుంచి ఫస్ట్ సింగిల్

**వుదయం సినిమా:** దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్ 'ఐ యామ్ గేమ్' నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. ఎవరే నువ్వే పేరుతో విడుదలైన ఈ పాటకు జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. అర్మాన్ మాలిక్ ఆలపించిన ఈ పాట తెలుగు వెర్షన్‌కు సనారే సాహిత్యం అందించారు. ఈ పాటను తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లోనూ ఈ పాటను విడుదల చేశారు.తమిళ వెర్షన్‌కు విఘ్నేష్ రామకృష్ణ, హిందీ వెర్షన్‌కు నుమాన్ ఖోకర్, కన్నడ వెర్షన్‌కు హృదయ శివ సాహిత్యం అందించారు. కన్నడ వెర్షన్‌ను అనిరుద్ధ్ సుస్వరం ఆలపించారు. విడుదలైన వెంటనే 'మళవిల్లాయే' పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ పాట వైరల్‌గా మారింది.దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 'ఆర్డీఎక్స్' ఫేమ్ నహాస్ హిదాయత్ తెరకెక్కిస్తున్నారు. సజీర్ బాబా, ఇస్మాయిల్ అబూబక్కర్, బిలాల్ మొయిదు స్క్రీన్‌ప్లే అందించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు పాన్ ఇండియా స్థాయిలో అద్భుతమైన స్పందన వచ్చింది.



# 'అగధ' ప్రీ రిలీజ్



**వుదయం సినిమా:** శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వైవా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి, ప్రముఖ దర్శకుడు బి. గోపాల్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో..ప్రముఖ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ .. 'నాకు హనీ (ఎం.ఎస్. రాజు) మంచి స్నేహితుడు. 45 ఏళ్ల క్రితం మా జర్నీ మొదలైంది. మా నాన్న, వాళ్ల నాన్న నిర్మాతలే. ఇద్దరం సినిమా ఇండస్ట్రీలోనే పెరిగాం. సినిమాలే తీయాలని చిన్నప్పటి నుంచీ అనుకున్నాం. ఇద్దరం కోడి రామకృష్ణ గారితోనే జర్నీ ప్రారంభించాం. ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ .. ''అగధ' టీజర్, ట్రైలర్ అందరూ చూశారు. నేను చెప్పడానికి ఇంకా ఏమీ లేదు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మరీ ముఖ్యంగా కాశీ విశాలాక్షి గారికి, అజయ్ గారికి ధన్యవాదాలు. సాయి రాజేష్ మాట్లాడుతూ .. ''రాజు గారి వద్ద నేను రెండేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ఆఫీస్‌లో కూర్చుని ఎన్నో నేర్చుకున్నాను. రాజు గారి వద్ద నేను స్క్రీన్ ప్లే రైటింగ్ అద్భుతంగా నేర్చుకున్నాను. జయాపజయాలకు ఆయన అతీతులు. రాజు గారికి సినిమా అంటే ఎంతో ప్యాషన్.

# 'పాంచాలి పంచభర్తృక' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్

**వుదయం సినిమా:** డా. రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'పాంచాలి పంచభర్తృక'. ఈ చిత్రంలో సరీ ఫర్, రోల్ రిడా, రాజ్ పవన్, జెమినీ సురేష్, వెంకట్ దుగ్గిరెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఫ్యామిలీ డ్రామాతో కూడిన కంప్లీట్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని రూపొందించారు దర్శకుడు గంగ సప్తశిఖర. ఈ చిత్రాన్ని రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్‌ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న 'పాంచాలి పంచభర్తృక' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.



# 'ప్రేమనే ఊరిలో'.. ఈసారి కూడా హిట్ గ్యారెంటీ!



**వుదయం సినిమా:** సురేష్ కొండేటి బ్రాండ్ వాల్యూతో 'ప్రేమనే ఊరిలో'..అనే సినిమా రాబోతోంది. తెలుగు చిత్రసీమలో నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్‌గా, జర్నలిస్ట్‌గా తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సురేష్ కొండేటి పేరు వినగానే ప్రేక్షకులకు ముందుగా గుర్తొచ్చేది ఆయన సినిమాల ఎంపిక! విలక్షణమైన, కథాబలం ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించడంలో ఆయనది సిద్ధహస్తుడైన చెయ్యి. ఆయన నిర్మించిన లేదా సమర్పించిన 'ప్రేమిస్తే', 'జర్నీ', 'పిజ్జా', 'షాపింగ్ మాల్' వంటి ఎన్నో చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సాధించిన ఘనవిజయం, ప్రేక్షకులకు ఆయనపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచింది.ఏ సినిమాలో అయినా 'సురేష్ కొండేటి' పేరు ఉందంటే.. అందులో ఖచ్చితంగా కంటెంట్ ఉంటుందని, అది ప్రేక్షకులను ఆకట్టుకుని 'హిట్' కావడం ఖాయమని టాలీవుడ్‌లో ఒక గట్టి నమ్మకం ఉంది. కంటెంట్‌ను సరిగ్గా జడ్జ్ చేయడంలో ఆయనకున్న అనుభవం, సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే ప్రమోషన్

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.